# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

ఫిబ్రవరి - 2019

సంపుటి-45 సంచిక : 02



## సంపాదక వర్గం

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు
ప్రధాన సంపాదకులు

పి.బాబురెడ్డి సంపాదకవర్గ సభ్యులు
షేక్ సాబ్జీ సంపాదకవర్గ సభ్యులు
కె.సంజీవరెడ్డి సంపాదకవర్గ సభ్యులు
యం.వెంకటేశ్వరరెడ్డి సంపాదకవర్గ సభ్యులు


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 04 |
| ఉద్యమ అభ్యర్థులను గెలిపించండి | - 05 |
| సిపిఎస్ రద్దుకై మహా పాదయాత్ర | - 06 |
| బడ్జెట్ ఫర్ ఓట్స్ | - 07 |
| సేవ్ ఎడ్యుకేషన్ - సేవ్ నేషన్ | - 09 |
| పిల్లలు - గణితాభ్యసనం | - 11 |
| అసర్ రిపోర్ట్ | - 13 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు ఉద్యమవార్తలు | - 15 |
| మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణలు | - 16 |
| సదస్సులు - సమావేశాలు | - 19 |
| గిరిజన టీచర్ల సమస్యలపై రాష్ట్ర ధర్నా | - 22 |
| ప్రశ్నోత్తరాలు | - 23 |
| మైనేని వర్థంతి సభలు | - 27 |
| ఆత్మీయ సమావేశాలు | - 31 |
| శిక్షణా తరగతులు | - 33 |
| సావిత్రీబాయిపూలే జయంతి సభలు | - 35 |
| అఖిలభారత సమ్మెకు మద్దతు | - 40 |
| కరువు భత్యం పట్టిక | - 42 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 42 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | 1250-00 |
| 5 సం॥ చందా | : | 650-00 |
| సం॥ చందా | : | 150-00 |
| విడిప్రతి | : | 15-00 |

**Union Bank online**
A/c No.**346402010025027**
IFSC Code : **UBIN0534641**



**ఐక్య ఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 9494112533
: 0866-2973763
Website : **www.aputf.org.**
E-mail : **ikyopadhyaya1975@gmail.com**


# ఉద్యమ అభ్యర్థులను శాసన మండలికి పంపిద్దాం

రాష్ట్ర శాసనమండలిలో ఒక ఉపాధ్యాయ, రెండు గ్రాడ్యుయేట్ నియోజక వర్గాలకు మార్చిలో ఎన్నికలు జరగనున్నాయి. పెద్దల సభగా పేర్కొనబడే మండలిలో ఎన్నికయ్యే సభ్యులు ప్రజలపక్షాన నికరంగా, నిజాయితీగా, నిబద్ధతగా వ్యవహరించాల్సి వుంటుంది. అన్ని వర్గాల ప్రజల సమస్యలను శాసనమండలిలో వినిపిస్తూ పరిష్కారం చూపాలి. ఆ పంథాలో పనిచేస్తున్న వాళ్ళే పిడిఎఫ్ ఎమ్మెల్సీలు.

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎత్తి చూపుతూ, ప్రజల పక్షాన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు తమ వాణిని శాసనమండలిలో వినిపిస్తున్నారు. సిపిఎస్ రద్దు చేయాలని శాసనమండలిని స్థంబింపజేశారు. ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకోసం నిరంతరం పనిచేస్తూ ప్రజా ఉద్య మాలకు అండగా నిలుస్తున్నారు. 2008 డిఎస్‌సి హామీ పత్రాల ఉపాధ్యాయుల సమస్యను, మున్సిపల్, ఎయిడెడ్, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. పెన్షనర్ల, ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై శాసనమండలిలో గళం విన్పిస్తున్నారు. గురుకుల, కళాశాల అధ్యాపకులు, అంగన్‌వాడీ టీచర్ల నుండి యూనివర్శిటీ ఉద్యోగుల సమస్యలను ఎప్పటి కప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేశారు. ప్రజా సంఘాల పోరాటాలకు అండగా నిలుస్తున్నారు. సర్వీస్ రూల్స్ సాధన కొరకు, పండిత, పిఇటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

ప్రభుత్వం కార్పొరేట్, ప్రైవేట్ రంగాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తున్న ప్రతి సందర్భంలోను తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల పోరాటాలలో పాల్గొంటూ ఆ పోరాటాల వాణిని శాసనమండలిలో వినిపిస్తున్నారు. అందరికి అందుబాటులో వుంటూ, సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నారు. ఉపాధ్యాయుల అక్రమ బదిలీలను నిలువరించే ప్రయత్నం చేశారు. ఏనాడు పైరవీలకు పాల్పడలేదు. ప్రైవేట్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని పోరాటాలు చేస్తున్నారు. పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ విద్యారంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని నిలువరించడానికి కృషి చేస్తున్నారు.

కార్పొరేట్ విధానాలకనుగుణంగా ప్రజావ్యతిరేక సంస్కరణలను అమలు జరుపుతున్న పాలకుల మొండి వైఖరి కారణంగా ఇంకా ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. ఎన్నికల సమయంలో ఏవో కొన్ని పరిష్కరించడం, ఎన్నికల అనంతరం పట్టించుకోక పోవడం ప్రభుత్వానికి అలవాటుగా మారి పోయింది. ఈ సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా నిబద్ధతతో కృషి చేయగలిగిన ప్రజా ప్రతినిధుల సంఖ్య మండలిలో మరింత పెరగాల్సిన అవసరం వుంది. ఈ కోవలో పనిచేస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీల సంఖ్యను పెంచు కోవడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదికగా శాసనమండలిని వినియోగించుకొనే అవకాశం ఏర్పడుతుంది.

అదే సందర్భంలో ఉపాధ్యాయుల, గ్రాడ్యుయేట్లు ఓట్లతో గెలిచి, ప్రజా ప్రయోజనాలను విస్మరించి, స్వప్రయోజనాల కోసం పాలకపక్షాల పంచన చేరి, ఉద్యమాలను పాలకులకు తాకట్టు పెట్టే దళారీ నాయకులకు శాసన మండలిలో స్థానం లేకుండా చేయాలి. తద్వారా శాసనమండలి గౌరవాన్ని ఇనుమడింపజేయాలి.

ప్రస్తుతం జరుగనున్న ఎన్నికలలో యుటియఫ్‌తోపాటు పలు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు, బలపరుస్తున్న ఉద్యమ అభ్యర్థులుగా ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఇళ్ళ వెంకటేశ్వరరావు (ఐ.వి.), కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా కె.యస్.లక్ష్మణరావు పోటీ చేస్తున్నారు. వీరివురిని ప్రథమ ప్రాధాన్యత ఓటు (1) వేసి గెలిపించుకుందాం. ఘనమైన ఉద్యమ చరిత్ర కలిగిన ఈ ఇరువురిని గెలిపించుకోవడం ద్వారా, ఎల్లప్పుడు ప్రజల పక్షాన, విద్యారంగ వికాసానికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తున్న పిడిఎఫ్ గ్రూపును బలోపేతం చేద్దాం.

# జాతీయం అంతర్జాతీయం

### డ్రాపౌట్ల భారతం

దశాబ్దాలు గడిచినా అభివృద్ధి మంత్రాలు చెవుల్లో మార్మోగుతున్నా భారతీయ విద్యా వ్యవస్థ మాత్రం వైఫల్యాల నుంచి బయట పడలేదు. 99 శాతం పైన నమోదు అని గొప్పలు చెప్పుకోవడమే కానీ, పాఠశాలలో చేరిన విద్యార్థిని కొనసాగించు కోలేని దౌర్బల్యంతో విద్యా వ్యవస్థ కొట్టుమిట్టాడుతోంది. తమిళనాడు, కేరళ, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్ తప్ప అన్ని రాష్ట్రాల డ్రాపౌట్ రేటు అధికంగానే ఉంటోంది. ప్రాథమిక విద్య 94 శాతం మంది పూర్తి చేసినట్లు కనిపిస్తున్నా, హైస్కూలు విద్య పూర్తి చేసే వారి సంఖ్య దేశంలో 70 శాతం మాత్రమే ఉంది. గిరిజన, ఆదివాసీ ప్రాంతాలలో అయితే డ్రాపౌట్ రేటు అధికంగా ఉంది. జార్ఖండ్ లో 30 శాతం డ్రాపౌట్ ఉండటం దీనికి దృష్టాంతం.

ఇటువంటి స్థితి ఒకవైపు కొనసాగుతుండగా ఇప్పుడు కొత్తగా కేంద్ర ప్రభుత్వం 5, 8 తరగతుల్లో డిటెన్షన్ పద్దతి తీసుకురావడం పరిస్థితిని మరింత దిగజార్చుతోంది. డ్రాపౌట్ల సంఖ్య విపరీతంగా పెరిగే ప్రమాదం ఉంది. "అందరికీ చదువు" వైపు కాకుండా "కొందరికి చదువు" వైపుగా అభివృద్ధి దిశ ఉండడం గమనించాల్సిన అంశం.

### ఇండియాలో వలస పిల్లల చదువులు

వలసలు, ఖాళీ చేయించడం పై "వంతెనలు కట్టండి – గోడలు కాదు" అనే టైటిల్‌తో తాజాగా యునెస్కో రిపోర్టు ప్రచురించింది. ఈ రిపోర్టు వలసదారుల పిల్లలకు నాణ్యమైన విద్యను వివిధ దేశాలు ఎలా అందిస్తున్నాయో పరిశీలించింది. ఇండియా లో 2009 విద్యాహక్కు చట్టం స్థానిక పాఠశాలకు వలస పిల్లలను చేర్చుకోవడం విధిగా ఉండాలని ఆదేశించింది. ఈ పిల్లల్ని చేర్చుకోవడంలో నిబంధనలను సరళతరం చేయడం (రికార్డ్ షీట్ లేకపోయినా చేర్చుకోవడం), ఆ పిల్లలకు రవాణా, హాస్టల్ సౌకర్యం కల్పించడం పై గైడెన్స్ ఇచ్చింది. దీన్ని ఒక్కో రాష్ట్రం ఒక్కోరకంగా అమలు చేశాయి. గుజరాత్ బోర్డింగ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తే, మహారాష్ట్ర స్కూల్ అనంతరం స్థానిక వాలంటీర్లతో బోధన చేయించింది. తమిళనాడు వలస పిల్లల మాతృభాషలో పాఠ్యపుస్తకాలు ముద్రించింది.

అయితే ప్రతి 10 మందిలో 8మంది వలసపిల్లలకు(80%) చదువు అందుబాటులో లేదని గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్ట్ తెలిపింది. సీజనల్ వలసదారులైన యుక్త వయస్కుల్లో 28 శాతం ప్రైమరీ చదువు కూడా పూర్తి చేయని వారు. వీరి పిల్లల్లో 40 శాతం స్కూల్లో కాకుండా పనిలో ఉన్నారు. రాజస్థాన్లో ఇటుక పని వారి పిల్లల్ని పరిశీలిస్తే వీరు బడికి వెళ్ళడానికి బడి సంస్కృతి, భాష, వ్యవహారశైలి, శుభ్రత, బట్టలు అవరోధాలుగా ఉన్నాయి. వీళ్ళ గురించి, స్లమ్స్‌లో ఉండే లక్షలాది పిల్లల చదువుల గురించి విధానకర్తలు పట్టించుకున్న స్థితి కనిపించడం లేదు.



**సిహెచ్.శ్రీహరి**
రాష్ట్ర కార్యదర్శి

### 1% ధనికులకు 39% జాతీయ సంపద! 50% పేదలకు 3% మాత్రమే!

2018లో ప్రపంచవ్యాప్తంగా డాలర్ బిలియనీర్ల సంపద రోజుకు 12% పెరుగగా, అదే సమయంలో సగభాగం ప్రపంచ జనాభా తమ సంపదను 11% కోల్పోయారు. భారతీయ డాలర్ బిలియనీర్ల సంపదలో రోజుకు 2,200 కోట్లు (39%) పెరుగుదల ఉన్నట్లు ఆక్స్ఫామ్ నివేదిక తెలిపింది. కానీ 13కోట్ల భారతీయులు అట్టడుగు పది శాతంలో కొనసాగుతున్నారు. భారత్ లోని ధనవంతుల వైపు నుంచి చూస్తే 10 శాతం ధనవంతులు 77 శాతం జాతీయ సంపద కలిగి ఉన్నారు. ఇంకా తరిచి చూస్తే 1% ధనవంతులు 51.5% సంపద కల్గివున్నారు. రెండో వైపున కింది 60 శాతం ప్రజలు కేవలం 4.8% జాతీయ సంపద మాత్రమే కలిగి ఉన్నారు.

1990 నాటికి మనదేశంలో ఒక్క బిలియనీయర్ లేదు. ఇప్పుడు 121మంది ఉన్నారు. డాలర్ బిలియనీర్లు ఎక్కువగా ఉన్న చైనా,అమెరికా, జర్మనీల సరసన భారత్ చేరింది. ఈ దేశంలో సంపద ఎంతగా ఒకవైపుకు కొద్దిమంది చేతుల్లోకి వెళుతుందో, ఈ పరిణామం ఎంత వేగంగా జరుగుతుందో అర్థం చేసుకోవాలి. అంతరాలు పెరుగుతున్న క్రమంలో సామాజిక, ప్రజాస్వామ్య వ్యవస్థలు ధ్వంసం కావడం కూడా గమనించాలి.

### రాజకీయ సుడిగుండంలో వెనుజులా

1998లో చావేజ్ తీసుకొచ్చిన బొలివేరియన్ విప్లవంతో 2013లో చావేజ్ చనిపోయే వరకు ధనిక దేశంగా ఉండిన వెనుజులా, అగ్రదేశాల కుట్రలకు బలై నేడు దరిద్ర దేశంగా మారిపోయింది. ఆయిల్ ద్వారా వచ్చిన లెక్కలేనంత సంపదను సంక్షేమ కార్యక్రమాలకు విపరీతంగా ఖర్చు చేసి 2013 వరకు ప్రపంచానికి ఆదర్శంగా, ఒక ప్రత్యామ్నాయంగా ఉండింది. 2014లో క్రూడ్ ఆయిల్ రేటు 93 డాలర్లుగా ఉంది. 2015 కు 48డాలర్లకు, 2016 కు 43 డాలర్లకు పడిపోవడంతో వెనుజులా అభివృద్ధి కథ తిరోగమనంలో పడింది. ప్రభుత్వ ఆదాయం సగానికి సగం తగ్గడంతో సంక్షేమ కార్యక్రమాలకు కోతలు విధించడం అధ్యక్షుడు మధురోకు అనివార్యమైంది. నిరుద్యోగం పెరగడం,అల్లర్లు చెలరేగడం, అమెరికా ఆంక్షలతో పాటు ప్రభుత్వాన్ని కూల్చి కుట్రలు చేయడంతో దేశంలో బతకడమే కష్టమైన పరిస్థితి ఏర్పడింది. లక్షలాదిమంది ప్రాణాలు అరచేత పట్టుకుని వేల కిలోమీటర్లు ప్రయాణించి ఇతర దేశాలకు వెళ్లి పోయారు. ప్రతిపక్ష నేత గైడో తనకు తాను అధ్యక్షుడిగా ప్రకటించుకోవడం, దానికి అమెరికా మద్దతు ఇవ్వడం తాజా సంక్షోభం. అమెరికా ఇంకా సైనిక చర్యకు కూడా సిద్ధపడుతున్నట్లు ట్రంప్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. సైన్యం, సుప్రీంకోర్టు మధుర ప్రభుత్వ చట్టబద్ధతను సమర్థిస్తూ నిలిచాయి. చైనా, ఇరాన్, మెక్సికో, క్యూబా,సిరియా, టర్కీలు సంఘీభావం తెలిపాయి. మద్దతుగా నిలుస్తామని ప్రకటించాయి.

# ప్రజాస్వామిక హక్కులు – విద్యారంగ పరిరక్షణ కై
# ఉద్యమ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా గెలిపించండి



**ఉపాధ్యాయ మిత్రులారా!**

2019 మార్చిలో జరగబోయే శాసనమండలి ఎన్నికల్లో విద్యా రంగ పరిరక్షణ, ప్రజాస్వామిక హక్కుల కోసం ఉద్యమాలకు అండగా నిలిచే అభ్యర్థులనే ఎమ్మెల్సీలుగా గెలిపించుకుందామని యుటియఫ్ రాష్ట్ర సంఘం విజ్ఞప్తి చేస్తోంది.

2007లో శాసనమండలి పునరుద్ధరణ జరిగిన తర్వాత తొలిసారిగా నిర్వహించిన ఎన్నికల్లో యుటియఫ్ బలపరచిన 7మంది ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు. వారంతా విద్యారంగంలో నిష్ణాతులైన ఉద్యమ నాయకులు ఉపాధ్యాయ ఉద్యమ నేత దాచూరి రామిరెడ్డి, ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్యల నేతృత్వంలో పిడిఎఫ్ గ్రూపుగా ఏర్పడి నిత్యం ఉపాధ్యాయులకు, ఉద్యమాలకు అందుబాటులో వుంటూ నిస్వార్థంగా, నిజాయితీగా ప్రజాఉద్యమాల వాణిని శాసన మండలిలో వినిపించారు.

2007 నుండి 2019 నాటికి పరిస్థితులు మారుతూ వస్తున్నాయి. ప్రభుత్వాలు తమ బాధ్యతనుండి తప్పుకొని విద్య, వైద్య రంగాలను కార్పొరేట్‌లకు అప్పగిస్తున్నారు. కార్పొరేట్‌లు, రాజకీయాలను శాసిస్తున్నారు. లక్షలాది ఉద్యోగులు ఖాళీగా వున్నా రెగ్యులర్‌గా భర్తీ చేయడం మానేసి కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్, గెస్టు ఫ్యాకల్టీలతో వ్యవస్థలు నింపేశారు.

తాజా ఉదాహరణ రాష్ట్రంలో 22వేల ఉపాధ్యాయ ఖాళీలు వుంటే కేవలం 7వేలు భర్తీ చేయడానికి సిద్ధం అయినారు. 7వేల పోస్టులకు 6 లక్షలమంది దరఖాస్తు చేశారు. అంటే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎంత తీవ్రంగా ఉందో తెలుపుతోంది. మరోవైపు ఉద్యోగంలో ఉన్న వారికి పెన్షన్ హక్కు కల్పించాలని పోరాటాలు ఉధృతంగా నడుస్తుంటే పాలకులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తు న్నారు.

కార్పొరేట్లే రాజకీయ నాయకులుగా మారి అధికారంలో చేరి విధానాలను రూపొందిస్తున్నారు.

ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడ కార్పొరేట్ శక్తులు, రాజకీయ పార్టీల అండతో టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దిగి అవికూడా సాధారణ ఎన్నికల్లా మార్చేశారు.

శాసనమండలి మేధావుల సభ. మేధావుల సభకు ఎన్నికయ్యే వారు ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు, చేసే చట్టాలను విశ్లేషించగల గాలి. ప్రజా ప్రయోజనాల కోసం నిలబడే వారుగా ఉండాలి. మధ్య తరగతి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్‌ల సమస్యల పట్ల స్పష్టమైన అవగాహనతో సామాజిక స్పృహ కల్గిన వారుగా ఉండాలి.



యుటియఫ్ ఇప్పటివరకు అలాంటి అభ్యర్థులనే బలపరచినది. ఇప్పటివరకు గెలిచిన చుక్కా రామయ్య, దాచూరి రామిరెడ్డి, వి.బాల సుబ్రహ్మణ్యం, జార్జివిక్టర్, ఎం.వి.ఎస్.శర్మ, ప్రొ॥ నాగేశ్వర్, డా॥ యం.గేయానంద్, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు, రాము సూర్యారావు అందరూ ఆ కోవకు చెందిన వారే పిడిఎఫ్ గ్రూప్‌గా ఏర్పడి శాసన మండలిలో అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి ఎంతో నిజాయితీగా ఆదర్శవంతంగా పని చేశారు.

సంఘాలు చేసిన పోరాటాలకు అండగా నిలిచారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ఏ ముఖ్యమంత్రి ఉన్నా శాసనమండలిలో ప్రతిభావంతంగా వాదించారు. అవసరమైనప్పుడు ప్రభుత్వాలను నిలదీశారు.

2009లో వేలాది ప్రమోషన్స్ సాధించడం, అప్రెంటీస్ సర్వీస్‌కు పెన్షన్, నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, అప్రెంటీస్ విధానం రద్దు, గిరిజన, మున్సిపల్ పాఠశాలలకు పోస్టులు మంజూరు, మున్సిపల్ టీచర్ల 010 జీతాలు, సర్వీస్‌రూల్స్, అంతర్‌జిల్లా బదిలీలు, ఎయిడెడ్ పోస్టుల భర్తీ చేయుటలో ఎమ్మెల్సీల కృషి ప్రధానంగా ఉంది.

క్లస్టర్ విధానాన్ని వ్యతిరేకించి ప్రతి పంచాయితీకి 5గురు టీచర్లతో మోడల్ ప్రైమరీ పాఠశాలల వ్యవస్థ కోసం కృషి చేశారు. అసంబద్ధ మైన రేషనలైజేషన్‌లో వేలాది పాఠశాలల మూసివేతను ఎదుర్కొన్నారు. యుపి పాఠశాలల వ్యవస్థ నిలబడేందుకు ప్రయత్నించారు. అందు కోసం జరిగిన పోరాటాలకు, సంఘాలకు అండగా నిలిచారు.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు కోసం ప్రత్యక్షంగా ఉద్యమాల్లో పాల్గొనడం, అరెస్టులు కావడమే గాక కౌన్సిల్ వెల్‌లోకి వెళ్ళి ప్రభుత్వాన్ని స్థంభింపచేశారు.

అడ్‌హాక్ రూల్స్‌తో ఎంఇఓ పోస్టుల భర్తీ, కాంట్రాక్టు లెక్చరర్స్, గురుకులాల, మోడల్ స్కూల్సు, కె.జి.బి.వి. ఉపా ధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అంగన్‌వాడీ నుండి యూనివర్శిటీల వరకు, ఎల్ఐసి ఉద్యోగులనుండి ఎలక్ట్రిసిటీ, టిటిడి ఉద్యోగులవరకు నిరుద్యోగులు, రైతులు, మహిళలు, కార్మికులు, పెన్షనర్లు, ఎక్కడ

**(తరువాయి 8వ పేజీలో)**




# సిపిఎస్ రద్దుకై మహా పాదయాత్ర - ఎరుపెక్కిన రోడ్లు

కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దుకోసం 2004 నుండి నిరంతరం పోరాటం చేస్తున్న యుటియఫ్, మరోసారి పోరుబాట పట్టింది. ఫిబ్రవరి 3,4,5 తేదీలలో మహా పాదయాత్రను నిర్వహించింది. ఎర్రజెండాల రెపరెపలతో రోడ్లు ఎరుపెక్కాయి. సిపిఎస్ రద్దు చేయాలంటూ చేసిన నినాదాలు హోరెత్తాయి. కదన రంగంలోకి దూకిన సైనికులులాగా యుటియఫ్ కార్యకర్తలు కదిలారు.

పాదయాత్ర ఫిబ్రవరి 3వ తేదీన గుంటూరులో, ఏలూరులో ప్రారంభమయ్యింది.

**గుంటూరులో :**

ఫిబ్రవరి 3వ తేదీ పాదయాత్రకు పోలీసులు అనుమతి నిరాకరించి వివిధ ప్రాంతాలనుండి వస్తున్న కార్యకర్తలను గుంటూరుకి చేరకుండానే బయటే అరెస్టులు చేశారు. పోలీసుల నిర్బంధాన్ని దాటుకొని చుట్టుగుంటలో ప్రారంభంకావలసిన పాదయాత్ర వ్యూహం మార్చుకొని మార్కెట్ సెంటర్ నుండి రెండువేలమంది ఉపాధ్యాయులతో ప్రారంభం అయింది. పాదయాత్ర కొద్దిదూరం రాగానే పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు, యుటియఫ్ నేతలకు తీవ్ర వాగ్వాదం జరిగినది. పోలీసుల చర్యను నిరసిస్తూ రోడ్డుమీదే కార్యకర్తలు బైటాయించారు. తీవ్ర ఘర్షణ అనంతరం ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కె.యస్. లక్ష్మణరావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డితోపాటు కార్యకర్తలందరిని అరెస్ట్‌చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు.

పోలీస్ స్టేషన్‌లోనే కార్యకర్తలనుద్దేశించి రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిపిఎస్ రద్దు అయ్యేవరకు యుటియఫ్ పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. గుంటూరులో జరిగిన పాదయాత్రలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, బి.శ్రీదేవి, కోశాధికారి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మిరాజా, కె.సురేష్‌కుమార్, సిహెచ్.పద్మావతి, ఎన్.నాగమణి, సిహెచ్.శ్రీహరి, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకు లు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి డి.రమాదేవి, గుంటూరు జిల్లా సిపియం కార్యదర్శి పాశం రామారావు, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి కాకుమాను నాగేశ్వరరావు పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

**ఏలూరులో**

ఫిబ్రవరి 3వ తేదీన ఏలూరులో ఉత్సాహభరితమైన వాతావరణంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ఆధ్వర్యంలో మహాపాదయాత్ర ప్రారంభం అయింది. పాదయాత్రను ఎమ్మెల్సీ రాము సూర్యారావు ప్రారంభించారు. ప్రారంభ సభకు సాబ్జీ అధ్యక్షత వహించారు. 2000 మందితో పాదయాత్ర ప్రారంభం అయింది. రాష్ట్ర కార్యదర్శులు గొంటి గిరిధర్, డి.రాము, జి.ప్రభాకరవర్మ, ఏ.కృష్ణసుందరరావు, పి.వి.నరసింహారావు, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణ కుమారి, ఉమెన్ ఫోరం కన్వీనర్ కె.విజయగౌరితో పాటు ఈ పాదయాత్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి , కృష్ణా జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**(తరువాయి 8వ పేజీలో)**




# బడ్జెట్ ఫర్ ఓట్స్




మొన్న ఎన్నికల్లో తిరిగి తిరిగి అభ్యర్థులిద్దరిలో
ఎవడెక్కువ నీచుడో తెలుసుకోలేక
పిచ్చెక్కి జుట్టు పీక్కున్నాడు
...
చర్చి ముందు గుడిముందు మసీదుముందు
చచ్చి గుట్టలుగా పడివున్న సత్యాన్ని చూసి తెల్లబోయాడు
ఆచరణల నట్టడవిలో వేటాడి చంపిన
ఆదర్శపు చుక్కల అందమైన జింకల్ని
చూసి ఘల్లు మన్నాడు
......
బతుకులు చితుకులు, బతుకుల మంటలు
సురిగిన గంటలు... అందర్నీ రమ్మంటాడు
ఆర్పమంటాడూ పైరింజన్లకి ఫోన్ చేస్తాడు
అయ్యా డాక్టరు గారూ
అరరే డాక్టరు గారూ
హఠాత్తుగా సంధికూడా వచ్చిందండీ
ఏదేదో వాగుతున్నాడు అర్థంలేని ప్రేలాపన

తిలక్ 'అమృతం కురిసిన రాత్రి' నుండి

అటు కేంద్రం, ఇటు రాష్ట్రం చట్టసభల్లో ప్రవేశపెట్టాన 'ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ల ప్రవాసనాన్ని పరిశీలిస్తే తిలక్ కవిత గుర్తు కొచ్చింది. వాస్తవ పరిస్థితి ఏమిటో తెలిసిన సామాన్యుడెవరైనా తిలక్ కవితలోని సామాన్యుడిలాగే సంధివచ్చి పడిపోవలసిందే. ఇవి 'ఓట్ ఆన్ ఎకౌంట్' బడ్జెట్లు కావని, బడ్జెట్ ఫర్ వోట్స్' అని మనకి సులువుగానే అర్థం అవుతోంది. వెనకటికి ఒకడు కోడికున్న ఈకల్ని ఒక్కొక్కటిగా, అది బతికుండాగానే ఊడలాగడం మొదలెట్టేడట. ఆ కోడి నొప్పితో విలవిల్లాడుతున్నా ఖాతరు చేయకుండా సాంతం ఈకల్ని లాగేపని పూర్తి చేశాక ఆ కోడి కొన ప్రాణాతో ఉన్నప్పుడు దాని ముందు గుప్పెడు గింజల్ని జల్లేడట. ముక్కుతూ మూలుగుతూ ఆ కోడి ఒక్కో గింజనూ తింటోందిట అప్పుడు అతగాడు" చూసేరా! నాకు కోడి అంటే ఎంత ప్రేమో!" అని గొప్పగా చెప్పకున్నాడట. అటు పియూష్ గోయెల్, ఇటు యనమల ఇద్దరూ తమతమ బడ్జెట్ ప్రసంగాలలో అటువంటి ప్రేమనే ప్రదర్శించేరు.

గత అయిదేళ్ల కాలంలోనూ అభివృద్ధి మంత్రాన్నే జపించాయి ప్రభుత్వాలు. నిజంగా అభివృద్ధి గనుక జరిగి వుంటే దాని ఫలాలు ప్రజలకు అందడానికి ఈ సమయం సరిపోతుంది. బాగా పని చేసే ప్రభుత్వాలను తిరిగి గెలిపించడానికి ప్రజలకు అభ్యంతరం ఉండదు. ఐతే, గత అయిదేళ్లలో అభివృద్ధి జరగకపోగా ప్రజలమీద భారాలు పెరిగాయి. పేదరికం పెరిగింది. నిరుద్యోగం పెరిగింది. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం సంక్షోభంలో పడింది. ప్రభుత్వ విద్య, ప్రభుత్వ వైద్యం దారుణంగా దెబ్బతిన్నాయి. అందుకే ప్రజలలో అసంతృప్తి పెరిగిపోయింది. ఈ అసంతృప్తి రానున్న ఎన్నికలలో తమను దావానలంలో చుట్టు ముట్టు దహించి వేసే ప్రమాదం ఉందని అక్కడ మోడీ, ఇక్కడ చంద్రబాబు భయపడుతు న్నారు. అందుకే సంక్షేమం రాగం ఆలపిస్తున్నారు.

ఇంకోవైపు అక్కడ కాంగ్రెస్, ఇక్కడ వైఎస్సార్ సీపి ప్రజల అసంతృప్తే తమను గెలిపిస్తుందన్న భరోసాతో ఉన్నాయి. "మోడీ హటావో దేశ్ బచావో" అన్న నినాదం అక్కడ వినిపిస్తూంటే జగనన్న రావాలి. రాజన్న రాజ్యంరావాలి. అన్న ప్రచారం ఇక్కడ జోరుగా సాగుతోంది. అయితే మోడీ బదులు రాహుల్ గాంధీ వస్తేనో, చంద్రబాబు బదులు జగన్ వస్తేనో సమస్యలు తీరిపోతాయనుకుంటే అంతకన్నా అమాయకత్వం ఇంకోటి ఉండదు. "నేతా నహీ నీతి బదల్‌నాహై" అన్నది కీలక నినాదం నేడు. "నాయకులు మారితే చాలదు, విధానాలు మారాలి' అని దానర్థం కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలో సంక్షేమానికి పెద్దపీట వేసినట్టు కనపడినా విధానాలు మాత్రం మారలేదు సరికదా మరింత వేగంగా సరళీకరణ ప్రైవేటీకరణ అమలయేందుకు బాటలు వేశారు. ప్రైవేటు రంగానికి పెద్దపీట షరా మామూలే. ప్రభుత్వ రంగాస్తుల అమ్మకం మరింత హెచ్చుమోతాదులో జరగనుంది. కేంద్రబడ్జెట్‌లో విద్యకు 3.4 శాతం కేటాయించారు. గతేడాది ఇది 3.3 శాతం కేవలం 0.1 శాతం పెంచారు. కొద్ది రోజులమనుపు ఇబిసి రిజర్వేషన్ల చట్టం జారీ అయింది. ప్రభుత్వ విద్యా సంస్థలలో సీట్లు 10 శాతం అదనంగా పెంచాలని నిర్ణయించారు. ఇది అమలు కావాలంటే భారీగా అదనపు కేటాయింపులుండాలి. కాని నామమాత్రంగానే పెంచారు. అంటే ఇబిసి రిజర్వేషన్లు విద్యా రంగంలో ఏ మేరకు అమలవుతాయో తెలుస్తూనేవుంది. వైద్యరంగానికి కేటాయింపు గతేడు 2.2 శాతమే ఈ మారూ 2.2 శాతమే ప్రజలు వైద్యానికి చేసే ఖర్చు మాత్రం పెరిగిపోతోంది. మోడీ ప్రకటించిన "ఆయుష్మాన్ భారత్' అమలు జరగాలంటే కేటాయింపులు పెంచి వుండాలి కదా! ఎందుకు పెంచలేదు? ఇబిసి రిజర్వేషన్ల కోసం పేదరికపు కాలబద్ధ సాలుకి రూ.8 లక్షల ఆదాయా. కాని విచిత్రంగా మన ఉద్యోగులకి ఆదాయపన్ను మినహాయింపు సాలుకి రూ.5 లక్షలకే పరిమితం చేశారు. రికార్డు స్థాయికి నిరుద్యోగం పెరిగినా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఊసులేదు. తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడే రైతాంగానికి ఆర్థిక సహాయం మాత్రం కుటుంబానికి నెలకు రూ.500/-! ఇది ఏమాత్రమూ చాలదు.



ఎం.వి.ఎస్.శర్మ
మాజీ ఎమ్మెల్సీ

ఇక రాష్ట్ర బడ్జెట్ లోనూ విద్యకు జరిగినది అన్యాయమే. గతేడాది 12.98 శాతం కేటాయించగా ఈ ఏడు అది 11.5 శాతానికి తగ్గించారు! సగటున ఇతర రాష్ట్రాలు 15.8 శాతం కేటాయిస్తూంటే అందరికన్నా ఎ.పి. ముందుందని చెప్పకునే చంద్రబాబు విద్య కేటాయింపులో వెనకే ఉన్నానని చెప్పకనే చెప్పారు. ఆరోగ్యానికి కేటాయింపు తక్కువే. నిరుద్యోగ భృతి రెట్టింపు చేశామని ఒకపక్క చెప్తున్నా కేటాయింపులు మాత్రం నామ మాత్రంగానే పెంచారు. అవి కూడా నిజానికి రెట్టింపు కావాలికదా?

ఉపాధ్యాయులు, ఉద్యోగులు డిమాండ్ చేస్తున్న సి.పిఎస్ రద్దు గురించి మాట మాత్రంగానైనా ప్రస్తావించకపోగా ఉపాధ్యాయుల చలో అసెంబ్లీపై పాశవికంగా పోలీసులను ప్రయోగించారు! ఎంతప్రేమ ఉందోమరి!

కొందరిని కొంత కాలం మోసం చేయొచ్చు. కాని అందరినీ ఎల్లకాలం మోసగించలేరు. ఈ ఎన్నికల జిత్తుల బడ్జెట్లను మనముందుకు తెచ్చిన ప్రభుత్వాలకు, అధికార పార్టీ ఓడిపోతే తమదేకదా గెలుపు అని అనుకుంటూ ప్రత్యామ్నాయ విధానాల ఊసెత్తకుండా అవే రోసిపోయిన ఉదారవాద విధానాలను అనుసరించడానికి సిద్ధంగా ఉన్న పార్టీలకు రాబోయే ఎన్నికలలో సరైన పాఠం నేర్పుదాం. ఎంతైనా ఉపాధ్యాయులం కదా! నేర్పడం మన వృత్తి ధర్మం! ☯

(5వ పేజీ తరువాయి)

### ప్రజాస్వామిక హక్కులు – విద్యారంగ పరిరక్షణ కై...

ఏ పోరాటాలు జరిగిన ప్రజాస్వామ్య హక్కుల కోసం అండగా నిలిచారు. అలాంటి వ్యక్తుల్ని గెలిపించుకోంటే మన ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలుస్తారు.

ఇటీవల రాజకీయ పార్టీలు, కార్పొరేట్ శక్తుల కన్ను ఎమ్మెల్సీ ఎన్నికలపై పడింది. ఎలాగైనా గెలవాలని అందుకోసం ఏమైనా చేస్తాం అన్నట్లు వ్యవహరిస్తున్నారు.

ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ఉద్యమ నాయకుల పనితీరు, కార్పొరేట్ రాజకీయాలతో గెలిచినవారి తీరు చూస్తున్నాం.

ఏదైనా విధానరమైన అంశమైనా సమస్యలపైన పోరాటాలై ఎవరి పక్షాన నిలబడుతున్నారో చూడాలి.

అందుకే మన హక్కుల కోసం, విద్యారంగ పరిరక్షణ కోసం నిత్యం ప్రజల్లో ఉండి పోరాడే ఉద్యమ నాయకులను ఎమ్మెల్సీలుగా ఎన్నుకుందాం. శాసనమండలికి పంపుదాం. మన గొంతుకల్ని చట్టసభల్లో వినిపిద్దాం.

ఉభయగోదావరి జిల్లాలో యుటియఫ్ పూర్వ అధ్యక్షులు, జెఏసి పూర్వ సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావుని, గుంటూరు–కృష్ణా నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావుని మీ మొదటి ఓటు ఇచ్చి గెలిపించాలని కోరుతున్నాం.



(6వ పేజీ తరువాయి)

మొదటి రోజు పాదయాత్ర ఏలూరులో ప్రారంభమై హనుమాన్ జంక్షన్ 20 కి.మీ. వరకు కొనసాగింది.

రెండవ రోజు హనుమాన్ జంక్షన్‌లో బయలుదేరిన పాదయాత్ర గన్నవరం 25 కి.మీ. వరకు కొనసాగింది. రెండవ రోజు యాత్రలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్, ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీరాజా, కె.సురేష్‌కుమార్, పి.వి.నరసింహారావు, ఎన్.నాగమణిలు కూడా పాల్గొన్నారు. వీరవల్లిలో జరిగిన సభలో ఎమ్మెల్సీలు వి.బాల సుబ్రహ్మణ్యం, వై.శ్రీనివాసులు రెడ్డి పాల్గొని సంఘీభావం తెలియ జేశారు. రెండవ రోజు పాయాత్రలో జర్విన్ (బ్లైండ్ టీచర్) పాల్గొని పాయాత్రలో పాల్గొన్నవారికి స్ఫూర్తి కల్గించారు.

మూడవ రోజు పాదయాత్ర ఫిబ్రవరి 5న గన్నవరం నుండి ప్రారంభమయి విజయవాడ వరకు 17 కి.మీ. వరకు కొనసాగింది. పాదయాత్రలో ఎమ్మెల్సీ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు. గన్నవరంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమైన మూడవ రోజు యాత్ర సాయంత్రం 6 గంటలకు విజయవాడకు చేరుకుంది.

**ముగింపు సభ :**

విజయవాడలో పాదయాత్ర ముగింపు సందర్భంగా బహిరంగ సభ ధర్నా చౌక్‌లో జరిగింది. ముగింపు సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శుల తోపాటు, జెఏసి చైర్మన్ సి.చంద్రశేఖర్ రెడ్డి, సెక్రటరీ జనరల్ సిహెచ్. జోసఫ్ సుధీర్‌బాబు, ఏపిఎన్‌జిఓ ప్రధానకార్యదర్శి బండి శ్రీనివాస రావు, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్యం, వై.శ్రీనివాసులు రెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు, ఏపిసిపిఎస్ యుఎస్ అదనపు సెక్రటరీ సి.యమ్. దాస్, ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు, సిపిఎం నాయకులు సిహెచ్.బాబూరావు పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఏలూరు నుండి విజయవాడవరకు 62 కిలోమీటర్ల పాదయాత్ర ఆద్యంతం ఉత్సాహభరితంగా జరిగింది. ముఖ్యంగా మహిళా ఉపా ధ్యాయినులు సైతం పాల్గొని పోరాట పటిమను ప్రదర్శించారు. విజయనగరం నుండి కె.విజయగౌరి, విశాఖపట్నం నుండి వి.శ్రీలక్ష్మి, కె.సుభాషిణిదేవి, తూర్పుగోదావరి జిల్లా నుండి అనిత, రాజేశ్వరిలు మూడు రోజుల పాటు పాదయాత్రలో పాల్గొనడం అభినందనీయం.

ఈ మహా పాదయాత్ర ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. ☯

# సేవ్ ఎడ్యుకేషన్ సేవ్ నేషన్



**ఫిబ్రవరి 19న ఛలో ఢిల్లీ**

ఒక దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఆ దేశం యొక్క విద్యారంగం ఎంతో పటిష్ఠంగా వుండాలి. విద్య మానవ పురోభివృద్ధికి సామాజిక మార్పుకు కీలకం. భారతదేశ విద్యారంగం కూడా దీనిని మినహాయింపు కాదు. భారతదేశంలోని ప్రభుత్వాలు విద్యారంగం పట్ల నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తున్నాయి. విద్యార్థుల అవసరాలను, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అవసరాలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోవడం లేదు. సమానత్వం, అందరికి అందుబాటులో నాణ్యమైన విద్య, సామాజిక న్యాయం – ఇవి మన లక్ష్యాలు. ప్రభుత్వాలు ఈ లక్ష్యాలకు విఘాతం కలిగించే విధానాలను అవలంబిస్తున్నాయి. ప్రస్తుత ప్రభుత్వం మరింత నిస్సిగ్గుగా కేంద్రీకరణ, ఉదారీకరణ, ప్రైవేటీకరణ మరియు వ్యాపారీకరణలను తమ విధానాలుగా చేసుకుంది. కేంద్రప్రభుత్వం విద్యాకేంద్రీకరణ ద్వారా ఉమ్మడి జాబితాలోని విద్య మీద అధికారం చెలాయిస్తూ, రాష్ట్రాల యొక్క భాగస్వామ్యాన్ని కాలరాస్తుంది. పౌరులకు, అణగారిన మరియు పేద తరగతులకు, రాజ్యాంగం కల్పించిన హక్కులను తొలగించాలని ప్రయత్నిస్తుంది. శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించడం, సమానమైన ఆర్థిక అవకాశాలను సృష్టించడం, ప్రజల మధ్య చీలికలను నివారించడం, జ్ఞానాభివృద్ధికి సహకరించడం, మేథోపరమైన మరియు సాంస్కృతిక అభివృద్ధికి సహకరించడం, వివక్ష, అసమానత ఏ రూపంలో వున్నా దానిని తొలగించడం... లాంటి రాజ్యాంగ విలువలకు ప్రభుత్వం తిలోదకాలిస్తుంది. ఈ ప్రజావ్యతిరేక విద్యావిధానాన్ని తిప్పికొట్టటం కోసం అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కలిసి Joint Forum for Movement on Education (JFME) అనే ఒక వేదికను స్థాపించారు.



**పి.రాజగోపాల్ బాబు**
కన్వీనర్
ఉన్నత విద్యా పరిరక్షణ కమిటి

ప్రభుత్వాలు విద్యారంగం పట్ల చూపుతున్న నిర్లక్ష్య ధోరణికి JFME తమ నిరసనను తెలియజేస్తుంది. నయా ఉదారవాద విధానాల ద్వారా ప్రభుత్వ విద్యా సంస్థలను, పరిశోధన సంస్థలను దెబ్బతీస్తున్నారు. బడ్జెట్ కోతల ద్వారా పరిశోధన సౌకర్యాలకు, శాశ్వత సిబ్బంది నియామకాలకు పెన్షన్ సౌకర్యాలకు, CASకు దెబ్బతగుల్తోంది. విద్యార్థుల అవకాశాలకు విఘాతం కలుగుతోంది. హాస్టల్ మరియు మెస్ సౌకర్యాల కల్పనలో తీవ్రమైన కొరత విద్యార్థుల మరియు ఉద్యోగులకు రక్షణ కల్పించటంలో వైఫల్యం మరియు నాణ్యమైన ఆరోగ్య సౌకర్యాలు కల్పించలేకపోవడం కూడా వనరుల కొరత యొక్క ఫలితాలే. ఇంకో వైపున ప్రభుత్వం పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ వనరులను ప్రైవేట్ వారికి కట్టపెడుతున్నది. విద్యార్థుల, అధ్యాపకుల అభిప్రాయాలను పట్టించుకోకపోగా క్రూరంగా అణచివేస్తున్నది. భిన్నాభిప్రాయాలకు చోటు లేకుండా చేసి తులనాత్మక ఆలోచనలను, వస్తుగత పరిశీలనను, సృజనాత్మకతను అణచివేసి యాజమాన్యాలకు లొంగివుండే తిరోగమన విధానాలను ప్రోత్సహిస్తున్నది.

విద్యాహక్కు చట్టాన్ని కూడా కాలరాయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. విద్యాహక్కు చట్టంలో పిల్లలు, అధ్యాపకులు, అంగన్‌వాడి హెల్పర్స్ అందరు భాగస్వాములుగా వుండాలి. కాని అంగన్‌వాడి వర్కర్స్ మరియు ప్రాథమిక, సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులకు గౌరవప్రదమైన మరియు స్థిరమైన జీవనోపాధి కల్పించటంలో వైఫల్యం కనిపిస్తున్నది. నిధుల కేటాయింపులో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వల్ల అనేక పాఠశాలలు ఉపాధ్యాయులను అతి తక్కువ వేతనాలకు నియమించుకోవాల్సి వస్తున్నది. ఫలితంగా నాణ్యత, అంకితభావం లోపిస్తున్నది. పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడానికి ఉద్దేశించిన మధ్యాహ్న భోజన పథకం మరియు బోధకులలో నాణ్యత లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇంకొక వైపున ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక వసతులు లేకపోవడం, ప్రయోగశాలలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లేకపోవడాన్ని సాకుగా చూపి ప్రైవేట్ వారికి అప్పగిస్తున్నారు. ఇంకొకవైపు విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల, ఉపాధ్యాయుల అవసరాలను ఈ ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ ఆధునిక విద్యాసౌకర్యాలను వారికి అందుబాటులోకి తెచ్చే చర్యలను ఏ మాత్రం చేపట్టడం లేదు. ICT ద్వారా విద్యాబోధన మరియు ఇతర అవకాశాల ద్వారా వారిని ప్రోత్సహించి గౌరవంతో మరియు ఆత్మవిశ్వాసంతో వారు విద్యను అభ్యసించే పరిస్థితి లేదు.

ఉన్నత విద్యారంగంలో విద్యార్థుల సంఖ్య అనగా GER (Gross Enrolment Ratio) పెరుగుతున్నప్పటికి, నాణ్యత కొరవడుతున్నది. మరోవైపు ప్రైవేట్ విద్యా సంస్థలలో సరైన పరిశోధన సౌకర్యాలు, ప్రయోగశాలలు మరియు గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం లేదు. లాభాలను అందించే కోర్సులను మాత్రమే నడుపుతున్నాయి. ఈ సంస్థలు తమ అధ్యాపకులకు తక్కువ వేతనాలు చెల్లించడమే కాకుండా అకడమిక్ స్వేచ్ఛ కూడా ఇవ్వడంలేదు. విద్యార్థుల వద్ద నుండి పెద్దమొత్తంలో ఫీజులు వసూళ్ళు చేస్తున్న

ఈ ప్రైవేట్ విద్యాలయాలు, విద్యార్థులను కూడా పార్ట్‌టైమ్‌గా చేర్చుకొని, వారికి విద్యాసంస్థలో కావల్సిన సాంఘిక, సాంస్కృతిక వాతావరణం లేకుండా చేస్తున్నారు. ఉన్నత విద్యారంగంలో 60% మంది విద్యార్థులు ప్రైవేట్ రంగంలో వున్నారు. ప్రైవేటు రంగం పాత్ర పెరుగుతున్నకొద్దీ సమానత్వం, అందరికీ విద్య, సామాజిక న్యాయం వంటి జాతీయ లక్ష్యాలు దెబ్బతింటున్నాయి.


విద్యను వ్యాపార సేవగా పరిగణిస్తూ, WTO - GATS యొక్క పరిధిలోకి చేర్చారు. రిలయన్స్ లాంటి సంస్థలకు Green Field హోదా కల్పిస్తూ ఉన్నత విద్యారంగంలో వారియొక్క బ్రాండ్ ఏర్పాటు చేసుకొనే విధానంగా ప్రభుత్వం సహకరిస్తున్నది. ప్రైవేట్ వారికి అందిస్తున్న ఈ ప్రోత్సాహం వల్ల ప్రభుత్వ సంస్థలు నష్టపోతున్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రైవేటీకరించ డానికి మరియు వ్యాపార సంస్థలుగా మార్చడానికి ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు మరియు కళాశాలకు స్వయం ప్రతిపత్తి కల్పించే పద్ధతిని ప్రవేశపెట్టింది. పార్లమెంట్‌ను పరిగణనలోకి తీసుకోకుండా నీతి అయోగ్ పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ప్రక్రియ విద్యాసంస్థలను స్వంతంగా ఆర్థిక వనరులను సమీకరించుకునే వైపు నెడుతోంది. సౌకర్యాల గురించి పట్టించుకోకుండా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు, వృత్తి విద్యాకోర్సులు, MOOCS Online కోర్సులను కార్పొరేట్ విరాళాలు మరియు HEFA రుణాల ద్వారా ప్రోత్సహించే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ చర్యల వల్ల పెద్ద ఎత్తున ఫీజులు పెరగడంతో పాటు కాంట్రాక్ట్ నియామకాలూ పెరుగుతున్నాయి. అధ్యాపకులను గాని, విద్యార్థులనుగాని నిర్ణయాలు చేసే ప్రక్రియలో భాగస్వాములుగా చేయడం లేదు. ఏకపక్ష సర్వీసు నిబంధనలతో పాటు ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వారికి తాకట్టుపెట్టే విధానాలు ముందుకొస్తున్నాయి. HEFA ద్వారా ఉన్నత విద్యారంగం పెట్టుబడి మార్కెట్‌కు లోబడి వుండాల్సి వస్తుంది. ఈ విధానాలను చేపట్టే ముందు కేంద్రప్రభుత్వం రాష్ట్రాల యొక్క అనుమతిని గాని, అభిప్రాయాలను గాని తీసుకోకుండా రాజ్యాంగం యొక్క ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసింది. బోధన అభ్యాస ప్రక్రియను దెబ్బతీసే CBCS విధానాన్ని అమలు చేయడం, నిధుల విడుదలను కేంద్రీకరించి కేంద్రప్రభుత్వ అధీనంలో ఉంచుకోవడం, నియామకాలలో రిజర్వేషన్ విధానాన్ని పక్కదారి పట్టించడం U.G.C ని రద్దు చేయాలనుకోవడం, నిధులను గ్రాంట్ రూపంలో కాకుండా లోన్ రూపంలో ఇవ్వాలను కోవడం, ప్రైవేట్ మరియు ప్రభుత్వ సంస్థలకు ఒకే కొలమానాల ద్వారా అంచనా వేయడం మరియు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు త్రైపాక్షిక ఒప్పందం ద్వారా MOU కుదుర్చుకోవడం... లాంటి చర్యలన్నీ కూడా ప్రభుత్వ విద్యావ్యవస్థను, అస్థిరం చేయడానికి విద్యారంగంలోని మేధావుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి.

ఈ దాడులు దేశవ్యాప్తంగా విద్యార్థులు మరియు బోధన సిబ్బందిలో అలజడిని, అసంతృప్తిని కలుగజేస్తున్నాయి. గత నాలుగున్నర ఏళ్ళలో ఢిల్లీ విశ్వవిద్యాలయం, JNU, పాండిచేరి విశ్వవిద్యాలయం, HCU, పంజాబ్ విశ్వవిద్యాలయం, బీహార్‌లోని మహాత్మాగాంధీ కేంద్ర విశ్వవిద్యాలయం, మణిపూర్ విశ్వ విద్యాలయం, హిమాచల్ ప్రదేశ్ విశ్వవిద్యాలయం జాదవ్‌పూర్ విశ్వ విద్యాలయంవంటి ప్రసిద్ధ విద్యాసంస్థలలో మిలిటెంట్ ఆందోళనలు జరిగాయి. ఆందోళనకు మూల కారణాలను పరిష్కరించే బదులు వీటిని కేంద్ర మరియు రాష్ట్రప్రభుత్వాలు అణచివేయాలని ప్రయత్నించాయి. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే అధ్యాపకులకు CCS నిబంధనలను వర్తింపజేస్తూ ESMA చట్టాలను కూడా ప్రయోగించాలని ప్రయత్నించడం ఈ ప్రభుత్వం నియంతృత్వ విధానాలకు పరాకాష్ఠ. MHRD మరియు కేంద్రప్రభుత్వ అధీనంలోని నియంత్రణ సంస్థలు విశ్వవిద్యాలయాలలో హింసాత్మక ధోరణులను మరియు మతోన్మాద చర్యలను ప్రోత్సహిస్తూ విద్యా కాషాయీకరణకు ప్రయత్నిస్తున్నాయి. ఐక్యఉద్యమాలను దెబ్బతీయటానికి, విద్యా సమాజంలో విభజన తీసుకొనిరావడానికి ప్రయత్నిస్తున్నాయి. సాంస్కృతిక అసహనాన్ని, మెజారిటీ ఎజెండాను ప్రోత్సహిస్తూ మైనారిటీ హక్కుల మీద, సంస్కృతి మీద దాడిచేస్తున్నాయి. వేద సంస్కృతి పేరుతో అసంబంధమైన కోర్సులను ప్రవేశపెడుతున్నారు. ఈ కేంద్రప్రభుత్వం హేతువాద పద్ధతులను, వస్తుగత ఆలోచనను మరియు శాస్త్రీయ దృక్పదాన్ని తమ శత్రువుగా భావిస్తున్నది. అందుకే ఎంతోకాలంగా ఉనికిలో వున్న విద్యాసంబంధ సూత్రాలను మరియు ప్రగతిశీల భావాలను దెబ్బతీయాలని ప్రయత్నిస్తుంది.

ప్రస్తుత పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉన్నదని గుర్తించిన JFME తక్షణమే ఒక ప్రత్యామ్నాయ విధాన మార్పును కోరుతోంది. KG నుండి PG వరకు నాణ్యమైన విద్య ప్రతి పౌరుడికి అందుబాటులో వుండాలి. బడ్జెట్‌లో నిధుల కేటాయింపు, వనరులకు రక్షణ మరియు నైపుణ్యం కల్గిన అధ్యాపకులను ఆకర్షించడం లాంటి చర్యల ద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. ఉన్నత విద్యారంగాన్ని మార్కెట్‌కు వదిలేస్తే అది ప్రాథమిక మరియు సెకండరీ విద్యకు నాణ్యమైన ఉపాధ్యాయులను అందజేయలేదు. కావున విద్యపట్ల ఒక సమగ్ర దృక్పదం అవసరం. మేథోపరమైన స్వేచ్ఛను మరియు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ద్వారా విద్యారంగంలోని అధ్యాపకులు, విద్యార్థులు ఈ సమాజంలో వున్న సామాజిక అసమానతలను తొలగించేటందుకు వారికి విద్యావ్యవస్థ దోహదపడాలి. మన రాజ్యాంగ విలువైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సాంస్కృతిక భాషా వైవిధ్యం, సమానత్వాలను వ్యాపింప చేయడానికి దోహదపడాలి. ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయాలు జరగాలి. రాష్ట్రాల హక్కులను గౌరవిస్తూ ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ఉపాధ్యాయుల, అధ్యాపకుల, విద్యార్థుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఈ విధమైన చర్యలను చేపట్టాలని JFME కోరుతున్నది. దీని కోసం ఒక ఉమ్మడి జాతీయ వేదికను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుంది. రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలు తయారు చేసేటప్పుడు విద్యాసంబంధ విషయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతోంది. 19 ఫిబ్రవరి 2019న దేశ రాజధాని ఢిల్లీలో "Peoples March" నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యావంతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము.

**(తరువాయి 12వ పేజీలో)**

# పిల్లలు – గణితాభ్యసనం



**యం.కేదార్ కుమార్**
నాయుడుపేట(మం)
ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు

పిల్లలు నేర్చుకునే వివిధ సబ్జెక్టులలో గణితం అత్యంత అవసరమైనది మరియు భిన్నమైనది. నీవు లేచినది మొదలు మళ్ళీ రాత్రి పడుకునేంతవరకూ ప్రతీ పనిలోనూ లెక్కలు అవసరమే. ఇంటిలోనూ... వంటలోనూ... అమ్మడంలో కొనడంలోనూ గణితం అవసరం మనకు తెలియనిది కాదు.

కానీ ఇక్కడ అత్యంత దురదృష్టకరమైన అంశం ఏమిటంటే... రాష్ట్ర వ్యాప్తంగానే కాక దేశవ్యాప్తంగా నిర్వహించిన అనేక సర్వేలు పిల్లలు గణితాన్ని నేర్చుకోవడంలోని వెనుకబాటుతనాన్ని అత్యంత స్పష్టంగా సూచిస్తున్నాయి. తదనుగుణమైన పరిస్థితి మన పాఠశాల పిల్లల్లోనూ కనిపిస్తోంది. వాస్తవానికి ఇవి చాలా సీరియస్ సమస్య... బాగా తరచితరచి.... చాలా లోతుగా ఆలోచించి పరిష్కరించవలసిన సమస్య కూడా... కానీ గణితాన్ని బోధించే ఉపాధ్యాయులుగా మనం కూడా ... ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోలేకపోతున్నాం. దీనికిగల ప్రధాన కారణాలు సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయాలన్న తపన... ఏదో ఒక పద్ధతిలో పిల్లలను పరీక్షలకు సన్నద్ధం చేయాలన్న ఆతృత... కానీ ఇది ఎంతవరకు సమంజసం? దీనివల్ల మనం అసలు ఏం సాధిస్తున్నాం? ఈ పద్ధతుల వల్ల పిల్లలకు ఒరిగేదేమిటి? దీనికి పరిష్కారాలేమిటి? అన్న అంశాలపై ప్రతి గణిత ఉపాధ్యాయుడూ విశ్లేషించుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. దీనికోసం ముందుగా మనం క్రింది విషయాలు చర్చించుకోవలసి ఉంది.

### పిల్లలకు గణితం అంటే ఎందుకు భయం?

ఈ సమస్య ఈనాటిది కాదు. తరతరాలుగా పిల్లలు గణితం అంటే భయపడుతూనే ఉన్నారు. కాదు కాదు... జన్మనిచ్చిన తల్లి దగ్గరనుండీ ... గణితాన్ని బోధించే ఉపాధ్యాయుల వరకూ దాదాపు అందరూ అప్రయత్నంగానే గణితాన్ని ఒక బూచిగా చూపి పిల్లలను భయపెడుతూనే ఉన్నాం... అంటే చిన్నతనంలోనే పిల్లలు లెక్కలు పట్ల ఒక అర్థంలేని భయాన్ని పెంచుకుంటున్నారన్న మాట. కావున పెద్దలుగా, ఉపాధ్యాయులుగా మనం పిల్లలకు గణితం పట్ల ఒక పాజిటివ్ దృక్పథాన్ని, ధైర్యాన్ని కల్గించడం అత్యంత కీలకంగా చేయవలసిన పని... ఈ పనే పిల్లలలో సులభ గణితాభ్యసనకు తోడ్పడుతుంది.

### పిల్లలు గణితాన్ని ఎలా నేర్చుకుంటారు?

గణితం ఒక అమూర్తభావన అన్నది అందరికీ తెలిసిన విషయమే. ఇలాంటి అమూర్త భావనలు నేర్చుకోవాలంటే పిల్లలకు తగిన అభ్యసనానుభవాలు కావాలి. తదనుగుణమైన అభ్యసనా సామగ్రిని వారు ఉపయోగిస్తూ స్వయంగా లెక్కలను నేర్చుకోగలగాలి. ముఖ్యంగా ప్రాథమిక తరగతులలో పిల్లలు ఈ పద్ధతిలోనే నేర్చుకుంటారు. చతుర్విధ ప్రక్రియలు, భిన్నాలు, రేఖాగణితం, వైశాల్యాలు, చుట్టుకొలతలు... ఇలా ఏ భావననైనా వారు స్వయంగా చేస్తూ... చూస్తూ... అనుభవిస్తూ చాలా ఆనందంగా నేర్చుకుంటారు. ఈ పద్ధతికి భిన్నమైన ఏ పద్ధతిలో బోధనైనా వారిని గందరగోళ పరచి గణితం పట్ల ఇష్టాన్ని కోల్పోయేటట్లు చేస్తుంది. కనుక ప్రాథమిక పాఠశాలల్లో గణితాన్ని ఎంచుకుని చేసే గణిత బోధన అత్యంత విజయవంతమైన ఫలితాలను ఇస్తుంది.

ఇక ఉన్నత పాఠశాలల విద్యార్థుల విషయానికి వస్తే... వీరికి ప్రతీ భావననూ అభ్యసనా సామగ్రి సాయంతోనే నేర్పవలసిన అవసరం అంతగా ఉండకపోవచ్చు... కానీ ప్రతి సమస్యలోనూ ఇచ్చిన అంశాలు, సాధించవలసిన అంశాలు.. సాధించగల పద్ధతులు, అవసరమైన సూత్రాలు మొ॥ విషయాలపై పూర్తి అవగాహన, పట్టు వారికి ఉండగలగాలి. తరగతిలోని ప్రతీ విద్యార్థి సాధించవలసిన ఈ సామర్థ్యం అనేక కారకాలపై ఆధారపడుతుంది. అవి...

1. విద్యార్థికి గల పూర్వజ్ఞానం... సమస్య విశ్లేషణా సామర్థ్యం
2. ఉపాధ్యాయుని బోధనా పద్ధతి
3. ఉపాధ్యాయుడు గణిత బోధనలో ప్రతీ విద్యార్థిపై చూపే వ్యక్తిగత శ్రద్ధ.
4. పాఠ్య పుస్తకంలోని కంటెంట్... సమస్యలు ఇవ్వబడిన క్రమ విధానం మొ॥ అంశాలు

అయితే ప్రాథమిక తరగతులలో అత్యంత విశ్లేషణాత్మకంగా ... స్వయం అభ్యసనానుభవాల ద్వారా గణితం నేర్చుకున్న విద్యార్థి మాత్రమే 6-10 తరగతులలో ప్రతీ భావనను సులభంగా నేర్చుకోగలడు అన్నది మనం ప్రత్యక్షంగా చూస్తున్నదే. కానీ ఈ సామర్థ్యాలు లేని విద్యార్థికి 6-10 తరగతుల గణితం ఎలా నేర్పాలి? అసలు సమస్య. ఈ సమస్యను అధిగమించడంలో ఉపాధ్యాయుని పాత్ర అత్యంత కీలకంగా ఉంటుంది.

### అభ్యసనంలో వెనుకబడిన పిల్లలకు గణితాన్ని ఎలా నేర్పాలి?

ఈ లక్ష్య సాధనలో ఉపాధ్యాయుడు మొదట తన విద్యార్థుల స్థాయిని వైయుక్తికంగా గుర్తించగలగాలి. ఆయా తరగతి లెక్క స్థాయికి, పిల్లలున్న స్థాయికి మధ్య గల అంతరాన్ని గుర్తించాలి. CLP (అంటే Concept Ladder Process)ని ఉపయోగించాలి అన్నమాట. ఈ

అంతరాన్ని పూరించడానికి అభ్యాసం చేయించవలసిన భావనలపై తను ఒక పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. అవసరం మేరకు ఈ ప్రణాళికను ఒక నిర్దిష్ట కాలపరిమితిలో అమలు చేయడానికి ఉపక్రమించాలి. ఈ సందర్భంలో తెలివిగల పిల్లలకు రెగ్యులర్ సిలబస్, వెనుకబడిన పిల్లలకు టీచరు ప్రణాళికను అమలు చేయవచ్చు. కాని ఇది అంతగా సత్ఫలితాలను ఇచ్చిన దాఖలాలు పెద్దగా లేవు. అందువల్ల తప్పయినా... ఒప్పయినా... విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా ఈ నిర్దిష్ట కాల పరిమితిలో రెగ్యులర్ సిలబస్‌ను ప్రక్కనపెట్టి అందరు పిల్లలకూ ఈ ప్రణాళికను అమలు చేసి వారిని ఆయా తరగతి స్థాయికి తీసుకురావడం అత్యంత సత్ఫలితాలను ఇస్తుంది. ఇది విద్యార్థులందరూ ఒకే నిర్దిష్ట కాలంలో ఒకే స్థాయికి రావడానికి ఉపకరిస్తూ... ఉపాధ్యాయునికి ఒక విశ్వాసాన్ని... వెసులు బాటునూ కల్పిస్తుంది.

ఈ ప్రణాళిక అమలులో వెనుకబడిన విద్యార్థులను గ్రూపులుగా చేసి వారికి సహాయకులుగా తెలివిగల పిల్లలను ఉంచితే ప్రణాళిక మరింత వేగవంతంగా.. బలోపేతంగా జరుగుతుంది. అయితే ఈ ప్రణాళిక అమలులో ఉపాధ్యాయులు తరగతిలోని ప్రతీ ఒక్క విద్యార్థి ఆశించిన స్థాయిని చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. తను అమలు చేసే ప్రతీ బోధనా వ్యూహం ప్రతీ విద్యార్థి మెదడును తాకాలి... అంటే తను $-3+5=+2$ అనే సమస్యను గురించి వివరించాడనుకుందాం.... ఇలాంటి సమస్యలను ప్రతీ విద్యార్థి చేత వరుసగా బోర్డుపై వేయించగలగాలి. వారికి ఈ భావనపై పూర్తి అభ్యాసాన్ని కల్పిస్తూ.... ఇలాంటి లెక్కలను సొంతంగా సృష్టించి పరిష్కరించే దిశగా లక్ష్యాన్ని నడుపుతూ సాధించగలగాలి... అప్పుడు మాత్రమే గణిత బోధన పిల్లల పరంగా పూర్తిస్థాయిలో సఫలీకృత మవుతుంది.

ముందుగా మనం నిర్దేశించుకున్న కాలపరిమితిలో ఈ లక్ష్యాన్ని సాధిస్తూ.... తరగతిలోని అందరు పిల్లలనూ ఒకే స్థాయిలో ఉంచ గలిగితే ఉపాధ్యాయుని బోధనా లక్ష్యాలకు ఇదే ఒక పరాకాష్ట.

ఒక టీచరు మనసు పెట్టి ఆలోచిస్తే ఇది ఒక పెద్ద సమస్య కానే కాదు... పరీక్షలు... సిలబస్ భూతాలకు భయపడినంత కాలం మన పిల్లలు ఎక్కడవేసిన గొంగళిలా అలానే... వెనుకబడే ఉంటారు. 6 నుండి 9 తరగతులలో (10వ తరగతిని మినహాయిస్తే...) ఏ తరగతిలోనైనా ఈ నిర్దిష్ట ప్రణాళికను వ్యూహాత్మకంగా ఒక నిర్దిష్ట కాలం మాత్రమే అమలు చేయగలగితే పిల్లలందరూ గణితంలో అద్భుతమైన సామర్థ్యాలను పొందగలరు అన్నది ఇప్పుడు అనుభవ పూర్వకంగా ఋజువవుతున్న నిజం కూడా... దీనికి టీచరుగా మనం చేయవలసినదల్లా... సిలబస్‌పై దృష్టి పెట్టడానికి బదులుగా ప్రతీ విద్యార్థి యొక్క అభ్యసనా స్థాయిపై దృష్టి పెట్టడమే... ఇది ఒక్కటీ మనం నిబద్ధతగా చేయగల్గితే మిగతా సామర్థ్యాలన్నీ పిల్లలకు తమంత తాముగా సాధించగలరు అన్నది నిస్సందేహం.

ఏ పద్ధతిలోనయినా ఇలాంటి తరగతి గదులే ఆవిష్కరింపబడితే... ఒక శ్రీనివాస రామానుజం లాంటి మేధావులు ఎక్కడో ఉందరు... ఇక మన తరగతి గదులలోనే ఉంటారని నమ్మద్దూ! ☯

## ప్రభుత్వ స్కూలా! మజాకా!

రాయ్ ఘర్! రాజస్థాన్లోని మారుమూల గ్రామం. అందులో ఉండే ప్రభుత్వ సెకండరీ స్కూల్ ఫలితాలతో ఆ గ్రామం పేరు ఇప్పుడు దేశమంతటా చర్చనీయాంశమైంది. ఈ సంవత్సరం 12వ తరగతి విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో ఐదు మంది డిస్టింక్షన్‌లో పాసయ్యి ల్యాప్ టాప్‌లు బహుమతు లుగా గెలుచుకున్నారు. ప్లాన్ ఇండియా అనే బాలల హక్కుల సంఘం, అల్వార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్మెంట్ అనే స్వచ్ఛంద సంస్థ కలిసి ఫిన్లాండ్ ఆర్థిక సహకారంతో ఆల్వార్ జిల్లా లో రాయ్ ఘర్ స్కూలు తో పాటు 25 ప్రభుత్వ పాఠశాల పై ద ృష్టి కేంద్రీకరించాయి. స్కూల్ ఫర్నిచర్, టాయిలెట్లు, విశాలమైన తరగతి గదులు, స్మార్ట్ క్లాసులు తదితర సౌకర్యాలు కల్పించాయి. దీంతో పిల్లలు ఆకర్షింపబడి ప్రైవేట్ స్కూల్స్ వదిలివచ్చి చేరారు. ఆ ప్రాంతంలో మియో ముస్లింలు, దళితులు, వెనుకబడిన తరగతుల పిల్లలు బడికి వెళ్లకుండా ఉండటం గానీ లేదా వెళితే ప్రైవేటుస్కూలుకు వెళ్లడం గానీ జరిగేది. ఇప్పుడు ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

ఏం చేస్తే ప్రభుత్వ పాఠశాల తల్లిదండ్రులను ఆకర్షిస్తుందో, ప్రైవేట్ ముట్టడి నుండి ముందుకు దూసుకు వెళుతుందో రాయ్ ఘర్ గ్రామం అనుభవం మనకు చెబుతుంది.

**(10వ పేజీ తరువాయి)**

**డిమాండ్స్ :**

1) విద్యాహక్కు చట్టాన్ని PG స్థాయి వరకు విస్తరించి ఉన్నత విద్యారంగాన్ని ఆ హక్కు పరిధిలోకి తేవాలి.
KG నుండి PG వరకు ప్రభుత్వ నిధులతో నడపబడే ఉచిత కామన్ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాలి. మాతా శిశు సంక్షేమ ఆరోగ్య విధానం, పోషకాహారం అందించడం, శిశు సంరక్షణ మరియు విద్య, 12వ తరగతి వరకు నైబర్‌హుడ్ కామన్ స్కూల్ విధానం అమలుచేయాలి.
2) ప్రభుత్వ పాఠశాలల మూసివేతను, విలీనాలను వెంటనే ఆపివేయాలి.
3) ప్రభుత్వ ఉద్యోగాలలోను, ఉన్నత విద్యాసంస్థలలోను, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వాలి.
4) ఉన్నత విద్యారంగానికి GDP లో కనీసం 10% నిధులు కేటాయించాలి.
5) CBCS మరియు కేంద్రీకృత సెమిస్టర్ విధానాన్ని వెంటనే నిలిపివేయాలి.
6) అన్ని బోధన, బోధనేతర పోస్టులలో పర్మినెంట్ సిబ్బందిని నియమించాలి.
7) భారత ఉన్నత విద్యారంగాన్ని WTO - Gatts లో చేర్చి వ్యాపార వినిమయ సేవగా అందించే చర్యల నుంచి వెంటనే వైదొలగాలి.
8) శాస్త్రీయ, హేతువాద, మరియు రాజ్యాంగ విలువలను ప్రోత్సహించే విద్యను KG నుండి PG వరకు అందించాలి.

# దేశవ్యాప్తంగా విద్యా ప్రమాణాల పరిశీలన
# అసర్ రిపోర్ట్-2018




**ఎస్.పి.మనోహర్ కుమార్**
ప్రధానకార్యదర్శి, కృష్ణా జిల్లా


యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ (అసర్ రిపోర్ట్) వెలువడిన రెండు మూడు రోజులు దేశవ్యాప్తంగా చదువుల స్థితిగతులపై చర్చజరగడం, ఆతర్వాత ఆ విషయాన్ని మర్చిపోవడం పరిపాటి అయ్యింది. గత కొన్నేళ్ళుగా ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ఏటా పాఠశాల విద్యపై అధ్యయన రిపోర్టును వెలువరిస్తూ విద్యాప్రమాణాల్లో ఉన్న దీనస్థితిని చెపుతూనే ఉన్నది.ప్రతి సంవత్సరంలాగే జనవరి 16వతేదీన అసర్ -2018 నివేదిక విడుదలయ్యింది.దేశవ్యాప్తంగా 596 గ్రామీణ జిల్లాల్లోని మూడు నుంచి పదహారేళ్ల వయసున్న 5లక్షలమందికి పైగా విద్యార్థులపై విద్యాప్రమాణాల విషయంలో చేసిన అధ్యయనంలో తేలిన చేదు నిజాలు మన విద్యావ్యవస్థ దురవస్థను చాటి చెబుతున్నాయి. ఈ సందర్భములో గతంలో సుప్రీంకోర్ట్ ప్రధానన్యాయమూర్తిగా పనిచేసిన దీపక్ మిశ్రా అన్నమాటలు జ్ఞాపకం చేసుకోవాలి.' ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే దక్కేది గుమస్తా కొలువేనని,దానితో తమ బతుకులు బాగుపడవన్న భావన ప్రజల్లో తిష్టవేసిందని అన్నారు. సరైన అజమాయిషీ కొరవడి ప్రతిభావంతులు గుమస్తాలుగా మిగిలిపోతున్నారని రెండు తెలుగు రాష్ట్రాలను సుప్రీం కోర్టు గతంలో గట్టిగా మందలించింది.అయినా విద్యా ప్రమాణాల్లో గుణాత్మక మార్పుల్లో అడుగు ముందుకు పడటంలేదు.మరోవైపు పాఠశాలల్లో మౌలికవసతులు లేకపోవడం, ఉపాధ్యాయుల కొరత తదితర అంశాల నెపంతో అసలు సమస్య దాటవేసే ధోరణి సాగిపోతున్నది.అయినా తాజా నివేదికలో ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని తేలింది.




ఈ సర్వే దేశవ్యాప్తంగా 354,944 గృహాలను,15,998 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక పాఠశాలలు 9,177కాగా, 6,821 ప్రాథమికోన్నత పాఠశాలల్లోని 546,527 మంది 3 నుంచి 16 వయస్సుఉన్న విద్యార్థులను పరిశీలించింది. దీనిననుసరించి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లోనూ ఉమ్మడిగా పఠనశక్తి తగ్గిపోతోంది. 2వ తరగతి పుస్తకాలు చదివే అయిదోతరగతి ప్రభుత్వపాఠశాలల విద్యార్థుల సంఖ్య 2008లో 53.1% ఉండగా 2018లో 44.2%కి తగ్గిపోయింది. ఇదే సమయంలో ప్రైవేటు విద్యార్థుల సంఖ్య 67.9% నుంచి 65.1%కి పడిపోయింది. 2007లో 6నుంచి 14 సంవత్సరాలు విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ 95% ఉంటే, మొట్ట మొదటిసారిగా అది 98%గా ఉండటం అనేది 2018లో జరిగింది.2008లో పాఠశాలల్లో నమోదు కాని బాలికల 20శాతంగా ఉంటే 2018లో అది 13.5 శాతానికి తగ్గింది.2008సంవత్సరంతో పోలిస్తే అయిదోతరగతి విద్యార్థుల్లో 53శాతం రెండవ తరగతి పుస్తకం చదవగలిగే స్థితిలోఉంటే నేడు ఆ సంఖ్య 44.2 శాతానికి పడిపోయింది. ఎనిమిదో తరగతిలో చదివేసామర్థ్యం ఉన్న వారిసంఖ్య 76.1శాతంనుంచి 69.5 శాతానికి పడిపోయింది.

2007తో పోలిస్తే బడిలో చేరనిపిల్లల సంఖ్య మూడు శాతానికి తగ్గింది. కానీ విద్యాప్రమాణాల్లో 2.8శాతానికి పడిపోవడం దిగ్భ్రాంతికరం.మెరుగైన విద్యాప్రమాణాలకు ఉపాధ్యాయుల నియామకమే కీలకం.కానీ దేశవ్యాప్తంగా ఉన్న 13లక్షల పాఠశాలల్లో 10.3లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.అంటే లోపం ఎక్కడ ఉన్నదో మనకు తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో గత 5సంవత్సరాల కాలంలో 8,325 ఉపాధ్యాయుల పోస్టులు మాత్రమే భర్తీ చేయడం మన అర్థం చేసుకోవాలి.దేశవ్యాప్తంగా లక్షవరకూ ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలల్లో అయిదుతరగతులూ ఒకే ఉపాధ్యాయుడు అన్ని సబ్జెక్టులు బోధించాలి. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత,వారివని విధానంవలన పల్లెలనుంచి పట్టణాల వరకూ ప్రాథమిక స్థాయిలో పిల్లల చదువులకోసం తల్లిదండ్రులు ప్రైవేటు బాట పడుతున్నారు.కానీ ప్రస్తుత అసర్ అధ్యయనం ప్రకారం విద్యాప్రమాణాల విషయంలో ప్రైవేట్ పాఠశాలల్లోకంటే ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు చదువులో మెరుగైన స్థితిలో ఉండటం గమనార్హం.

ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇలాంటి పరిస్థితి ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు అన్న తేడా లేకుండా పిల్లలందరిలో ఒకటే ధోరణి కనిపిస్తోంది. తాజా సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్ పాఠశాలల్లో మౌలికవసతుల పరిస్థితి కొంత మెరుగుపడింది.నివేదికలో విద్యార్థుల స్థాయి ఎలా ఉందో చెప్తూ దానికి గల కారణాలను పేర్కొంది. సర్వే 'బియాండ్ బేసిక్స్' పేరుతో నిర్వహించారు.రీడింగ్, అర్థమెటిక్ రీజనింగ్ మరియు బోనస్ టూల్స్ ను పరీక్షించడానికి ఎన్నుకొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో చదవడం అనే అంశంలో 5-16 సంవత్సరాల విద్యార్థులు 5,395 మందిని, అర్థమెటిక్ అంశంలో 5- 16 సంవత్సరాల విద్యార్థులు 5,381 మందిని, బోనస్ టూల్స్ పరీక్షా అంశంలో 14-16 సంవత్సరాల విద్యార్థులు837 మందిని పరీక్షించారు. మరుగుదొడ్లు, తాగునీరు, కంప్యూటర్, విద్యుత్తు

సౌకర్యం లాంటి వాటి కల్పనలో గతం కంటే పరిస్థితి మెరుగ్గా ఉంది. 13 జిల్లాలోని 390గ్రామాలు,7794 కుటుంబాలు, 3నుంచి 16 సంవత్సరాల వయసున్న 7,579మంది విద్యార్థులపై సర్వే నిర్వహించబడినది.

డ్రాపవుట్స్ మారుతున్న విద్యార్థుల్లో 14 మధ్య వయస్సు బాలికల్లో 2.9% మంది పాఠశాలలకు వెళ్లడం లేదు. 15-16 ఏళ్ల మధ్య బాలికల్లో 9.7% మంది పరిస్థితీ అదే విధంగా ఉంది. మూడో తరగతి చదువుతున్న పిల్లల్లో 22.4% మంది మాత్రమే రెండోతరగతి పుస్తకాలు చదవగలుగుతున్నారు. ఇది జాతీయ సగటు 27.2% కంటే తక్కువగా ఉంది. మూడో తరగతి పిల్లల్లో తీసివేతలు చేయగలుగుతున్న విద్యార్థులు 38.4% మంది. ఇది జాతీయ సగటు 28.1% కంటే ఎక్కువగా ఉంది . అయిదోతరగతి చదువుతున్న పిల్లల్లో రెండోతరగతి పుస్తకాలు చదవగలిగినవారు 59.7% మంది. భాగహారాలు చేయగలిగి విద్యార్థులు 39.3% మంది 8వ తరగతి పిల్లల్లో 78.2% మందికి రెండో తరగతి పుస్తకాలు చదివగలిగితే, 47.6% మంది భాగహారాలు చేయగలుగుతున్నారు. ఈ విషయాల్లో ఆంధ్రప్రదేశ్ పిల్లలు జాతీయ సగటు కంటే కొంత పై స్థాయిలోనే ఉన్నారు. విద్యార్థులు-అధ్యాపకుల నిష్పత్తి రాష్ట్రంలో 2010లో 60% ఉండగా 2018 నాటికి 61.5%కి పెరిగింది. తరగతి-టీచర్ నిష్పత్తి ఇదే సమయంలో 53.9 నుంచి 70%కి చేరింది. ఆఫీసు/స్టోర్‌లాంటి సౌకర్యాలున్న పాఠశాలల 57% నుంచి 58.6%కి చేరింది. క్రీడా మైదానాలున్న పాఠశాలల 61.2% నుంచి 61.9%కి పెరిగింది. ప్రహరీలున్న పాఠశాలల సంఖ్య 47.2 నుంచి 55.1%కి చేరింది. ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాలల్లో క్రీడా సౌకర్యాలు కూడా బాగానే ఉన్నట్లు తేలింది.

మధ్యాహ్నభోజనం వండటానికి వంటశాలలున్న పాఠశాలల సంఖ్య 64.2% నుంచి 72.9%కి పెరిగింది. మరుగుదొడ్లున్న బడుల సంఖ్య 38.6% నుంచి 86.4%కి చేరింది. ఇందులో బాలికల మరుగుదొడ్లున్న పాఠశాలల సంఖ్య 25.4% నుంచి 81.1%కి పెరిగింది. 60, ఆలోపు పిల్లలున్న పాఠశాలల సంఖ్య 2010-2018 మధ్యకాలంలో 31.5% నుంచి 38.6% కి చేరింది.

గ్రంథాలయం, పుస్తకాలు అందుబాటులో ఉన్న స్కూళ్ల సంఖ్య 92% నుంచి 91%కి తగ్గింది. గ్రంథాలయాలను ఉపయోగించుకుంటున్న విద్యార్థుల సంఖ్య 2010లో 77.6% ఉండగా 2018నాటికి 54.8%కి తగ్గింది కంప్యూటర్లు అందుబాటులో ఉన్న పిల్లల సంఖ్య 2010లో 9.3% ఉండగా, 2018 నాటికి 22.6%కి చేరింది. సర్వేకి వెళ్లినరోజు కంప్యూటర్లు ఉపయోగిస్తూ కనిపించిన పిల్లల సంఖ్య 2014లో 5.6% ఉండగా 2018లో 6.6%మేర ఉంది. సర్వేనాడు మధ్యాహ్నభోజనం సరఫరా చేస్తూ కనిపించిన పాఠశాలల సంఖ్య 2010లో 99.7% ఉండగా, 2018లో 96%కి పరిమితమైంది. 6-14 మధ్య వయస్సున్న పిల్లల హాజరుశాతం ఆంధ్రప్రదేశ్‌లో 80-84% మధ్య ఉంది. ఈ అంశంలో ఆంధ్రప్రదేశ్ రెండోదశ రాష్ట్రాల జాబితాలో నిలబడింది.

అందరికీ మంచి ప్రమాణాలతో కూడిన విద్య అందించాలంటే అందరికీ కామన్ స్కూల్ విధానం అవసరమని కొఠారి కమీషన్ ఏనాడో సూచించింది. కామన్ స్కూల్ విధానంతోనే విద్యా ప్రమాణాల్లో విప్లవాత్మక మార్పులకు అవకాశముంటుందని విద్యావేత్తలు ఎప్పట్నుంచో చెబుతూనే ఉన్నారు. ఈ సందర్భములోనే అలహాబాద్ హైకోర్టు చెప్పిన అంశాలు గమనించదగ్గవి. ప్రభుత్వ ఖజానా నుంచి ఆర్థిక ప్రయోజనాలు పొందే ప్రతి ఒక్కరూ అధికారులైనా, ప్రజాప్రతినిధులైనా తమ పిల్లల్ని తప్పనిసరిగా ప్రభుత్వ బడిలోనే చేర్పించాలి. అలా కాకపోతే వారు ప్రవేటు పాఠశాలలకు ఫీజుల రూపంలో ఎంత మొత్తం చెల్లిస్తారు,అంతే మొత్తాన్ని ప్రభుత్వానికి జమచేయాలి. ఆ మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన పిల్లల మౌలికఅవసరాల కల్పనకు ఖర్చుచేయాలని సూచించడం గమనించదగ్గది. విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన ఎనిమిదేళ్ల తర్వాత కూడా బోధరా సిబ్బంది ప్రామాణిక అర్హతలు,శిక్షణలేని వారే అంటే విద్యా ప్రమాణాలు దెబ్బతినడానికి ప్రధానలోపం మొత్తం ప్రభుత్వ ధోరణిలోనే ఉందని అర్థమవుతుంది. తాజా ఆసర్ రిపోర్ట్-2018ను చూసిన తర్వాతైనా సమాజంలో చలనం రావాలి. విద్యాప్రమాణాలు ఉన్నతంగా ఉన్నపుడే ఆ దేశాలు సృజనాత్మక మానవ వనరుల నిర్మాణంలో ధీమాగా పురోగమిస్తాయి. అట్టడుగునుంచి పైదాకా విద్యావ్యవస్థను పరిపుష్టీకరించి, విద్యకు కొఠారి కమీషన్ సూచించి బడ్జెట్ కేటాయింపులు చేసి, నాణ్యమైన బోధన సిబ్బందిని కొలువు తీర్చాలి. మెరుగైన విద్యాప్రమాణాల కోసం దేశవ్యాప్తంగా ఒక ఉద్యమంగానే ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలి. అలా జరిగిననాడే భారత్ మానవాభివృద్ధి సూచీల్లో ముందుకు వెళుతుంది. పురోగామి దేశాలతో పోటీ పడగలుగుతుంది. ☯

# SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాస పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్ మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**

### సిపిఎస్ ఉద్యోగులకు ప్రభుత్వ వాటా చెల్లించాలి

సిఎఫ్ఎంఎస్ పథకం ద్వారా జీతాలు చెల్లించడం మొదలైనప్పటి నుండి కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వ వాటా 10% NSDLకు జమ చేయాలని ఆర్థికశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి గారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయులకు రికవరీ చేస్తున్నా పిఎఫ్ మొత్తాలు ఏపిజిఎల్ఐ చందాలు వారి వారి వ్యక్తిగత అకౌంట్స్‌కి జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరడమైనది. సిఎఫ్ఎంఎస్ మరియు డిటిఏ అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చి సమస్యలు పరిష్కరిస్తామని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి తెలిపారు.

### జిఓ 132 రద్దు చేయాలి

ITDA పరిధిలోని ప్రధానోపాధ్యాయుల డిడిఓ అధికారాలు తొలగించి ATWలకు అధికారం ఇస్తూ వచ్చిన జిఓ 132 రద్దు చేయాలని ప్రధానోపాధ్యాయులకు జీతాలు డ్రా చేసే అధికారాలు కొనసాగించాలని, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌కి, డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

గిరిజన సంక్షేమ శాఖ మరియు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శులతో ప్రాతినిధ్యం చేయడంతో తగిన ఉత్తర్వులు వెలువడ్డాయి.

### కేడర్ స్ట్రెంత్ సమస్యలు పరిష్కరించాలి

ఉపాధ్యాయుల కేడర్ స్ట్రెంత్ సిఎఫ్ఎంఎస్‌లో అప్‌డేట్ చేయడంలో అనేక సమస్యలు ఏర్పడ్డాయి. ఫలితంగా జీతాలు నిలిచిపోయాయి.

కేడర్ స్ట్రెంత్‌తో నిమిత్తం లేకుండా గత నెల వలెనే జీతాలు ఇవ్వాలని, కేడర్ స్ట్రెంత్‌లో లోపాలు సవరించే ఎడిట్ ఆప్షన్ స్థానిక ఎస్‌టిఓ / డిడిఓలకు ఇవ్వాలని ఆర్థికశాఖ కార్యదర్శి పీయుష్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

### మున్సిపల్ టీచర్లకు ప్రమోషన్స్ ఇవ్వాలి

మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఉపాధ్యాయుల అన్ని కేడర్లకు ప్రమోషన్స్ ఇచ్చేందుకు తగిన షెడ్యూలు ప్రకటించాలని, ఇప్పటికే ఆర్‌డిలు తయారుచేసిన సీనియార్టీ లిస్టులపై ఉన్న అభ్యంతరాలను పరిష్కరించి ప్రమోషన్స్ షెడ్యూలు ప్రకటించాలని కోరుతూ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి కరికాలవలవన్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది. అందుకు తగిన చర్యలు చేపడతామని ముఖ్యకార్యదర్శి తెలిపారు.



పి.బాబురెడ్డి

### ఉన్నత పాఠశాలల్లోని ఎస్‌జిటి పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలి

మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో ఉన్న ఎస్‌జిటి పోస్టులను స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి కరికాలవలవన్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

**అడ్‌హాక్ రూల్స్‌తో ప్రమోషన్స్ ఇవ్వాలి**, ఉమ్మడి సర్వీస్ రూల్స్‌పై స్టాటిస్కో ఉన్న కారణంగా గవర్నమెంట్ ప్లీడర్ (జిపి) సలహాతో అడ్‌హాక్ రూల్స్ రూపొందించి అన్ని కేడర్లకు ప్రమోషన్స్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్‌కు ప్రాతినిధ్యం చేయడమైనది.

జిపి సలహామేరకే అడ్‌హాక్ రూల్స్ తయారు చేస్తామని త్వరలో ప్రమోషన్స్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

(పత్రిక ముద్రించేనాటికి మార్పులు రావచ్చు)

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com** కి పంపవచ్చు.

- సంపాదకవర్గం

# మహా పాదయాత్ర పోస్టర్‌లు ఆవిష్కరణలు

**శ్రీకాకుళం జిల్లా**

### సిపిఎస్ రద్దుకోసం ఫిబ్రవరి 3,4,5 తేదీలలో పాదయాత్రలు



సిపిఎస్ రద్దుకోసం ఫిబ్రవరి 3,4,5 తేదీలలో ఏలూరు నుండి విజయవాడ వరకు, గుంటూరు నుండి విజయవాడ వరకు యుటియఫ్ ఆధ్వర్యంలో జరుగనున్న సిపిఎస్ ఉపాధ్యాయుల, ఉద్యోగుల పాదయాత్రను విజయవంతం చేయాలని, ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న జరుగు 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పిలుపునిచ్చారు.

యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జనవరి 31న యుటియఫ్ సిపిఎస్ జిల్లా కన్వీనర్ యండ ఉమాశంకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, సిపిఎస్ జిల్లా కో-కన్వీనర్ ఎన్.రత్నకుమార్, నాయకులు జె.చిన్నారావు, పి.శ్యామలరావు, వై.ఎస్.అర్జున్, విశ్వనాథం తదితరులు ప్రసంగించారు. సమావేశంలో డి.అప్పలసూరి, ఎల్.పెంటరాజు, పి.పోలినాయుడు, సిహెచ్.శ్రీనివాసరావు, పి.అచ్చుతరావు, డి.రాము, పి.అప్పలనాయుడు, పి.రాజేంద్రనాయుడు, ఎ.మురళీమోహన్, శోభారాణిలు పాల్గొన్నారు. సమావేశంలో పాదయాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలి - యుటియఫ్



ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయుటకు విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 3,4,5 తేదీల్లో గుంటూరు, ఏలూరు నుండి రెండు పాద యాత్రలు ప్రారంభించి 5వ తేదీకి విజయవాడకి చేరుకుంటాయని, ఏలూరు నుండి ప్రారంభమయ్యే పాదయాత్రలు కృష్ణ, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు పాల్గొంటాయని జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభిరామయ్య, పి.సీతారామరాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లాకార్యదర్శులు సి.హెచ్.పట్టాభి రామయ్య, పి.సీతారామరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.ఐ. విజయ కుమార్,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు, భీమవరం రూరల్ అధ్యక్షుడు జి. అబ్రహాము, ప్రధానకార్యదర్శి కె.శ్రీరామకృష్ణప్రసాద్, భీమవరం టౌన్ అధ్యక్షుడు ఎం.ప్రసాదరాజు, మరియు పి.వి.ఆర్.ఎస్.ఎస్.సూర్యనారాయణ, కె.గణేష్ బాబు, మల్లుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

### మహా పాదయాత్రను జయప్రదం చేయండి



**గుడ్లవల్లేరు :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3,4,5 తేదీల లో మహా పాదయాత్రను జయప్రదం చేయాలని గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయం ముందు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మండల విద్యాశాఖాధికారి భవరి శంకర్‌నాథ్, సూపరిండెంట్ పి.మధుసూధన రావు, ఆర్.ఐ. ఎం.సురేంద్ర మరియు యుటియఫ్ నాయకుల సమక్షంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.యల్.శ్రీనాధ్ మాట్లాడుతూ మండలంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున మహా పాదయాత్రలో పాల్గొనవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి కె.రత్నం, యుటియఫ్ నాయకులు ఎం.మాధవరావు, బి.శ్రీనివాస్, ఎం.శివశ్రీ, కె.కృష్ణ కిషోర్, రహమాన్, నాయకులు ఇన్‌సానుల్లా తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### మహాపాదయాత్రను జయప్రదం చేయాలి



**తెనాలి :** సిపిఎస్ రద్దు కోరుతూ యుటియఫ్ నిర్వహిస్తున్న మహాపాదయాత్రలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ

వంతం చేయాలని జిల్లా కార్యదర్శి గయాసుద్దౌలా కోరారు. తెనాలి ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు కె.కేదార్‌నాధ్, కె.శ్రీధర్, వీరాంజనేయులు, రవి, అహ్మద్‌హుస్సేన్, పుష్పరాజు, ఏసుబాబు, విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

**మహాపాదయాత్రను విజయవంతం చేయండి**



**మాచర్ల :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావు ఆత్మీయ సమావేశం ఫిబ్రవరి 1న మాచర్లలో జరిగింది. ఈ సమావేశానికి మాచర్ల శాఖ అధ్యక్షుడు పల్లా రామారావు అధ్యక్షత వహించారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల సమస్యలపై ప్రభుత్వానికి మన వాణి విన్పించాలంటే రాజకీయేతర వ్యక్తులు మాత్రమే పోరాడుతారనీ, ఈ బాధ్యతను పిడిఎఫ్ తీసుకుంటుందనీ, ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. ఎన్‌జిఓ అసోసియేషన్ అధ్యక్షుడు సూరి, జిల్లా కార్యదర్శి ఎస్.వి.ఎస్. నాగరాజు, సిఐటియు నాయకులు బండ్ల మహేష్, ఆయుషా సుల్తానా పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణలో యుటియఫ్ రాష్ట్ర నాయకులు ఎం. హనుమంతరావు, పి.ప్రేమ్‌కుమార్, యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ గౌస్, మాచర్ల, దుర్గి, వెల్దుర్తి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎ. నాసర్‌రెడ్డి, ఎ.శ్రీనివాసరావు, కె.కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు ఎం.గోవిందు, షేక్ గాలిబ్‌సాహెబ్, వి.జె.ఫ్రాంక్లిన్, జె.వి.కె.ఎస్. ప్రసాదు, పి.పట్టాభిరామారావు, ఆలీముస్తాఫా, జి.కిరీటిరెడ్డి, ఉదయలక్ష్మి, శైలజ, ఆర్.సాల్మన్‌రాజు, పోలా మల్లికార్జునరావు, రామకృష్ణ, జీవన్‌బాబు, యెనుముల ఏడుకొండలు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చలమయ్య, ఎంఇఓలు వేముల నాగయ్య, అల్లి సురేష్, శెట్టిపల్లి గోపాలరావు, వివిధ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘ నాయకులు లక్ష్మణరావు అభ్యర్థిత్వానికి మద్ధతు తెలిపారు.

## కడప జిల్లా

**సిపిఎస్ జిఓలు రద్దుచేసి ఓపిఎస్ పునరుద్దరించాలి**



2004 సం॥ తర్వాత ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులుగా నియమింపబడిన వారికి 653,654,655 జిఓలను వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక డిసిఇబి సమావేశం మందిరంలో సిపిఎస్ రద్దుకై జరిగే మహా పాదయాత్ర సన్నాహాక సమావేశంను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ రాకమునుపే కమిటీలతో సంబంధం లేకుండా సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్ పునరుద్దరించాలని ఆ దిశగా ప్రభుత్వం ముందుకు అడుగులు వేయకపోతే 3,4,5 తేదీలలో జరిగే మహా పాదయాత్ర ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయుల సత్తా ఏమిటో నిరూపిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహేష్‌బాబు మాట్లాడుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3 నుంచి గుంటూరు నుండి విజయవాడకు జరిగే మహాపాదయాత్రకు జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి.సుబ్బరాజు, ఎస్.జాబీర్, సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.మహేష్‌బాబు, నాగభూషణం, సిపిఎస్ ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ టి.మురళీ, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు మస్తానయ్య, సి.వి.రమణ, దావుద్దీన్, నాయకులు బాబు, సుజిత్, నాగేశ్వరరావు, దేవదాసు, ఎన్‌జిఓ నాయకులు మొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

**మహాపాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ**



**ప్యాపిలి :** యుటియఫ్ ఆధ్వర్యంలో సి పి యస్ రద్దుకు ఫిబ్రవరి 3,4,5 తేదీలలో నిర్వహిస్తున్న మహా పాదయాత్ర కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో యుటియఫ్ కార్యకర్తలు హాజరు కావాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శులు అబ్దుల్ లతీఫ్,శాంతి ప్రియ పిలుపునిచ్చారు. యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో సి పి యస్ మహా పాదయాత్ర కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరణ చేసారు.

యుటియఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3,4,5 తేదీలలో నిర్వహిస్తున్న పాదయాత్రలు రాష్ట్ర వ్యాప్తంగా 2 ప్రాంతాలలో ప్రారంభం అవుతాయని తెలిపారు.కోస్తాంధ్ర ప్రాంత కార్యకర్తలు ఏలూరు నుండి ప్రారంభం అయ్యే పాదయాత్రలో పాల్గొని 6 తేదీకి విజయవాడకు చేరుకుంటారు. అదే విధంగా రాయలసీమ జిల్లాల యొక్క కార్యకర్తలు గుంటూర్ నుండి ప్రారంభం అయ్యే పాదయాత్రలో పాల్గొని 6 వ తేదిన విజయవాడ చేరుకుంటారు.

కార్యక్రమంలో యుటియఫ్ ప్యాపిలి మండల అధ్యక్షులు రఘు

నాయక్,ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి,సహాధ్యక్షులు చిన్నప రెడ్డి,ఆర్థిక కార్యదర్శి మోహన్,యుటియఫ్ మండల సీనియర్ నాయకులు విశాలాక్షి,శ్రీధర్ రాజు,నెల్లూరప్ప,యమునా వతి,శాంతి కుమార్,మల్లేశ్వరమ్మ,నిసార్,ఆంజనేయ ప్రసాద్,సుధా పరిమళ,లక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

**మహా పాదయాత్ర విజయవంతం చేయండి**

స్థానిక ఉపాధ్యాయ భవనంనందు మహాపాదయాత్ర పోస్టర్లు విడుదల చేయడమైనది. ఫిబ్రవరి 3,4,5 తేదీలలో గుంటూరు నుండి విజయవాడ వరకు మహాపాదయాత్ర జరుగుతుందని, ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేయాలని యుటియఫ్ డిమాండ్ చేసింది. పాదయాత్ర పోస్టర్‌ను విడుదల తర్వాత సిపిఎస్ మహా పాదయాత్రకు సన్నాహకంగా "క్రొవ్వొత్తుల ర్యాలీ" జరిగింది.

ఈ క్రొవ్వొత్తుల ర్యాలీనుద్దేశించి రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని అనేక పోరాటాలు చేసామన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు, కోశాధికారి సాయినాథ్ బాబులు, సహాధ్యక్షురాలు సరళ, జిల్లా కార్యదర్శులు రఘురామయ్య, నాగేంద్ర, ప్రమీల, రఘు రామయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటేశ్వరప్ప, దేవేంద్రమ్మ, ఆడిట్ కమిటీ కన్వీనర్ అనిల్‌కుమార్, నాయకులు ఓబులేసు, నాయుడు, చంద్రారెడ్డి, ఖాన్, లింగమయ్య, శ్రీనివాసులు, విక్టర్, గోపాల్ తదితర నాయకుల ఆధ్వర్యంలో 50మంది వరకు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

**సిపిఎస్ రద్దు కోసం ర్యాలీలు**

**హిందూపురం:** మహా పాదయాత్రకు సంఘీభావంగా అనంతపురం జిల్లాలో వివిధ ప్రాంతాలలో క్యాండిల్ ర్యాలీలు, వినతిపత్రాలు, నిరసన కార్యక్రమాలు జరిగాయి. హిందుపురంనందు జిల్లా కార్యదర్శి అశ్వతప్ప ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు కోరుతూ జరిగిన క్యాండిల్ ర్యాలీలో మోహన్‌కుమార్, బాబు, గంగిరెడ్డి, ప్రభాకర్, సీతాలక్ష్మీ పాల్గొన్నారు.

పరిగి మండలంలో రాష్ట్ర కౌన్సిలర్ ఓబులేసు, నాయకులు సుల్తాన్, మహంతేశ్వర్, హాఫీజ్, జయేంద్ర, శంకరప్పలు పాల్గొన్నారు. మడకర పట్టణంలో జిల్లా కార్యదర్శులు మాలింగప్ప, నరసింహప్ప అధ్యక్షులు, భూతన్న, ప్రధానకార్యదర్శి జోగప్ప, ఈశ్వరప్ప, మూడ్ల గిరియప్ప, రంగయ్య, నరసింహమూర్తి, లింగప్పలు పాల్గొన్నారు. ఉరవకొండ పట్టణంలో జిల్లా అధ్యక్షులు యం.సుధాకర్, జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి, శేఖర్, నాగరాజు, అశోక్, శేఖర్, శ్రీధర్, రఘుల ఆధ్వర్యంలో పాల్గొన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వర్య్య, నాయకులు రాజేంద్ర, శ్రీరామరెడ్డి, నాగరాజు, తిమ్మప్ప, చిక్కప్ప, శెట్టూరు, మండల నాయకులు అబ్దుల్లా, మంజునాథ్, రవి, తిప్పేస్వామి, బ్రహ్మ సముద్రం నుండి రాజన్న, మారుతీ, సాయిరాం, రఘుల ఆధ్వర్యంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కమిటీ రిపోర్టును అమలు చేయాలి



మోడల్ స్కూల్స్ పై ఎమ్మెల్సీల కమిటీ రిపోర్టును అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్.బోసుబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కందుకూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యం.హరికృష్ణ అధ్యక్షతన 5వ జిల్లా కౌన్సిల్ జనవరి 6న జరిగింది.ముఖ్య అతిధిగా విచ్చేసిన బోసుబాబు మాట్లాడుతూ మోడల్ స్కూల్స్ ని రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని 010 పద్దు ద్వారా జీతాలను చెల్లించాలని,సర్వీస్ రూల్స్ విడుదలచేసి ప్రమోషన్లు చేపట్టాలని లేదంటే రాబోయే రోజుల్లో పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

యు.టి.యఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి మాట్లాడుతూ ఎ.పి.యం.యస్.టి.యఫ్ చేసే ప్రతి పోరాటానికి యు.టి.యఫ్ మద్దత్తునిస్తుందని తెలిపారు. ఎ.పి. యం.యస్.టి.యఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.నరసింహా రావు మాట్లాడుతూ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని,పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,హిందీ పీజీటీ పోస్టు కేటాయించాలని, తెలుగు టీజీటీ పోస్టును అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. యు.టి.యఫ్ జిల్లా కార్యదర్శి సాంబశివరావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యా యులంతా ఐక్యంగా పోరాడాలని, మధ్యంతర భృతిని వెంటనే ప్రకటిం చాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా నూతనకమిటీ ఎన్నిక జరిగింది.


## ఐక్యఉపాధ్యాయ ప్రకటనల రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - | ` 30,000/- |
| 2వ కవర్ పేజీ (కలర్) | - | ` 20,000/- |
| 3వ కవర్ పేజీ (కలర్) | - | ` 20,000/- |
| లోపలి పేజి (బ్లాక్ & వైట్) ఆప్షనల్ | - | ` 11,000/- |

## ఐక్యఉపాధ్యాయ చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | - | ` 150/- |
| అర్ధ దశాబ్ది చందా | - | ` 650/- |
| దశాబ్ది చందా | - | ` 1250/- |

# సదస్సులు - సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

### సిపిఎస్ రద్దుకై ఫిబ్రవరి 3 నుండి పాదయాత్రలు

శ్రీకాకుళం పట్టణంలోని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో యుటియఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షతన జనవరి 27న జరిగింది.

జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. ఆర్థిక నివేదికను జిల్లా ఆడిట్ కన్వీనర్ జి.మాధవ రావు, ఆడిట్ విషయాలను రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిశోర్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ నివేదికను జిల్లా గౌరవాధ్యక్షులు ఆరిక భాస్కరరావు, సంతా తీర్మానాన్ని జిల్లా సహాధ్యక్షులు బాబూరావు, మహిళా నివేదికను జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి ప్రవేశపెట్టారు.

సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ మతోన్మాదం, సరళీకరణ విధానాలపై పోరాడాలన్నారు. సిపిఎస్ రద్దుకై ఫిబ్రవరి 3వ తేదీన రెండు ప్రాంతాల నుండి యుటియఫ్ ఆధ్వర్యంలో పాదయాత్ర జరుగుతుందని, జనవరి 29న గిరిజన సంక్షేమ టీచర్ల సమస్యల పరిష్కారం కోరుతూ విజయవాడలో ధర్నా జనవరి 30న ధర్నా, సర్వీస్ రూల్స్ తదితర సమస్యల పరిష్కారం కోరుతూ డైరెక్టరేట్ ముట్టడి, జనవరి 31న మోడల్ స్కూల్స్ టీచర్ల డైరెక్టరేట్ ముట్టడిని పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పొందూరు అప్పారావు, రెడ్డి మోహనరావులు ప్రసంగిస్తూ సిపిఎస్ రద్దు కోసం యుటియఫ్ రాష్ట్ర వ్యాప్త పాదయాత్రలు, ఛలో అసెంబ్లీ కార్యక్రమాలకు మద్ధతుగా జిల్లాలో పాదయాత్రలు మోటార్ సైకిల్ ర్యాలీలు, క్యాండిల్ ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, పి.ధర్మారావు, దండు ప్రకాశరావులు, యుటియఫ్ జిల్లా ఆఫీసు బేరర్లు, జి.శారద, బల్ల చిట్టిబాబు, కె.వి. శ్రీరామమూర్తి, లక్కోజి శ్రీనివాసరావు, జి.సురేష్, ఎం.పైడి రాజు, పి.వాసు, జి.శ్రీరంగ నాయకులు, బి.రవికుమార్, కె.కృష్ణా రావు, జె.చినబాబు, కోరాడ వైకుంఠరావు తదితరులు చర్చలలో పాల్గొన్నారు.

### కర్తవ్యాలను నిర్దేశించుకున్న జిల్లా కార్యవర్గ సమావేశం

విజయనగరం జిల్లా కార్యవర్గ సమావేశం జనవరి 20న జిల్లా అధ్యక్షులు రమేష్ పట్నాయక్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న మహిళా రాష్ట్ర కన్వీనర్ కె.విజయగౌరి, రాష్ట్ర కార్యదర్శి డి. రాము, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.శేషగిరిలు మాట్లాడుతూ అడ్‌హాక్ సర్వీసు రూల్స్‌తో పదోన్నతులు జరపాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దుకోసం ఫిబ్రవరిలో జరుగు పోరాట కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.మురళీమోహన్ కార్యకలాపాల నివేదికను, భవిష్యత్ కర్తవ్యాలను ప్రతిపాదించారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి ఛలో విజయవాడను జయప్రదం చేయాలని, ఐక్యఉపాధ్యాయ పత్రిక క్యాంపెయిన్ లక్ష్యాన్ని చేరుకోవాలని, కర్తవ్యాలను అమలు చేయాలని కోరారు.

సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, సహాధ్యక్షులు పి.మధు, జి.పార్వతి, కోశాధికారి జె.ఆర్.ఈశ్వర రావు, జిల్లా కార్యదర్శులు వి.ప్రసన్నకుమార్, కె. భాస్కరరావు, కృపానందం, పి.లక్ష్మణ, సిహెచ్.భాస్కరరావు, బి.విజయ్‌కుమార్, భూపతి, ప్రసాద్, రాజామణి, కుసుమన్న, త్రినాధ, ఆడిట్ కమిటీ కన్వీనర్ వై.స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు, ఉద్యోగుల జీతాలు చెల్లించాలని యుటియఫ్ ధర్నా

నవంబర్, డిసెంబర్ నెలల జీతాలు వెంటనే చెల్లించాలని జిఓ 132 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ శ్రీకాకుళం డిటిఓ కార్యాలయం వద్ద ధర్నా చేయడమైనది. ధర్నా శిబిరాన్ని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి పండగరోజుల్లో జీతాలు చెల్లించకుండా ట్రెజరీ అధికారులు అనవసర కొర్రీలు వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, జీతాలు వెంటనే చెల్లించకపోతే ప్రత్యక్ష పోరాటాలు చేస్తామని చెప్పారు.

ప్రధానో పాధ్యాయులను డిడిఓలుగా కొనసాగించాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొందూరు అప్పారావు, రెడ్డి మోహనరావు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిషోర్ కుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.భాస్కరరావు, జిల్లా ట్రెజరర్ బి.శ్రీరామమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, జిల్లా కార్యదర్శులు కె.కృష్ణా రావు, వై.ఉమాశంకర్, గిరిజన సంక్షేమ పాఠశాలల జిల్లా సహాధ్యక్షులు లండ బాబురావు, ఎం.సునీత, యుటియఫ్ నాయకులు డి.శ్రీనివాస రావు, గొర్లె వాసుదేవరావు, రత్నకుమారి, సుందరరావు, గాసయ్య, జె.మోహనరావు, కె.భవానీ, ప్రసాద్, కవిత, కోటేశ్వరరావు, బారికయ్య, సత్యన్నాయుడు, బి.వి.రమణమూర్తి, కళావతి, పెద్దోడు, కె.కేశవ తదితరులు 120మంది పాల్గొన్నారు. ట్రెజరీ డిడి నిర్మలకి యుటియఫ్ విజ్ఞాపనను అందించారు.

## తూర్పుగోదావరి జిల్లా

### బదిలీ నిబంధనలపై అవగాహన సదస్సు

**రామచంద్రపురం :** జనవరి 17వ తేదీన మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీ నిబంధనలపై అవగాహన సదస్సు యుటియఫ్ రామచంద్రపురం పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు డి.ఏడుకొండలు, రామ చంద్రపురం పట్టణ శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సిహెచ్.వి.వి.యస్.ఎన్.మూర్తి, డి.వీరేంద్రబాబు తదితరులు నిర్వహించారు.

## గుంటూరు జిల్లా

### జిల్లాస్థాయి ఒక రోజు ఉద్యమ తరగతులు



యుటియఫ్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో మండల శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జిల్లా ఆఫీస్ బేరర్స్‌కు ఒకరోజు ఉద్యమ తరగతులు జనవరి 18న జరిగింది. ఈ ఉద్యమ తరగుతుల్లో ప్రజాశక్తి మాజీ సంపాదకులు వి.శ్రీనివాసరావు "ప్రపంచీకరణ ఉద్యోగులు - ఉపాధ్యాయులపై ప్రభావం" అనే అంశాన్ని బోధించారు. సరళీకృత ఆర్థిక విధానాల అమలు చేయడం వలన సామాజికంగా వచ్చిన మార్పులు, అవి ఉద్యోగులు, ఉపాధ్యాయులపై పడిన విధానాన్ని, ఉపాధ్యాయులుగా మనం చేయవలసిన కర్తవ్యాన్ని బోధించారు.

ఆడిట్ నియమాలు అంశంను రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.కుమార్‌రాజా బోధించారు. మండల స్థాయిలో ఎకౌంట్స్ రాయడం, దానికోసం డే బుక్, లెక్చర్ ఉపయోగించడం, ఓచర్లు రాయడం గురించి వివరించారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి 'యుటియఫ్ పని పద్ధతులు' బోధించారు. మండల, జిల్లా స్థాయిలో సంఘం కోసం అందరూ పని చేస్తున్నా యుటియఫ్ పద్ధతుల్లో పనిచేయడం అవసరమని, యుటియఫ్ నిబంధనావళిలో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని వ్యక్తిగత పోకడలు, ఇతరత్రా వ్యవహారాలు సంఘ కట్టుబాట్లకు నష్టం కలిగిస్తాయని, సమిష్టిగా నిర్ణయాలు తీసుకుని నిబంధనావళి ప్రకారం పని చేయడం ద్వారానే సంఘం బలోపేతం అవుతుందన్నారు.

రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు తక్షణ కర్తవ్యంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కృషి చేయడం, లక్ష్మణరావు గెలుపుకు ఒక కార్యాచరణను అమలు చేయడం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షులు ఎండి గౌస్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు భవిష్యత్తు కర్తవ్యాలను ప్రవేశ పెట్టారు. రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. పద్మావతి, జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి ఎన్.వి.జగదీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పిడిఎఫ్ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావును గెలిపించాలి

గుంటూరు జిల్లా కార్యవర్గ సమావేశం జనవరి 6న జిల్లా అధ్యక్షులు ఎండి గౌస్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యవర్గ సభ్యులతో పాటు సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు దాదాపు 200మంది ఈ సమావేశానికి హాజరయ్యారు. పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ, కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణ రావు, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. పద్మావతి అతిథులుగా హాజరయ్యారు. విద్యారంగంలో ప్రవేశ పెడుతున్న అనేక మార్పులు విద్యను ప్రైవేటీకరించడం, వ్యాపారీ కరించడం లాంటి చర్యలకు పాల్పడే నేపథ్యంలో చట్టసభల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీల సంఖ్య పెరిగితే అటువంటి వినాశకర చర్యలను అడ్డుకునే అవకాశం వుంటుందని అన్నారు.

అనంతరం జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఐక్యఉపాధ్యాయ పత్రికలను 3000వరకు చేర్పించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలి ఘట్టమైన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేయాలని, ఎన్నికల కమిటీలను బూత్ లెవల్‌లో ఏర్పాటు చేయాలని భవిష్యత్తు కర్తవ్యాలుగా నిర్ణయం జరిగింది.

### మహిళా ఉపాధ్యాయుల వర్క్‌షాప్



యుటియఫ్ గుంటూరు జిల్లా మహిళా ఉపాధ్యాయుల సబ్ కమిటీ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయుల వర్క్‌షాప్ జిల్లా కార్యాలయంలో జరిగింది. జిల్లా సహాధ్యక్షులు, సబ్‌కమిటీ కన్వీనర్ బి.ఆదిలక్ష్మి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా ఉపాధ్యాయుల పై సమాజ ప్రభావం ఎలా ఉందో వివరించారు. పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు ఇటీవల కాలంలో కోల్పోతున్నామని, మహిళల విషయంలో పాలకులు ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నారని, ఉద్యమాలు చేస్తుంటే వాటిని అణిచేస్తున్నారు తప్ప సమస్యను పరిష్కరించడం లేదన్నారు. రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయుల సమస్యలపై యుటియఫ్ ముందు పీఠిన ఉండి పోట్లాడుతుందన్నారు. అనంతరం నూతన సబ్ కమిటీని ఎన్నుకున్నారు.

మహిళా కన్వీనర్ బి.ఆదిలక్ష్మి, కో-కన్వీనర్‌లు ఏ.ఎన్.కుసుమ కుమారి, ఎం.డి.షకీలాబేగం, జి.జ్యోతి, నిర్మలామేరి, యు.రాజ కుమారి, వాసవి కన్యక, మల్లికాబేగం, కె.అరుణ, సభ్యులుగా పి.దమయంతి, ధనలక్ష్మి, శ్యామలాదేవి, నిర్మలాదేవి, గణేష్‌కుమారి, టి.వినోద, అనంతలక్ష్మి, అన్నపూర్ణ, షంషాద్‌బేగం, పుష్పలత పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

### జనవరి 30 డైరెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి

యుటియఫ్ జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్.రవి అధ్యక్షతన జనవరి 27న జరిగింది. ప్రధానకార్యదర్శి ఓ.వి. వీరారెడ్డి కార్యకలాపాల నివేదికను, కోశాధికారి కె.లక్ష్మీనారాయణ ఆర్థిక నివేదికను, గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు వర్తమాన రాజకీయ విషయాలు, ఎం.లెనీనా మహిళా రిపోర్టును, జె.కేశవరాజు సంక్షేమ నివేదిక ప్రవేశపెట్టారు.

రాష్ట్ర కోశాధికారి కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ అడ్‌హాక్ సర్వీస్‌రూల్స్ రూపొందించి పదోన్నతులు ఇవ్వాలని, రూ.398/- స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జాయింట్ ఫోరమ్ ఫర్ మువ్‌మెంట్ ఆన్ ఎడ్యుకేషన్ (జెఎఫ్ఎంఇ) ఆధ్వర్యంలో 'సేవ్ ఎడ్యుకేషన్-సేవ్ నేషన్" నినాదంతో "పీపుల్స్ మార్చ్" ఫిబ్రవరి 19న ఢిల్లీలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 9న కనిగిరిలో జరిగే మహిళా సదస్సును విజయవంతం చేయాలన్నారు. ఫిబ్రవరి 3న జిల్లాలో వివిధ కేంద్రాలలో యుటియఫ్ ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో "ప్రజ్ఞా వికాశం" సౌజన్యంతో 10వ తరగతి మోడల్ టెస్ట్ జరుగుతుందని దీనిని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు.

## నెల్లూరు జిల్లా

### ఆఫీస్ బేరర్స్ సమావేశం




నెల్లూరు జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జనవరి 26న జిల్లా శాఖ కార్యాలయంలో ఎం. మస్తానయ్య అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర సహాధ్యక్షులు శ్రీదేవి, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శ్రీహరి పాల్గొని మాట్లాడారు. పత్రికల కోటా పెంచేందుకు ఉండే అవకాశాలను జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు వివరించారు. సిపిఎస్ రద్దు కోసం జరగబోయే పాదయాత్రకు సిద్ధపడాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## కడప జిల్లా

### జనవరి 8,9 తేదీల్లో జరిగే సమ్మెకు యుటియఫ్ సంఘీభావం



జనవరి 8,9 తేదీల్లో జరిగే అఖిలభారత సమ్మెకు యుటియఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ తెలిపారు. కడపలో యుటియఫ్ కార్యాలయంలో జనవరి 6న జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి. సుబ్బరాజు, జాబీర్, జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.ఓబుల్‌రెడ్డి, సహాధ్యక్షులు హరిప్రసాద్, రూతు ఆరోగ్యమేరి, జిల్లా కార్యదర్శులు నాగార్జున రెడ్డి, రామాంజనేయులు, చెంగల్ రవికుమార్, రాజు, జిల్లా ట్రెజరర్ డి.క్రిష్ణారెడ్డి, ఆడిట్ కన్వీనర్ సి.వి.రమణ, రాష్ట్ర కౌన్సిలర్లు గంగన్న, జయరామయ్య, పి.మహేష్, జి.శ్రీనివాసులు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

### డైరెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయండి



పదోన్నతులు, నోషనల్ ఇంక్రిమెంట్ల కోసం ఫ్యాప్టో చేపట్టిన జనవరి 30వ తేదీన డైరెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ పిలుపునిచ్చారు. కడప యుటియఫ్ కార్యా లయంలో జనవరి 27న జరిగిన జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ప్లీడరు ఇచ్చిన సూచన మేరకు అన్ని కేడర్ల ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి. సుబ్బరాజు, జాబీర్, సహాధ్యక్షులు బి.హరిప్రసాద్, జిల్లా ట్రెజరర్ డి.క్రిష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు యం.విజయకుమార్, గంగన్న, జిల్లా కార్యదర్శులు పి.మహేష్, వై.మస్తానయ్య, జి.శ్రీనివాసులు, వై.రవి కుమార్, చెరుకూరి శ్రీనివాసులు, దావుద్దీన్, ఆడిట్ కమిటీ కన్వీనరు సి.వి.రమణ పాల్గొన్నారు.


## కర్నూలు జిల్లా

### సిపిఎస్ రద్దు చేసే వరకూ పోరాటం




సిపిఎస్ రద్దు చేసే వరకూ పోరాడుతామని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ పేర్కొన్నారు. యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప అధ్యక్షతన జరిగిన జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

సిపిఎస్ రద్దు కోసం గతంలో ఫ్యాప్టో పోరాటం తరువాత కమిటీ వేసినప్పటికి ఇంతవరకు ప్రభుత్వంలో ఏ చలనం లేదన్నారు. చివరి బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో ఫిబ్రవరి 3,4,5న యుటియఫ్ ఆధ్వర్యంలో గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాల నుండి రెండు దశాబ్దాలుగా పాదయాత్రలు నిర్వహిస్తామన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్, నాయకులు ఎస్ఎం జయరాజు, హేమంత కుమార్, శాంతిప్రియ, జాకీర్, సుబ్బారెడ్డి, బాబు, అబ్దుల్‌లతీఫ్, సత్యప్రకాష్, బాబాఫక్రుద్దీన్, ఇబ్రహీం, వెంకటేశ్వర్లు, శేకర్ నాయక్, నవీన్‌పాటి యాదవ్, కృష్ణ మూర్తి, వీరభద్రయ్య, వీరారెడ్డి, చిన్నపరెడ్డి పాల్గొన్నారు.






# జిఓ 132 రద్దు చేయాలి
# గిరిజన సంక్షేమ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి - యుటియఫ్ ధర్నా

జిఓ ఎంఎస్ నం.132ను రద్దుచేసి, పాత పద్ధతిలోనే గిరిజన సంక్షేమ టీచర్లకు జీతాలు చెల్లించాలని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాల సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. జనవరి 29న విజయవాడలో ధర్నా చౌక్‌లో గిరిజన సంక్షేమ టీచర్ల రాష్ట్రస్థాయి ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి.బాల సుబ్రహ్మణ్యం, బొడ్డు నాగేశ్వరరావులు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ టీచర్ల సమస్యలన్నీ ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. ధర్నాకు అధ్యక్షత వహించిన రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ గడిచిన రెండు నెలలుగా టీచర్లకు జీతాలు లేకుండా ఇబ్బందులు పడుతున్న గిరిజన సంక్షేమ అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. సాంకేతిక కారణాలు చూపించి జీతాలు నిలుపుదల చేయడం హేయమైన చర్య అన్నారు. వెంటనే జీతాలు చెల్లించాలని, అప్‌గ్రేడ్ అయిన హైస్కూల్స్‌కు ప్యానల్ గ్రేడ్ హెచ్ఎం సబ్జక్ట్ టీచర్ల పోస్టులు శాంక్షన్ చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. పోరాడి సాధించి తెచ్చుకున్న డ్రాయింగ్ పవర్స్‌ను (జిఓ 40ను) ఒక్క కలం పోటుతో రద్దు చేశారన్నారు. గడిచిన రెండు నెలలుగా జీతాల సమస్యలపై ప్రాతినిధ్యాలు చేస్తున్నా అధికారులు స్పందించడం లేదన్నారు. జిపిఎస్ పాఠశాలలన్నింటిని 5 తగరతులు కొనసాగించాలని, ఇద్దరు టీచర్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలన్నారు.

గిరిజన సంక్షేమ రంగం కన్వీనర్ డి.రాము మాట్లాడుతూ ఏజెన్సీలో స్పెషల్ డిఎస్‌సి నిర్వహించాలన్నారు. కో-కన్వీనర్ జి. ప్రభాకరవర్మ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, శ్రీకాకుళ, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రెడ్డిమోహనరావు, పొందూరు అప్పారావు, ఎస్.మురళీమోహన రావు, శెట్టి రాంబాబు, టి.కామేశ్వరరావు, సబ్ కమిటీ కన్వీనర్లు ఆరిక భాస్కరరావు, ఎ.కృపానందం, పి.చిట్టిబాబు, ఆదినారాయణ, అన్ని ఐటిడిఏల నుండి 400మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కమీషనర్ హామీ



మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లుగా ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మురళి మోహన్, ఎన్. బోసుబాబులు తెలిపారు. జనవరి 31న ఏపిఎంఎస్‌టిఎఫ్ ఆధ్వర్యంలో డైరెక్టరేట్ ముట్టడి కోసం పిలుపునిచ్చిన నేపథ్యంలో కమిషనర్ కె.సంధ్యారాణి మోడల్ స్కూల్స్ ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించారు.

మోడల్ స్కూల్స్‌ని రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుని, జీతాలు 010 పద్దు ద్వారా చెల్లించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, సర్వీస్ రూల్స్ జిఏడి ఆమోదం పొంది ఆర్థిక శాఖకు చేరాయని, పెన్షన్ ను అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మరియు మిగతా సమస్యలను పరిష్కరిస్తామని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రమణ్యం, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, కోశాధికారి కె.శ్రీనివాసరావు సమక్షంలో చర్చల సందర్భంగా కమీషనర్ హామీ ఇచ్చారు.

డైరెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి పోలీసులు దాదాపు 50 మందిని ముందస్తుగా అరెస్టు చేశారు.

ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల నుండి 400 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కమిషనర్‌తో జరిపిన చర్చల్లో ఎస్.మురళీమోహన్, ఎన్.బోసుబాబు లతో పాటు చంద్రశేఖర్, సుజాత, సుబ్బారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ: టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: ikyopadhyaya1975@gmail.com

**ప్రశ్న :** నేను బ్యాంకు నుండి హోంలోను తీసుకొని వున్నాను. గత సంవత్సరం ఇల్లు పూర్తికానందున వడ్డీ మినహాయింపు లభించలేదు. ఈ సంవత్సరం ఆ మొత్తాన్ని చూపించుకోవచ్చా?

**–పి.నళిని, విశాఖపట్నం**

**జవాబు :** ఆ వడ్డీ మొత్తాన్ని 5 సమాన భాగాలుగా విభజించుకొని, 5 సం॥ల వరకు చూపించుకోవాలి. ఈ సం॥ మరియు గత సం॥లోని 5వ వంతు కలిపి రెండు లక్షలకు మించరాదు.

**ప్రశ్న :** గృహము ఋణం వడ్డీ రెండు లక్షలకు అదనంగా మరొక 50వేల వరకు మినహాయింపు లభిస్తుందని అంటున్నారు. వాస్తవమేనా?

**– పి.బి.శర్మ, నెల్లూరు**

**జవాబు :** సెక్షన్ 24బి క్రింది లభించే రెండు లక్షలకు అదనంగా సెక్షన్ 80ఇఇ క్రింది మరొక 50వేలు మినహాయింపు పొందాలంటే 1) ఋణం 2016–17 సం॥లో తీసుకొని వుండాలి. (2) ఋణం మొత్తం 35 లక్షలలోపు వుండాలి. (3) ఇంటి విలువ 50 లక్షలలోపు ఉండాలి. (4) ఋణం పొందేనాటికి ఋణగ్రహీత పేరుమీద మరొక ఇల్లు వుండరాదు.

**ప్రశ్న :** అరియర్స్‌కి సంబంధించిన ఫారం-10ఇ జులైలో ఇ-ఫైలింగ్‌తోనే ఇవ్వాలా? లేక ఫిబ్రవరిలో ఫారం-16తో ఇవ్వవచ్చా?

**– ప్రమీలా రాణి, చిత్తూరు**

**జవాబు :** ఫిబ్రవరిలో ఇచ్చే ఆదాయపు పన్ను గణనలోనే 10ఇ ఫారం ప్రకారం వచ్చే మినహాయింపును చూపించుకోవచ్చును.

**ప్రశ్న :** ఫారం-16 ఎవరు ఇవ్వాలి?

**– జయకర్, నెల్లూరు**

**జవాబు :** ఫారం–16 ఇవ్వవలసినది యజమాని. ఉద్యోగి జీత భత్యములతో పాటు, ఉద్యోగి సమర్పించిన ఇతర ఆదాయ మరియు పొదుపు వివరాలను పేర్కొంటూ యజమాని ఫారం–16 ఇవ్వవలసి వుంటుంది.

**ప్రశ్న :** 2017-18 ఆర్థిక సంవత్సరంలో పన్ను విధించదగిన ఆదాయం రూ.4,98,000/-లు ఈ మొత్తంలో ఉన్న పిఆర్‌సి అరియర్‌ను నేను కూడా తప్పనిసరిగా 2014-15లో చూపించుకొని ఫారం-10ఇ ఇవ్వాలా? 2014-15లో పన్ను విధించదగిన ఆదాయం 2,97,000/-గా ఉంది.

**– పి.సి.మాణిక్యం, కాకినాడ**

**జవాబు :** అవసరం లేదు. మీరు ఆ విధంగా చూపిస్తే పన్ను పెరుగుతుంది. కావున మీరు ఫారం–10ఇ ఇవ్వాల్సిన అవసరం లేదు.

**ప్రశ్న :** నాకు రెండు గృహాలు ఉన్నాయి. రెండింటిని స్వంతంగా ఉంటున్నట్లుగా చూపించుకోవచ్చని అంటున్నారు. నిజమేనా?

**– పురుషోత్తం, అత్తిలి**

**జవాబు :** మీరు విన్నది 2019–20 బడ్జెట్ ప్రసంగంలో పార్లమెంట్‌లో చెప్పింది ఈ సం॥ (2018–19 ఆర్థిక సం॥) వరకు అలా చూపించుకోవటానికి వీలు లేదు. ఒకటి స్వంతంగా ఉంటున్నట్లు, రెండవది అద్దెకిచ్చినట్లుగానే భావించాలి.

**ప్రశ్న :** నేను రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్‌ను. నేను అద్దె ఇంట్లో నివాసముంటున్నాను. నేను ఇంటి అద్దెను ఏ విధంగా మినహాయింపు పొందవచ్చా?

**– బి.శ్రీమన్నారాయణ, పెనమలూరు**

**జవాబు :** మీరు (1) మీ మొత్తం ఆదాయంలో 10 శాతం కన్నా అదనంగా చెల్లించిన అద్దె (2) మీ ఆదాయంలో 25% (3) నెలకు రూ.5000/–లు. ఈ మూడింటిలో ఏది తక్కువైతే అది సెక్షన్ 80జిజి క్రింద మినహాయింపు పొందవచ్చు.

**ప్రశ్న :** నేను రిటర్న్ రివైజ్‌చేసి సమర్పించాలంటే ఎప్పటిలోగా సమర్పించాలి.

**– కె.శ్రీనివాసరావు, చీరాల**

**జవాబు :** ఒక వ్యక్తి తను సమర్పించిన రిటర్న్‌లో ఏదైనా తప్పులుంటే అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసేలోగా రివైజ్డ్ రిటర్న్ సమర్పించుకోవచ్చు.

## సకాలంలో వార్తలు పంపండి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

### పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలి



నూతన పింఛను విధానాన్ని రద్దుచేసి పాత పింఛను పునరుద్ధరిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అన్ని కేడర్ ఉపాధ్యాయులకు మేనేజ్‌మెంట్ వారీగా పదోన్నతులు కల్పించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శులు కె.సురేష్‌కుమార్, ఎన్.నాగమణి డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి ప్రకటించాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ ఖాతాలను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్ పాల్గొన్నారు.

### స్టడీ సర్కిల్



**ప్యాపిలి :** యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో డోనులో స్టడీ సర్కిల్ సమావేశం రాజ్యాంగ సంస్థల ధ్వంసం-భారత ప్రజా స్వామ్యంపైన అంశంపైన యుటియఫ్ మండల శాఖ అధ్యక్షులు రఘు నాయక్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ప్రధాన వక్తగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ వ్యవహరించారు. రాజ్యాంగ సంస్థల పైన కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా దాడి చేస్తుందో వివరించారు. స్వయం ప్రతిపత్తి సంస్థలు అయిన సిబిఐ, ఆర్‌బిఐ మరియు సుప్రీం కోర్ట్, ఎలక్షన్ కమీషన్ లాంటి వ్యవస్థలను నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ ప్యాపిలి మండల గౌరవాధ్యక్షులు బొజ్జన్న, మండల ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి, మండల సహాధ్యక్షులు చిన్నప రెడ్డి, మహిళా కార్యదర్శి జీవిత ,యుటియఫ్ జిల్లా కౌన్సిలర్లు లక్ష్మి నాయక్, అంజనప్ప, చంద్ర మోహన్, రాజ కుళ్లాయప్ప, సురేంద్ర నాథ్, శివ కుమార్, సర్వాజ్ఞ మూర్తి, నరసింహా రావు, యేసు రాజు తదితరులు పాల్గొన్నారు.

### విద్యారంగ సమస్యలపై పోరాటం

**కోవెలకుంట్ల :** విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై యుటియఫ్ నిరంతర పోరాటం చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ పేర్కొన్నారు. కోవెలకుంట్లలోని సనా డిగ్రీ కళాశాలలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దుచేసి ఉద్యోగ విరమణ చేసిన వారికి పింఛను సదుపాయం కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి యం.సుధాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### పాదయాత్రకు కదిలి రండి



**ప్యాపిలి :** మండల కార్యవర్గం జనవరి 23న జరిగింది. మండల శాఖ అధ్యక్షులు రఘు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి శాంతి ప్రియ మాట్లాడుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాదయాత్రలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో యుటియఫ్ ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2 ప్రాంతాలలో ఈ పాదయాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు.

జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో హాజరు కావాలని అందుకోసం ప్రతి ఒక్కరు ఇప్పటి నుండే సిద్దంగా ఉండాలని కోరారు.

కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు బొజ్జన్న, సహాధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా కౌన్సిలర్లు అంజనప్ప, లక్ష్మి నాయక్, అనూరాధా, చంద్ర మోహన్, రాజ కుళ్లాయప్ప, సురేంద్ర నాథ్, జబీల్ బాషా, లక్ష్మి, జయరాముడు, సాలయ్య, హుస్సేన్ బాషా, సర్వజ్ఞ మూర్తి, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యా చైతన్య సదస్సు



**సంజామల :** యుటియఫ్ సంజామల మండల శాఖ ఆధ్వర్యంలో జనవరి 12వ తేదీన విద్యా చైదన్య సదస్సును కోవెలకుంట్లలోని సనా డిగ్రీ కళాశాల యందు జరిగింది.

ముందుగా ఈ కార్యక్రమంలో మైనేని వర్ధంతిని ఘనంగా నిర్వహించింది. మండల అధ్యక్షులు బాబా ఫకృద్దీన్, ముఖ్య వక్తగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, అతిథిగా యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్ మరియు ఆఫీసు బేరర్లు, లతీఫ్, వెంకటేశ్వర్లు, జాకీర్, పూర్వ గౌరవాధ్యక్షులు శంకర్‌రెడ్డి మరియు యుటియఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ యుటియఫ్ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని సిపిఎస్ వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్

మాట్లాడుతూ యుటియఫ్ సంఘం ప్రారంభం నుండి నేటివరకు ఎన్నో ఉద్యమాలు చేసి ఉపాధ్యాయులకు ఎన్నో సౌకర్యాలు కల్పించిందని తెలిపారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్ మాట్లాడుతూ మండలంలో ఐక్యఉపాధ్యాయ పత్రికలు పెంచాలని, పత్రికలోని అంశాలను ప్రతి ఉపాధ్యాయుడు చదవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, నబిరసూల్, కిరణ్, అనిల్, విజయ్, నరసింహుడు, భాస్కర్, వెంకటేశ్వర్లు, సూర్య నారాయణ, కిషోర్ పాల్గొన్నారు.

### ఉద్యమ శిక్షణా తరగతులు

**పత్తికొండ :** కర్నూలు జిల్లా పత్తికొండ డివిజన్ మద్దికెర మండలంనందు ఉద్యమ శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగినది. ఎస్‌టిఎఫ్ఐ జెండాను సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు యుటిఎఫ్ జెండాను జిల్లా అధ్యక్షులు జె ఎల్లప్ప ఆవిష్కరించడం జరిగినది. రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్, జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప, ప్రధానకార్యదర్శి జె సుధాకర్, రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.



కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి కె.యాహొషువా అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్ యూటీఎఫ్ యొక్క ఆవిర్భావం ప్రాధాన్యత గురించి యూటీఎఫ్ చేసే కార్యక్రమాల గురించి సవివరంగా వివరించి సమావేశానికి విచ్చేసిన ఉపాధ్యాయుల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపారు.

జె.సుధాకర్ ఫండమెంటల్ రూల్స్ లీవ్‌రూల్స్ పైన అవగాహన కార్యక్రమము ప్రశ్న జవాబుల పద్ధతిలో నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి జిల్లా కార్యదర్శులు లతీఫ్, కృష్ణమూర్తి, కాసిం రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దికేర మండల అధ్యక్షులు ఎంజీ నాగరాజు ప్రసాదుబాబు, ఎన్ ఎస్ బాబు, ఆదిశేఖర్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శేఖర్, భాస్కర్, నాగిరెడ్డి, మధు, సురేంద్ర, విశ్వనాథ్, శేషాద్రి శ్రీనివాసులు, తిమ్మయ్య, అనురాధ, లీలావతి, త్రివేణి, పద్మావతి వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అనంతపురం జిల్లా

### సిపిఎస్‌ను రద్దు చేయాలి - పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి



యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం అనంతపురం నందు జనవరి 27న జిల్లా అధ్యక్షులు యం.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేవంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించుటకై రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి 3,4,5 తేదీలలో పాదయాత్రలు చేపడుతన్నట్లు, ఫిబ్రవరి 7వ తేదీ ఛలో అసెంబ్లీ. ముందుగా జిల్లాలో మండల, నియోజకవర్గ కేంద్రాలలో నిరసనలు, క్యాండిల్ ర్యాలీలు, వినతపత్రాలు ఇవ్వడం చేయాలని అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు కొన్ని సంవత్సరాలుగా పదోన్నతులు లేక రిటైర్డ్ అవుతున్నారని, వెంటనే పదోన్నతులను చేపట్టాలని కోరారు.

జిల్లా సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు, కోశాధికారి సాయినాథ్‌బాబులు మాట్లాడుతూ ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో సేవ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ ఛలో అసెంబ్లీ కార్యక్రమమునకు రావాలని, సిపిఎస్ రద్దుకై పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు.

ఈ సమావేశంలో సహాధ్యక్షులు సరళ, కార్యదర్శులు నాగేంద్ర, మోహన్‌బాబు, ప్రమీళ, రమేష్, అనిల్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవేంద్రమ్మ, ఈశ్వరయ్య, కోటీశ్వరప్ప, నాయకులు శ్రీనివాసులు, శేషు, హెన్రీ, నాయకులు చంద్రారెడ్డి, సలావుద్దీన్, గోపాల్, సిద్దన్న, చంద్ర, రఘు, శేఖర్, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎస్‌ను రద్దుపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలి




సిపిఎస్‌పై సదస్సు యుటియఫ్ ఆధ్వర్యంలో జనవరి 6న కార్యవర్గ సమావేశం అనంతపురంనందు జిల్లా అధ్యక్షులు జె.సుధాకర్ అధ్యక్షతన జరిగింది.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు సిపిఎస్ మీద స్పష్టమైన వైఖరి ప్రకటిస్తూ రద్దు చేస్తామన్నారు. కాని ఈ ప్రభుత్వం కమిటీ వేసి కాలయాపన చేస్తున్నాయని, సుప్రీంకోర్టు పెన్షన్ ఇవ్వాలని తెలిపినా కార్పొరేట్ శక్తులకు సేవ చేయడానికి బలవంతంగా సిపిఎస్‌ను ఉద్యోగుల నెత్తిన రుద్దాయని, పిఎస్ఎస్ పోరాటాలు, జీపుజాతా, కలెక్టర్ కార్యాలయాల ముట్టడి తర్వాత అన్ని రాజకీయ పార్టీలు సిపిఎస్‌ను రద్దు చేస్తామని మ్యానిఫెస్టోలో తెలిపారని, అది పోరాటాల ఫలితమని, ఈ రోజు మనము పొందుతున్న అన్ని రాయితీలు పోరాటాల ద్వారానే సాధించామని, ప్రభుత్వాలు దయాదాక్షిణ్యాలతో ఏమీ ఇవ్వలేవని తెలిపారు. భవిష్యత్తులో సిపిఎస్ రద్దు కోసము పోరాటాలు చేసి అది అంతమయ్యే వరకు వదలమని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ ప్రభుత్వం సిపిఎస్ రద్దుచేస్తూ అసెంబ్లీలో తీర్మానము చేసి, 653,654,655 ఉత్తర్వులు రద్దు చేయాలని కోరారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇంటరీయమ్ రిలీఫ్ 34% వెంటనే ప్రకటించాలని, అలాగే 2 విడతల కరువు భత్యంను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**యుటియఫ్‌లో చేరిక** ఏపి సిపిఎస్ ఇఏలో పూర్వ జిల్లా ప్రధానకార్యదర్శి మారుతీ 30మందితో యుటియఫ్‌లో చేరినారు. నిజంగా సిపిఎస్ రద్దుకోసం పోరాడుతున్న సంఘం యుటియఫ్ అని దాని ఆశయాలు నచ్చి సిపిఎస్ రద్దువుతున్నదన్న నమ్మకంతో చేరారన్నారు.

ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు గోవిందరాజులు, సరళ, కోశాధికారి సాయినాథ్‌బాబు, ఏపి ఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మురళీ, జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్ మరియు యుటియఫ్ జిల్లా కార్యదర్శులు నాగేంద్ర, ప్రమీళ, రఘురామయ్య, రామప్ప చౌదరి, కోటీశ్వరప్ప, అనిల్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ దేవేంద్రమ్మ, మోహన్‌బాబు, సీనియర్ నాయకులు నాగేంద్రబాబు, లింగమయ్య మండల నాయకులు పాల్గొన్నారు.

### ఉద్యోగ, ఉపాధ్యాయులకు 35% మధ్యంతరభృతి ప్రకటించాలి



**ధర్మవరం :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే మధ్యంతర భృతిని 35% ప్రభుత్వం ప్రకటించాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్మవరం పట్టణంలో స్థానిక పిఆర్‌టి వీధిలో స్థానిక యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంనందు జిల్లా గౌరవాధ్యక్షులు శెట్టిపి జయ చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్మవరం డివిజన్ కార్యకర్తల సమావేశం నందు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ దీర్ఘకాలంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లేక తీవ్రంగా నష్టపోయారన్నారని, ప్రభుత్వం వెంటనే అడ్‌హాక్ పద్ధతిలో పదోన్నతులు కల్పించాలని బాబురెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సిపిఎస్ రద్దుచేయాలని, పాఠశాలల నిధులు వెంటనే మంజూరు చేయవలెనని తెలిపారు. జిల్లా గౌరవాధ్యక్షులు జయచంద్రా రెడ్డి, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్య లు మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ యుటియఫ్ నాయకులు జయసింహా, రామకృష్ణ నాయక్, ఆదిరెడ్డి, శంకర్, రాంప్రసాద్, హరికృష్ణ, లక్ష్మీనారాయణ, అమర్ నారాయణరెడ్డి, చంద్రమౌళి రెడ్డి, సకల చంద్రశేఖర్, సురేష్, నాగేంద్రకుమార్, గోపాల్‌రెడ్డి, రామాంజనేయులు, పుల్లయ్య, వెంకటరాయుడు, జె.ఆంజనేయులు, శివారెడ్డి, దామోదర్‌రెడ్డి, శ్రీనివాసలు తదితరులు పాల్గొన్నారు.

### అవినీతిపై రాజీలేని పోరాటాల సంఘం యుటియఫ్



అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంనందు కళ్యాణదుర్గం జోనల్ సమావేశం జనవరి 26న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఒక పెద్ద సంఘం యుటియఫ్ అని, ఒక చారిత్రక అవసరంగా ఏర్పడిన సంఘము అని అన్నారు.

అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్య లు మాట్లాడుతూ అవినీతి చేయు అధికారులను సంఘం హెచ్చరిస్తుందని, కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చే విద్యావ్యతిరేక విధానాలను త్రిప్పికొడుతామన్నారు. విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను, సామాజిక అంశాలను పరిష్కరించడంలో ముందుంటామన్నారు.

జిల్లా గౌరవాధ్యక్షులు జయచంద్రారెడ్డి మాట్లాడుతూ అమర వీరుల, ఉద్యమ నాయకులు చేసిన త్యాగాల వల్లే ఈరోజు మనం అనుభవిస్తున్న రాయితీలు, జీతాలు అని వారి త్యాగ నిరతిని మరవ రాదన్నారు.

**ఏపిటిఎఫ్ నుండి యుటియఫ్‌లోకి చేరికలు :** కళ్యాణదుర్గం జోన్ నందు ఏపిటిఎఫ్ సంఘ ముఖ్య నాయకులు నాగరాజు, తిప్పయ్య, మహమ్మద్ రఫీ, రెడ్డి తదితర 32మంది రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ ఆధ్వర్యంలో యుటియఫ్‌లోకి చేరడమైనది. ఈ చేరికకు కృషి చేసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్యను అభినందించారు.

ఈ సందర్భంగా నూతనంగా సంఘంలోకి చేరిన నాగరాజు, తిప్పయ్యలు మాట్లాడుతూ ఇతర సంఘాలన్నీ అవినీతి, లంచగొండి తనాలతోను, పైరవీలతోను నిండాయని, నిజాయితీ కల్గిన సంఘంగా యుటియఫ్‌కు పేరున్నందువల్ల ఇందులో చేరామని, సంఘ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెల్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగేంద్ర, కళ్యాణదుర్గం నాయకులు మంజునాథ్, రాజేంద్ర, అబ్దుల్లా, సాయి, మంజు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# మైనేని వర్ధంతి సభలు



## తూర్పుగోదావరి జిల్లా

### అభ్యుదయ సాహిత్యం ప్రజా ఉద్యమాలకు చోదక శక్తి




అభ్యుదయ సాహిత్యం ప్రజా ఉద్యమాలకు చోదకశక్తి అని యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. ఐక్య ఉపాధ్యాయ పత్రిక తొలి సంపాదకులు, యుటియఫ్ నిర్మాతలలో ఒకరైన అమరజీవి మైనేని వెంకటరత్నం వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం నందు జనవరి 12న ఏర్పాటు చేసిన ప్రజా చైతన్య సదస్సులో 'సాహిత్యం-ప్రజా ఉద్యమాలు'అనే అంశంపై ప్రధాన వక్తగా ఐ.వి.మాట్లాడారు. ఉపాధ్యాయులు సమకాలీన పరిణామాలను నిరంతరం అధ్యయనం చేయాలని, చైతన్యవంతంగా ఉండాలని అన్నారు. ప్రపంచంలో సామాజిక మార్పు జరిగిన ప్రతిచోటా దానిలో సాహిత్యం కీలక భూమిక పోషించిందన్నారు. అమరజీవి మైనేని ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

యుటియఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షత వహించిన ఈ ప్రజా చైతన్యసదస్సులో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ చెలికాని స్టాలిన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిలా ఉండాలన్నారు. తొలుత అమరజీవి మైనేని చిత్ర పటానికి సీనియర్ నాయకులు పి.జానకీరామ్ పూలమాలవేసి నివాళు లర్పించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లా దుతూ జిల్లాలో మైనేని వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం సమకాలీన అంశాలపై కవితల పోటీలు నిర్వహిస్తున్నామని, ఉపా ధ్యాయుల నుండి మంచి స్పందన వస్తోందన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు మాట్లాడుతూ ఉద్యమకారుల త్యాగాల ఫలితాలే నేడు మనం అనుభవిస్తున్న రాయితీలన్నారు. ఐక్యఉపాధ్యాయ పత్రిక జిల్లా కన్వీనర్ ఐ.ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానం పెంచుటకు మైనేని కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా సమకాలీన సామాజిక, రాజకీయ అంశాలపై నిర్వహించిన కవితల పోటీ విజేతలకు మరియు ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రత్యేక క్యాంపెయిన్ నందు సర్క్యులేషన్ పెంచిన 29 శాఖలకు మెమెంటోలతో బహుమతి ప్రదానం చేశారు.

ఈ సదస్సులో యుటియఫ్ జిల్లా బాధ్యులు సిహెచ్.వి.రమణ, టి.వి.జి.ఆర్.ఆర్.చక్రవర్తి, కె.వి.వి.నాగేశ్వరరావు, ఇ.వి.యస్.యస్.ఆర్.ప్రసాదరావు, బి.ఆంజనేయులు, పి.వి.ఎన్.గణేశ్వరరావు, టి. దుర్గప్రసాద్, కె.కృష్ణ, కుటుంబ సంక్షేమ పథకం సహ కార్యదర్శి ఎన్.గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ మరియు కుటుంబ సంక్షేమ పథకం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యం.ఆర్. సి. మోహన్ ఆహ్వానం పలికిన ఈ సదస్సుకు జిల్లా కార్యదర్శి పి. సురేంద్రకుమార్ వందన సమర్పణ చేశారు. రామచంద్ర పురం రూరల్ మరియు పట్టణ శాఖ బాధ్యులు డి.ఏడుకొండలు సిహెచ్.వి.వి.యస్.ఎన్.మూర్తి, డి.వీరేంద్రబాబు, జి.సుధాకర్, యం.రాంగోపాల్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## కృష్ణా జిల్లా

### ఐక్యఉపాధ్యాయ వ్యవస్థాపకులు



**గుడివాడ :** యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం గుడివాడ ఆధ్వర్యంలో ఐక్యఉపాధ్యాయ పత్రిక వ్యవస్థాపక ప్రధాన సంపాదకులు మైనేని వెంకటరత్నం వర్ధంతి జనవరి 12న ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు టి.సీతా రామయ్య మాట్లాడుతూ రచయిత, అభ్యుదయవాది మైనేని వెంకట రత్నం విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయ సంక్షేమం సాధ్యపడేటట్లు చేయడంలో ఆయన విశేషమైన కృషి చేశారన్నారు. అనంతరం చిత్ర పటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు నీలం ప్రభాకర్, కె.యల్.శ్రీనాథ్, యుటియఫ్ నాయకులు అమ్మనబాబు, పాషా, మీరాహుస్సేన్, చంద్ర శేఖర్, మురళీ, సతీష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## గుంటూరు జిల్లా

### వ్యవస్థాపక సంపాదకులు



**మాచర్ల :** ఐక్యఉపాధ్యాయ పత్రిక వ్యవస్థాపక సంపాదకులు

మైనేని వెంకటరత్నం వర్ధంతిని మాచర్లలో జనవరి 12న మాచర్లశాఖ అధ్యక్షుడు పల్లా రామారావు అధ్యక్షతన జరిగింది.

యుటియఫ్ సీనియర్ నాయకులు ఐ.సీతారామయ్య మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలకు అద్దంపడుతూ, ఉపాధ్యాయ ఉద్యమానికి పదును పెట్టేలా విద్యా విషయక మాసపత్రికల్లో సాటిలేని మేటి పత్రికగా తీర్చిదిద్దారని కొనియాడారు.

జిల్లాకార్యదర్శి ఎస్.వి.ఎస్.నాగరాజు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వెల్దుర్తి హైస్కూల్‌లో కూడా పనిచేశారని గుర్తు చేశారు.

మైనేని భాషోపాధ్యాయులుగా పనిచేసారని రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.కె.గాలిబ్ సాహెబ్, వి.జె.ఫ్రాంక్లిన్, పట్టాభి రామారావు తెలిపారు. జనవిజ్ఞాన వేదిక మాస పత్రికకు 'చెకుముకి' పేరు కూడా మైనేని పెట్టారని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి జెవికెఎస్ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రంలో వెల్దుర్తి శాఖ కార్యదర్శి కోటేశ్వరరావు, ఎ.నాసర్ రెడ్డి, ఏడుకొండలు, గోవిందరెడ్డి, బూసా శ్రీను, నసీర్, నాగేశ్వరనాయక్, మారుతీరావు, శ్రీనివాసరావు మొ॥ వారు పాల్గొన్నారు.

### అభ్యుదయవాది మైనేని



**తెనాలి :** ఐక్యఉపాధ్యాయ ప్రథమ ప్రధాన సంపాదకులు మైనేని వెంకటరత్నం ఆదర్శభావాలు గల అభ్యుదయవాది అని ఐక్యఉపాధ్యాయ ప్రస్తుత ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు అన్నారు. తెనాలి ప్రాంతీయ కార్యాలయంలో జనవరి 12న మైనేని వర్ధంతి సభ జిల్లా కార్యదర్శి ఎం.డి.గయాసుద్దౌలా అధ్యక్షతన జరిగింది. మల్లేశ్వరరావు మాట్లాడుతూ తెనాలిప్రాంత వాసి అయిన మైనేని వారసత్వంతో ఆయన ఆశయాలను కొనసాగించడానికి ప్రయత్నం చేయాలని అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు మట్లాడుతూ రచయితగా, వక్తగా, విమర్శకుడిగా మైనేని బహుముఖ ప్రజ్ఞను కలిగి ఉండేవారని కొనియాడారు. ఐక్యఉపాధ్యాయ పత్రికను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఆయన కృషి మరువలేనిదన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి కె.సాంబశివరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.కేదార్‌నాథ్, అహ్మద్ హుస్సేన్, దేవదాసు, వీరాంజనేయులు, హరి బాబు, అమరభాస్కర్, ప్రసన్నకుమార్, వి.వి.వి.సతీష్, ఏసుబాబు, ఉదయభాస్కర్, విశ్వనాథ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా

### మైనేని వర్ధంతి సభ

మైనేని వర్ధంతి సభలు నెల్లూరుతో పాటు కావలి, గూడూరు, ఆత్మకూరు, కోట, బుచ్చిరెడ్డిపాళెం, పొదలకూరు తదితర ప్రాంతాల్లో జరిగాయి. నెల్లూరు యుటిఎఫ్ భవన్లో జిల్లా అధ్యక్షుడు ఎం. మస్తానయ్య అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. శ్రీహరి పాల్గొని మాట్లాడారు. పత్రిక ప్రాధాన్యతను టీచర్లు ఇటీవల కాలంలో విస్మరిస్తున్నారని తెలిపారు.



జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు పత్రికల సంఖ్య పెంచాలని అందుకు గల అవకాశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యం. అచ్చయ్య, డి. గోపాల్, నాగిరెడ్డి, మధుసూదనరావు, మురళీధర రావు, జీవి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### మైనేని జీవితం ఆదర్శం

**కోట :** నెల్లూరు కోట ప్రాంతీయ కేంద్రంలో కోట, వాకాడు, చిట్టమూరు మండల శాఖల ఆధ్వర్యంలో మైనేని వర్ధంతి సభ జరిగింది. సీనియర్ నాయకులు పి.జనార్ధనం మైనేనికి శ్రద్ధాంజలి ఘటించారు. జిల్లా కార్యదర్శి ఇ.వేణుగోపాల్ మాట్లాడుతూ మైనేని యుటియఫ్‌కు, ఐక్య ఉపాధ్యాయ పత్రికకు చేసిన సేవను తెలియజేశారు. జిల్లా కార్యదర్శి నుమాయిష్ మాట్లాడుతూ మైనేని జీవితము మనకు ఆదర్శమని, ఐక్యఉపాధ్యాయ చందాదారుల సంఖ్యను పెంచితే అదే మనము మైనేనికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. జిల్లా కమిటీ సభ్యులు ఐ.మస్తానయ్య, కోట, వాకాడు మండల అధ్యక్షులు రంతుల్లా, జె.కిషోర్, కోట, చిట్టమూరు ప్రధానకార్యదర్శులు యం.మనోహార్, బి.రమేష్ మరియు కార్యకర్తలు ఓ.సంపూర్ణమ్మ, జి.వి.రమణారెడ్డి, యస్.ధనశేఖర్, ప్రతాప్ రెడ్డి, సిద్ధేశ్వర రావు మరియు మూడు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కడప జిల్లా

### బహుముఖ ప్రజ్ఞాశీలి మైనేని



మైనేని వెంకటరత్నం వర్ధంతిని పురస్కరించుకొని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జనవరి 12న జరిగిన కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ యుటియఫ్ నిర్మాణానికి, ఉపాధ్యాయ ఉద్యమానికి "ఐక్య ఉపాధ్యాయ" ఆయువు

పట్టులా పనిచేసిందని, ఈ విద్యా విషయక మాసపత్రికకు ఆరంభం నుండి చనిపోయేవరకు సంపాదకులుగా పనిచేసి పత్రికకు ఎనలేని ఖ్యాతి తెచ్చారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి.సుబ్బ రాజు, ఎస్.జాబీర్, జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, మస్తానయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### ఐక్యఉపాధ్యాయ వ్యవస్థాపకులు



**ప్యాలిపి :** యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ యుటియఫ్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులలో ఒకరు మరియు యుటియఫ్ అధికార మాస పత్రిక అయిన ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రారంభకులు, సాహితీవేత్త అయిన అమరజీవి మైనేని వెంకట రత్నం గారి వర్ధంతి జనవరి 12న ప్యాపిలి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హుస్సేనాపురం యందు ప్యాపిలి మండల అధ్యక్షులు రఘు నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా యుటియఫ్ మండల శాఖ సహాధ్యక్షులు చిన్నప రెడ్డి మరియు జీవిత దంపతులు యుటియఫ్ ప్యాపిలి మండల శాఖకు చెన్నుపాటి లక్ష్మయ్య అమరజీవి అప్పారి వెంకట స్వామి, దాచూరి రామి రెడ్డి, మైనేని వెంకట రత్నం సావిత్రి బాయిపూలే చిత్రపటాలు అందచేశారు. వారికి ప్యాపిలి శాఖ హృదయ పూర్వక ధన్యవాదములు తెలియ చేశారు.

కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ మరియు మండల శాఖ గౌరవాధ్యక్షులు బొజ్జన్న, యుటియఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి, సహాధ్యక్షులు చిన్నప రెడ్డి,జిల్లా కౌన్సిలర్లు అంజనప్ప, చంద్ర మోహన్,రాజ కుల్లాయప్ప,భాస్కర్ రెడ్డి,సురేంద్ర నాథ్, జీవిత, జయరాముడు, నరసింహా రావు, లక్ష్మి నాయక్, యేసు రాజు తదితరులు పాల్గొన్నారు.

### చిరునవ్వు, భాషపై పట్టు



**డోను :** యుటియఫ్ డోను మండల శాఖ ఆధ్వర్యంలో మరియు యుటియఫ్ అధికార మాస పత్రిక అయిన ఐక్యఉపాధ్యాయ ప్రారంభకులు, సాహితీవేత్త అయిన అమరజీవి మైనేని వెంకటరత్నం వర్ధంతి జనవరి 12న డోను ప్రాంతీయ కార్యాలయమనందు మండల అధ్యక్షులు ప్రసాదరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర పూర్వ గౌరవ అధ్యక్షులు నరసింహుడు మండల శాఖ గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, జిల్లా సీనియర్ నాయకులు మాణిక్యం శెట్టి గార్లు మైనేని గారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

కార్యక్రమంలో యుటియఫ్ మండల శాఖ సహాధ్యక్షులు ఖలీల్, రమేష్, కనక రాజు, మురళీకృష్ణ రెడ్డి, పద్మ నాభ రెడ్డి, చిన్నప రెడ్డి, నరసింహా రెడ్డి, రఘు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### వెంకటరత్నం ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం



**ఎమ్మిగనూర్ :** యుటియఫ్ ఉద్యమంలోను, ప్రజా ఉద్యమం లోనూ మైనేని వెంకటరత్నం పాత్ర ఎనలేనిదని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి అన్నారు. జనవరి 12న యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటియఫ్ వ్యవస్థాపకులు ఒకరైన మైనేని వెంకటరత్నం 29వ వర్ధంతి వేడుకలు పట్టణ అధ్యక్షులు వై.రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లారి నాగరాజు, తులసమ్మ, ఉమాదేవి, దావీదు, లక్ష్మన్న, రవికుమార్, రాజు, నాగరాజు, శంకరయ్య, శ్రీను మహిళా ఉపాధ్యాయురాలు, యుటియఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**గోనెగండ్ల :** ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రథమ సంపాదకుడు అమరజీవి మైనేని వెంకటరత్నం వర్ధంతిని గోనెగండ్లలో బస్టాండ్ పాఠశాల ఆవరణలో జనవరి 12న యుటియఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఉపాధ్యాయ సమస్యలపై నడుంబిగించి సంఘాన్ని స్థాపించడంతో పాటు వారి సమస్యలను పదిమందికి తెలిసే విధంగా పత్రికను నడిపారన్నారు.

### వెంకటరత్నం సేవలు చిరస్మరణీయం



**పత్తికొండ పట్టణం :** విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మైనేని వెంకటరత్నం చేసిన కృషి, సేవలు చిరస్మరణీయమని యుటియఫ్ జిల్లా కార్యదర్శి యోహోసువా పేర్కొన్నారు. స్థానిక యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఐక్య ఉపాధ్యాయ పత్రిక మొదటి సంపాదకులు మైనేని వెంకటరత్నం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి సంఘం సీనియర్ నాయకులు చెరువు శ్రీనివాసులు, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సమావేశంలో యుటియఫ్ సీనియర్ నాయకులు నర్సోజీ, ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### ఐక్యఉపాధ్యాయ మాసపత్రిక ప్రథమ సంపాదకులు



యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రథమ సంపాదకుడు మైనేని వెంకటరత్నం గారి వర్ధంతిని జనవరి 12న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్‌జిలాన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను త్రిప్పికొట్టడానికి మైనేని పత్రికనే ఆయుధంగా మార్చారనన్నారు. మైనేని సాహిత్యకారులను ప్రోత్సహించారని తెల్పారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేయాలని, అధికారుల అవినీతికి వ్యతిరేకంగా పోరాడడమే మైనేని బాటలో నడిచినట్లన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగేంద్రబాబు, కోశాధికారి సాయినాథ్ బాబులు, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ కోటీవరప్ప, నాయకులు సుబ్బరాయుడు, రామకృష్ణ, ఓబులేసు, వెంకట్రామాడు, హెన్రీ, ఖాన్, నారాయణప్ప, గోపాల్, కొండప్ప, లింగయ్య, విక్టర్, గోపాల్, శేషప్ప తదితరులు పాల్గొన్నారు.

**ధర్మవరం :** యుటియఫ్ నిర్మాతల్లో ఒకరైన కీ.శే. మైనేని వెంకటరత్నం గారి 29వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక యుటియఫ్ కార్యాలయంలో ఆ సంఘ నాయకులు నిర్వహించారు.

ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి మాట్లాడుతూ మైనేని ఐక్యఉపాధ్యాయ పత్రికకు ప్రారంభం నుండి 15 సం॥ల పాటు ప్రధాన సంపాదకులుగా ఉండి, పోరాటాలకు పదునుపెడుతూ, ఉద్యమాలకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తిగా, సంఘానికి ఆయన చేసిన సేవలు విలువకట్ట లేనివని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు హనుమంత రావు, ఆంజనేయులు, రామకృష్ణ నాయక్, లక్ష్మయ్య, రాంప్రసాద్, హరికృష్ణ, పుల్లయ్య, శంకర్, హరిశంకర్, ఆదిరెడ్డి, లక్ష్మీనారాయణ, అమర్ నారాయణ రెడ్డి, బాబా, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపే
## గుత్తుల ఆంజనేయులుకిచ్చే ఘనమైన నివాళి



**ఐనవిల్లి :** రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో కార్యకర్తలు కృషి చేసి గ్రాడ్యుయేట్ల ఓట్లు ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐ.వి.)కి వేసి గెలిపించడమే గుత్తుల ఆంజనేయులకిచ్చే ఘనమైన నివాళి అని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్ అన్నారు. జనవరి 20వ తేదీన జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, ముక్తేశ్వరంనందు యుటియఫ్ ఐనవిల్లి మండలశాఖ అధ్యక్షులు జి.బంగార్రాజు అధ్యక్షతన జరిగిన గుత్తుల ఆంజనేయులు ద్వితీయ వర్ధంతి సభలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు.

ఉద్యమ సీనియర్ నాయకులు గారా చిట్టిబాబు మాట్లాడుతూ జిల్లా సహాధ్యక్షులుగా గుత్తుల ఆంజనేయులు పనిచేసిన కాలంలో జిల్లా కార్యాలయాలలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో విశేష కృషి చేశారన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లాడుతూ ఆంజనేయులతో గల సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సంఘ చైతన్యాన్ని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయులు రెడ్డి వీరాస్వామి, డి.శ్రీరామమూర్తి, రాష్ట్ర కౌన్సిలర్ జె.సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. యుటియఫ్ జిల్లా కోశాధికారి పెంకే వెంకటేశ్వరరావు, జిల్లా బాధ్యులు జి.వి.రమణ, వై.మురళీ మోహన్, రాష్ట్ర కౌన్సిలర్ యం.టి.వి.ఎ.యస్. సుబ్బారావు, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్లు యం.వెంకటేశ్వరరావు, పి.మురుగేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు యం.రాంబాబ్, పెన్నాడ శ్రీనివాసరావు, పరిసర మండలాల బాధ్యులు యం.ఈశ్వరరావు, బి.ఆర్.ఎల్. శ్రీనివాస్, డి.బి. వెంకటేశ్వర్లు, పి.వి.వి.విశ్వప్రసాద్, బి.ఎన్. వెంకటేశ్వరరావు, ఐ.విల్లి మండల శాఖ ప్రధానకార్యదర్శి జి.నాగ రాజు, మండలశాఖ బాధ్యులు బి.శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరావు, హెచ్.కృష్ణకుమారి, యం.రామకృష్ణ, కిరణ్‌తేజ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఆత్మీయ సమావేశాలు

## పశ్చిమగోదావరి జిల్లా

### పిడిఎఫ్ అభ్యర్థి ఐ.వి. ని గెలిపించండి



**భీమవరం :** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్యవేదిక జెఏసి పూర్వపు సెక్రటరీ జనరల్ ఇళ్ళ వెంకటేశ్వరరావును ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థిగా ప్రకటించిందని, ఆయన గెలుపుకు అందరూ కృషి చేయాలని యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపిమూర్తి పిలుపునిచ్చారు. ఇళ్ళ వెంకటేశ్వరరావుకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరుతూ భీమవరం పట్టణంలోని వివిధ పాఠశాలల్లో ప్రచారం చేయడం జరిగింది. బి.గోపిమూర్తి మాట్లాడుతూ యుటియఫ్‌కి రాష్ట్ర అధ్యక్షునిగా, జెఏసికి రాష్ట్ర సెక్రటరీ జనరల్‌గా అన్ని వర్గాల ప్రయోజనాల కొరకు కృషి చేసినారన్నారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడాలంటే ఐ.వి. గారిని శాసనమండలికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

### ఆత్మీయ సమావేశం

**గుడివాడ :** జనవరి 29న గుడివాడలో స్కూలునందు యుటియఫ్ కృష్ణా జిల్లా సహాధ్యక్షులు టి.సీతారామయ్య అధ్యక్షతన "ఆత్మీయ సమావేశం" యుటియఫ్ మరియు ఇతర ప్రజా సంఘాలతో నిర్వహించబడినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం కార్యకర్తలందరూ ఓటర్ నమోదు మీద దృష్టి పెట్టాలనీ, నమోదు పెంచుకోవడం ద్వారా గెలుపు సులువు అవుతుందని సూచించారు. కృష్ణా జిల్లా యుటియఫ్ ఎన్నికల కన్వీనర్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ఏ.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ అందరికీ ఓటర్లుగా చేర్పించాలని, ఈ విషయంలో ప్రజా సంఘాలను కలుపుకుని చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు.

తూర్పు కృష్ణా సిఐటియు కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ సిఐటియు వాటి అనుబంధ సంఘాలన్నీ ఎన్నికలు అయ్యేవరకు యుటియఫ్‌కు పూర్తి సహకారం అందిస్తామని తెలియజేసినారు. ఎల్ఐసి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎల్.ఆనంద్ మాట్లాడుతూ లక్ష్మణరావు గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.

యుటియఫ్ జిల్లా కార్యదర్శి మరియు ప్రాంతీయ కార్యాలయం ఇన్‌చార్జ్ నీలం ప్రభాకర్ మాట్లాడుతూ గుడివాడ టౌన్‌లో టీమ్‌ల ద్వారా ప్రతి స్కూల్‌లో ఓటర్లను కలుసుకోవడం, కొత్త ఓటర్లను ఎన్‌రోల్ చేయడం జరుగుతుందని తెలియజేసినారు. జిల్లా కార్యదర్శి కె.ఎల్.శ్రీనాథ్ మాట్లాడుతూ గుడ్లవల్లేరు మండలంలోని ఓటర్లను కలుసుకునే కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.రమేష్ మాట్లాడుతూ మండల శాఖల బాధ్యులు అంకితభావంతో పనిచేసినప్పుడే అభ్యర్థి గెలుపు సాధ్య పడుతుందని వివరించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సిహెచ్.వరలక్ష్మి, జె.రాంప్రసాద్, పి.వి.సాగర్‌బాబు, ఆడిట్ కమిటీ మెంబర్లు, గుడివాడ డివిజన్‌లో అన్ని మండల శాఖల బాధ్యులు, కార్యకర్తలు, సిఐటియు నాయకులు ఆర్‌సిపి రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకుడు పవన్, అంగన్‌వాడీ టీచర్స్ జిల్లా అధ్యక్షురాలు పద్మ, వివిధ ప్రజాసంఘాల బాధ్యులు సుమారు 150మందికిపైగా హాజరైనారు.

**గుడ్లవల్లేరు :**



2019 మార్చి నెలలో జరగబోయే కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లందరు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా విజ్ఞతతో వ్యవహరించి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ మరియు ప్రజా సంఘాలు బలపర్చిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె.యస్.లక్ష్మణరావు గారి విజయానికి కృషి చేయాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.ఎల్. శ్రీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు టి.శ్రీనివాస్, కె.రత్నం, నాయకులు పి.హరి శ్రీనివాస్, ఏ.వి.వరలక్ష్మి, ఎం.శివశ్రీ, సిఐటియు నాయకులు శ్రీనివాసరావు, ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుభాకర్, ఆశా వర్కర్స్ నాయకురాలు చందన, అంగన్‌వాడీ నాయకురాలు జయలక్ష్మి, ఎండిఎం నాయకురాలు ఎం.రమాదేవి, ప్రజాసంఘ నాయకులు జగన్, వి.పాపారావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎం. వెంకటేశ్వరరావు, టి.ఆంజనేయులు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### కె.యస్.లక్ష్మణరావు గెలుపు కొరకు ఆత్మీయ సమావేశాలు

కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా కె.యస్. లక్ష్మణరావు గెలిపించాలని కోరుతూ జిల్లాలో ప్రాంతీయ కేంద్రాల్లో

ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. మొదటగా జనవరి 12న గుంటూరులో ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.డి.గౌస్, కె.నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండకృష్ణ ఎన్నికల కమిటీ కన్వీనర్ ఎం.హనుమంతరావు, కోశాధికారి ఎన్.వి.జగదీష్ కుమార్‌తోపాటు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ, అధ్యాపక, ప్రజాసంఘాలనుంచి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జనవరి 19న నరసరావుపేటలో జరిగిన ఆత్మీయ సమావేశంలో 100మంది హాజరయ్యారు. యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు జి. విజయసారధి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ అభ్యర్ధి కె.ఎస్.లక్ష్మణరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.డి.గౌస్, కె.నాగమల్లేశ్వరరావు, ఎన్.తాండవకృష్ణ, డి.శ్రీనివాస రెడ్డి, ఎం.మనుమంతరావు, పి.ప్రేమ్‌కుమార్, పశ్చిమజిల్లా ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జనవరి 20న మంగళగిరిలో జరిగిన ఆత్మీయ సమావేశంలో మంగళగిరి ప్రాంతీయ శాఖలైన తుళ్ళూరు, తాడేపల్లి, మంగళగిరి (మండలం & పట్టణం) యుటియఫ్ బాధ్యులు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి కె.రవిచంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ అభ్యర్ధి కె.ఎస్.లక్ష్మణరావును గెలిపించాలని యుటియఫ్‌తో పాటు వివిధ ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయి.

జనవరి 30 పిడుగురాళ్ళలో ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు జి.విజయసారధి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. యుటియఫ్‌తోపాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1న మాచర్లలో మాచర్ల ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాకార్యదర్శి ఎస్.వి.ఎస్.నాగరాజు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. మాచర్ల, దుర్గి, వెల్దుర్తి మండలశాఖల నుండి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై లక్ష్మణరావుకు మద్ధతు ప్రకటించారు.

### ప్రజావాణిని వినిపించేవారిని శాసనమండలికి పంపాలి

**తెనాలి :** ఉద్యమ నాయకులు, ప్రజావాణిని సమర్ధవంతంగా వినిపించ గలిగిన అభ్యర్ధులనే శాసనమండలికి పంపించడం ద్వారా సమాజం లోని అన్ని వర్గాల ప్రజల సమస్యలను వినిపించే అవకాశం వుంటుం దని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు నక్కావెంకటేశ్వర్లు అన్నారు. తెనాలి ఎన్‌జిఓ హోమ్‌లో జనవరి 24న కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్ధి కె.ఎస్.లక్ష్మణరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. .



యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు మాట్లాడుతూ లక్ష్మణరావు గెలుపు ప్రజాఉద్యమాల గెలుపు అని, ఆయనకు రానున్న ఎన్నికలలో ప్రథమ ప్రాధాన్యతా ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ సభకు ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు అధ్యక్షత వహించారు.

ఎమ్మెల్సీ అభ్యర్ధి కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ తనను గెలిపిస్తే పిడిఎఫ్ ఎమ్మెల్సీలతో కలిసి అన్ని వర్గాల ప్రజల సమస్యలను శాసనమండలిలో వినిపిస్తానని అన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు చేస్తున్న పోరాటాలకు అండగా నిలుస్తానన్నారు. సిపిఎస్ రద్దుకోసం కృషి చేస్తానని తెలిపారు. ఇంటర్మీడియేట్ పెన్షనర్ల అసోసియేషన్ నాయకులు జి.నారాయణరావు, జూనియర్ కాలేజ్ లెక్చరర్ల సంఘం నుండి సమాధానరాజు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్, సిపిఎస్ యూత్ నాయకులు తిరుమలారెడ్డి, న్యాయవాదుల సంఘం నుండి స్టాలిన్, యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.డి.గౌస్, కె.నాగమల్లేశ్వరరావు, జిల్లా ఎన్నికల కన్వీనర్ ఎం. హనుమంతరావు, అమరావతి ప్లాట్స్ నాయకులు సిద్దయ్య, జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు బి.సాంబిరెడ్డి, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు మానవ హక్కుల నేత నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు, సిఐటియు నాయకులు నేతాజి, ప్రసాద్ తదితరులు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు గయాసుద్దౌలా, శాంత రావు, సాంబశివరావు, కేదార్‌నాధ్‌, హెచ్‌ఎం కుర్రు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

### కె.యస్.లక్ష్మణరావు గెలుపుకు కృషి చేయాలి

**దుగ్గిరాల :** రానున్న శాసనమండలి ఎన్నికలలో కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా కె.యస్.లక్ష్మణరావు గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు పిలుపునిచ్చారు. జనవరి 28న దుగ్గిరాలలో జరిగిన యుటియఫ్, ప్రజా సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి దుగ్గిరాల మండల శాఖ అధ్యక్షులు ఎం.ఏసుబాబు అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి గయాసుద్దౌలా మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల వరకు కార్యకర్తలు అవిశ్రాంతంగా పని చేయాలని, ప్రజా సంఘాలను కలుపుకొని లక్ష్మణరావు గెలుపుకు కృషి చేయాలని కోరారు.

ప్రజా సంఘాల నేతులు వల్లభనేని, సాంబశివరావు, స్టాలిన్, పరుశురాం మాట్లాడుతూ లక్ష్మణరావు గెలుపుకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు, జి.విజలయక్ష్మి, ఆర్.వి.ప్రసాద్, సంజీవరావు, ఉదయభాను, కరీముల్లా, ఫణి, నరసింహారావు, పి.శ్రీనివాసరావు, ప్రకాశరావు, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణా తరగతులు

## పశ్చిమగోదావరి జిల్లా

### మోడల్ డిఎస్‌సి-ఎస్‌జిటి పరీక్ష



**భీమవరం :** యుటియఫ్ పశ్చిమగోదావరి జిల్లా కమిటీ మోడల్ డీఎస్సీ ఎస్.జి. టి. పరీక్ష నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా భీమవరం పట్టణంలో పొట్టి శ్రీరాములు స్మారక బాలికోన్నత పాఠశాలనందు నిర్వహించారు. ఈ పరీక్షకు 61 మంది అభ్యర్థులు హాజరు కావడం జరిగింది.

ఈ డిఎస్‌సి–ఎస్‌జిటి మోడల్ టెస్ట్ పేపర్‌లు డి. సీతారామరాజు, భీమవరం మండల విద్యశాఖాధికారి వారిచే ఓపెన్ చేయించి పరీక్ష నిర్వహించారు.

అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జి. సుకుమార్ సౌజన్యముతో బహుమతులు అందజేశారు. యూటీఎఫ్ జిల్లాకార్యదర్శి మరియు డివిజన్ కన్వీనర్ సి.హెచ్.పట్టాభిరామయ్య, యుటిఎఫ్ నాయకులు శ్రీయుతులు కె.శ్రీరామకృష్ణ ప్రసాద్, జి.అబ్రహం, కవులూరి సత్యనారాయణ, టి.సురేష్, ఆర్.రాజేశ్వర శర్మ, కొల్లాటి సత్యనారాయణ, జె.ఎన్. వి.హనుమంతరావు, పి.రతన్ కుమార్, మోహన్ రావు, కవురు త్రిమూర్తులు, ఇర్ఫాన్, గుబ్బల దుర్గా భవాని ప్రసాద్, జి. మాణిక్యాలరావు, డేవిడ్ రాజు మరియు వీరవాసరం, పాలకోడేరు, కాళ్ల, ఉండి, ఆకివీడు భీమవరం మండలాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

### డిఎస్‌సి మోడల్ టెస్ట్



**పెద్దారవీడు :** యుటియఫ్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లాలో 10 కేంద్రాలలో డి.యస్.సి మోడల్ టెస్ట్ యస్.జి.టి. అభ్యర్థులకు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు పేపర్‌ను పెద్దారవీడు మండలశాఖ ప్రధానకార్యదర్శి వీరభద్రారెడ్డి, కోశాధికారి రాజేష్‌లు తయారు చేయడం జరిగింది. ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, పొదిలి, కంభం, గిద్దలూరు, దర్శి, అద్దంకి, చీరాల, కందుకూరులలో 936మంది పరీక్షకు హాజరయ్యారు జరిగింది. కనిగిరిలో మోడల్ టెస్ట్ నిర్వహణలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు యం.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ మాదిరి పరిక్షలు డి.యస్.సి నందు విజయం సాదించడానికి మరింతగా సహకరిస్తాయని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి షేక్.ఖాజారహంతుల్లా, జిల్లా ఆడిట్ కమీటి కన్వీనర్ యం.రాము మరియు ప్రాంతీయ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ ఖాజా నాయబ్ రసూల్, కాసు సురేంద్రరెడ్డి, పి.వి.రమణయ్య, జి.నాగిరెడ్డి, యన్.వి.నారాయణరెడ్డి, షేక్.అబ్దుల్ ఖాధర్ జిలాని, యన్.కె.షరీఫ్, వి.వెంకటేశ్వర్రెడ్డి, వి.మాధవరావు, కె.నాగేశ్వరరావు, ఎ.లక్ష్మణరావు, ఐ.కొండయ్య, సీనియర్ నాయకులు వి.మాలకొండరెడ్డిగార్లు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా

### యుటియఫ్ మెగాటాలెంట్ టెస్ట్‌కి అనూహ్యస్పందన




**కావలి :** యుటియఫ్ కావలిప్రాంతీయ మండలశాఖలు(కావలి పట్టణ, కావలిరూరల్, కొండాపురం, జలదంకి, బోగోలు) ఆధ్వర్యంలో, శ్రీ సాయి విద్యా సంస్థల అధినేత బి.అయ్యలరెడ్డి సౌజన్యంలో మెగాటాలెంట్ టెస్ట్ నిర్వహించారు. శ్రీ సాయి విద్యాసంస్థల విద్యార్థులచే ఏర్పాటు చేయబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సభకు యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు బి.శ్రీదేవి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోసమస్యలు తాండవిస్తున్నా కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా పనిచేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ యండవల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఇంటర్ వరకు అన్నిరాష్ట్రాలలో ప్రభుత్వమే ఉచిత విద్యను అందిస్తుంటే మన రాష్ట్రంలో అమలు కాకపోవడం దారణమన్నారు. అర్హతగల ఉన్నత పాఠశాలల్లో వెంటనే ప్రభుత్వము ఇంటర్ విద్యను ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.

శ్రీ సాయి విద్యాసంస్థల అధినేత బి.అయ్యలరెడ్డి మాట్లాడుతూ అత్యంత ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వపాఠశాలల్లో బోధిస్తున్నా కొండలు నలుపు అనేసామెత ప్రకారం తల్లిదండ్రులు ఆలోచిస్తూ అధిక ఖర్చులు వెచ్చిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి ప్రభుత్వరంగ సంస్థలు, విద్యాసంస్థలను నిర్వీర్యం చేసే ప్రభుత్వాలకు వ్యతిరేకంగా యు.టి.యఫ్ నిరంతరం పోరాడుతూనే వుంటుందని పేర్కొన్నారు. యుటియఫ్ రాష్ట్రకౌన్సిలర్ చలపతిశర్మ, రిటైర్డ్ డైట్ ప్రిన్సిపాల్ రామ్మూర్తిలు మాట్లాడుతూ మంచి ప్రణాళికతో ,క్రమశిక్షణతో పట్టుదలతో, కృషితో విద్యార్థులుబంగారు భవష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవకోటేశ్వరరావు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం యు.టి.యఫ్ చేసిన కృషిని వివరించారు. జిల్లా కార్యదర్శి పి.మాధవ, వికాసిని ఫౌండేషన్ బాధ్యులు అశోక్, జె.బి.కళాశాల చార్యులు శ్రీహరిలు మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో విలువ, సంపదలు పెంచుకోవడం సాధ్య పడుతుందని, అధ్భుతాలను సృష్టించవచ్చని వివరించారు. 1 నుండి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు భారీబహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, పి.యేసుదాసు, బోగోలు అధ్యక్షులు యం.ఆనంద్ జలదంకి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజేంద్ర సి.పియస్ జిల్లా బాధ్యులు రమణ,కొండాపురం ప్రధాన కార్యదర్శి వి.మాధవ,ఉపాధ్యక్షులు పి.చెన్నక్రిష్ణయ్య,జిల్లా బాధ్యులు పరమేశ్వరరావు,రమణమూర్తి,కావలి పట్టణ,రూరల్ ప్రధాన బాధ్యులు అధిక సంఖ్యలో యుటియఫ్ కార్యకర్తలు, విద్యార్థులు, వారితల్లిదండ్రులు, డైట్ ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు

## కుటుంబ సంక్షేమ పథక సంఘీభావ విరాళము



తర్లుపాడు మండలంలో పనిచేయుచు మరణించిన ప్రధానోపాధ్యా యులు యన్.వి.యన్. శర్మగారి సంతాప సభ జనవరి 26న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) మార్కాపురం నందు జరిగినది. ఈసమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు యస్.రవి పాల్గొని మాట్లాడుతూ శర్మ యు.టి.యఫ్‌కు విశేష సేవలు అందించి, విద్యార్థుల మరియు పాఠశాల అభివృద్ధికి పాటుపడ్డారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి, 1,50,000 రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. పెద్దారవీడు యం.ఇ.ఓ సి.హెచ్.వెంకటరెడ్డి, తర్లుపాడు యం.ఇ.ఓ డి.సుజాత, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, రాష్ట్రకౌన్సిలర్ ఆర్.యం.ఝాన్సీపాల్, తర్లుపాడు అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యన్.చంద్రశేఖరయ్య, సి.హెచ్.కృష్ణా రెడ్డి, ఆడిట్ కమీటి మెంబర్ వి.వెంకటరెడ్డి, యన్.జి.ఓ డివిజన్ నాయకులు శాస్త్రి పాల్గొన్నారు.

## వేతనాల కోసం ఉపాధ్యాయుల భిక్షాటన



మండపేట పురపాలక సంస్థ ఉపాధ్యాయుల జీతాల జాప్యాన్ని నిరసిస్తూ యుటియఫ్ మండల పేట శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మండపేట కలువపువ్వు సెంటర్ నందు భిక్షాటన చేపట్టారు. ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు అందించలేని పరిస్థితిలో మండపేట మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది ఉన్నారని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ మరియు మండపేట పట్టణశాఖ అధ్యక్షులు కె.గోపాలకృష్ణా రెడ్డి మాట్లాడుతూ పండుగ రోజులలో ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు కె.కృష్ణవేణి మాట్లాడుతూ ఉపాధ్యాయులను రోడ్డెక్కాల్సిన పరిస్థితి కల్పించిన అధికారులు ఇప్పటికైనా సమస్యను పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. భిక్షాటన ద్వారా వచ్చిన రూ.500/-నగదును స్థానిక అంధుల పాఠశాలకు అందించారు. యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.వి.రమణ, జిల్లా కార్యదర్శి పి. సురేంద్ర కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి.నరసారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు డి.ఏడుకొండలు, మండపేట పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి పి.రామ చంద్రారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జె.వి.వి. సుబ్బారావు, మండపేట రూరల్ మండల శాఖ బాధ్యులు జి. శ్రీనివాస రావు, జి.రాజు, డి.శ్రీనివాసరావు, మండపేట పట్టణశాఖ బాధ్యులు జె.విశ్వాస్‌కుమార్, జి.శ్రీరామ కృష్ణ, కె.సూర్యప్రకాష్, జి.నారాయణ రావు, కె.అనసూయ, జి.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు కార్యాలయ స్థలం కొనుగోలు

కందుకూరు పట్టణంలో యు.టి.యఫ్ కార్యాలయమునకు స్థలాన్ని ప్రధాన రహదారికి దగ్గరగా ఆర్.డి.ఓ కార్యాలయ వెనుకభాగంలో 144 చదరపు గజాలు 10లక్షల 8వేల రూపాయ లకు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ అవసరమైన విరాళాన్ని తక్కువ సమయంలో ప్రాంతీయ శాఖలు కృషిచేసి ఉపాధ్యాయుల నుండి సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కిలారి.వెంకటేశ్వర్లు, వి.సాంబశివ రావు, యం.లెనీనా, సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు, టి.వి.వి.కృష్ణకుమార్, సి.హెచ్.ఉమా మహేశ్వరరావు, ఆడిట్ కమీటి సభ్యులు జి.మధు సూదనరావు, పి.జాన్ విలియం. సంక్షేమ పథక డైరెక్టర్ యం.తిరుపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రీబాయిపూలే జయంతి సభలు

**శ్రీకాకుళం జిల్లా**

### సావిత్రిబాయిపూలే ఆశయాలను కొనసాగిద్దాం



ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతి జిల్లాస్థాయి సభను శ్రీకాకుళం నగరంలోని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ జయంతి సభకు యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి అధ్యక్షత వహిస్తూ 44% వున్న మహిళా ఉపాధ్యాయులు ఉద్యమాల్లో కూడా అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వాగ్దేవి ప్రసంగిస్తూ సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొని మహిళా ఉపాధ్యాయులు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్ ప్రసంగిస్తూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణలో, మహిళా ఉపాధ్యాయులు నాయకత్వం వహించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయిపూలే అవార్డు గ్రహీత ఉషారాణిని సత్కరించడం జరిగింది.

యుటియఫ్ మహిళా విభాగం జిల్లా కన్వీనర్ వసుందర నాయకులు ఎర్రమ్మ, సుశీల, తవిటమ్మ, లలిత, శాంతిప్రియ తదితరులు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి యండ ఉమాశంకర్‌లు సందేశాలిచ్చారు.

**శ్రీకాకుళం నగర శాఖ :**



జనవరి 3న శ్రీకాకుళం నగర యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి సభను ఘనంగా నిర్వహించారు. నగరశాఖ కార్యదర్శి శాంతిప్రియ అధ్యక్షతన జరిగిన సభలో శ్రీకాకుళం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి పగడాలమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని సావిత్రిబాయి ఆశయాల కొరకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వాగ్దేవి, జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మిలు ప్రసంగిస్తూ ప్రథమ మహిళా ఉపాధ్యా యిని సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో సీనియర్ ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు తవిటమ్మను సత్కరించారు. జయంతి సభలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్, రాష్ట్ర కమిటీ సభ్యులు చౌదరి రవీంద్ర, జిల్లాకార్యదర్శి పి.సూర్యప్రకాష్, శ్రీకాకుళం నగరశాఖ నాయకులు మోహన్, చిన్నవాడు, రమణికుమారి 60మంది మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**శ్రీకాకుళం రూరల్ మండల శాఖ :**



రాగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు సావిత్రి బాయిపూలే జయంతి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఎస్.నీరజ, యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి, ఉపాధ్యాయులు ఎ.జయలక్ష్మి, ఓ.తేజమణి, ప్రియదర్శిని, అరుణ, రంగారావు, గోవిందరావు, త్రినాధరావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**లావేరు :** శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం అదపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతి సభను ప్రధానోపాధ్యాయుడు వి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్, మహిళా ఉపాధ్యాయులు రాజేశ్వరి, రాణి, శైలజ, ఉపాధ్యాయులు జగన్నాధరావు, రంగనాయకులు, మురళీ, ముకుందరావులు సందేశాలిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారావు, నాగరాజు, లక్ష్మణరావు, కామేశ్వరరావు, ఉదయ్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

**కొత్తూరు :** మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండల యుటియఫ్ ఆధ్వర్యంలో నివగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఘనంగా నిర్వహించడమైనది. మండల సహాధ్యక్షులు స్వర్ణలత అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా హాజరైన యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు బి.ధనలక్ష్మి ప్రసంగిస్తూ సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకొని మహిళా ఉపాధ్యాయులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

మండల విద్యాశాఖాధికారి త్రినాధరావు, ప్రధానోపాధ్యాయులు జి.కృష్ణారావు, డి.ఎల్.నరసింహం, కొత్తూరు కెజిబివి స్పెషల్ ఆఫీసర్ లలిత, యుటియఫ్ జిల్లా ఆడిట్ కన్వీనర్ జి.మాధవరావు, మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బోడ శ్రీను, బర్రి పురుషోత్తం, గౌర వాధ్యక్షులు దార రాజులు ప్రసంగించారు.

మండలంలోని అన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న 75మంది మహిళా ఉపాధ్యాయులను యుటియఫ్ ఘనంగా సన్మానించారు. మహిళా నాయకులు ఆదిలక్ష్మి, స్వర్ణలత, జి.శ్రీదేవి, లావణ్య, కామేశ్వరి, రమణి, ఝాన్సీలు ప్రసంగించారు. పిండి లక్ష్మణరావు, బట్టసంతోష్, భుజంగరావు, విజయకుమార్, బాలకృష్ణ, ఎం.రమణయ్య, ఎం.చంద్రమోహన్, తీడ శ్రీను తదితరులు నాయకత్వం వహించారు. 120మంది ఉపాధ్యాయులు, 400పైగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**విజయనగరం జిల్లా**

## విస్తృతంగా సావిత్రీబాయిపూలే జయంతి సభలు

**రామభద్రపురం :** మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో విమెన్ టీచర్స్ సబ్ కమిటీ కన్వీనరు కస్తూరి అధ్యక్షతన జరిగిన సదస్సులో జిల్లా డిఇఓ నాగమణి, యుటియఫ్ రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ కె.విజయగౌరి పాల్గొని ప్రసంగించారు. మహిళా టీచర్లకు మార్గదర్శి సావిత్రీ అని. ఆమె వారసులం కావాలని, ఇప్పటికీ విద్యకు దూరంగా వేల సంఖ్యలో బాలబాలికలు ఉన్నారని, బాల్య వివాహాలు జరుగు తున్నాయని, సామాజిక రుగ్మతలకు దూరంగా సమాజాన్ని చైతన్య వంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల ఎంఇఓ తిరుమల ప్రసాద్, సీతానగరం, గజపతి నగరం మహిళా ఎంఇఓలు సూరి దేముడు, విమలకుమారి, పాఠశాల హెచ్ఎం శంకరరావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి ప్రసన్నకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజామణి, జిల్లా కన్వీనర్ రాధాభవాని, యుటియఫ్ నాయకులు కేశవరావు, జ్యోతి, సుందరి, గీత, శ్రీదేవి 110మంది మహిళా టీచర్లు, 300మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

**పార్వతీపురం :** సావిత్రిభాయిపూలే జయంతి సదస్సు పార్వతీపురం డివిజన్ కన్వీనర్ కె.జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో రాష్ట్ర కన్వీనర్ కె.విజయగౌరి, ప్రముఖ కవి గంటేడ గౌరు నాయుడు, హిందీ కాలేజీ ప్రిన్సిపల్ ఎం.శ్రీరాములు, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.మురళీమోహన్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీదేవి,రచయిత పక్కి రవీంద్ర పాల్గొని ప్రసంగించారు.

**సాలూరు :** పెన్షనర్ల భవనంలో మండల కన్వీనర్ లక్ష్మి అధ్యక్షతన జరిగిన సదస్సులో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రాజామణి, జిల్లా కార్యదర్శి బి.విజయ్‌కుమార్, నాయకులు సింహా చలం, రమేష్, మన్మధరావు, సూర్యకుమారి, శాంతి, బేగంలు పాల్గొని ప్రసంగించారు.

**విజయనగరం :** జిల్లా కేంద్రంలో సబ్ కమిటీ జిల్లా కన్వీనర్ సిహెచ్.రాధాభవానీ అధ్యక్షతన సభ జరిగింది. సభలో రాష్ట్ర కార్యదర్శి డి.రాము, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.శేషగిరి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, అధ్యక్షులు రమేష్ పట్నాయక్, కోశాధికారి జె.వి.ఆర్.ఈశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ జి. నిర్మల, కుసుమన్న, కో-కన్వీనరు మాధవీలత, నాయకులు శ్రీదేవి, వెంకటలక్ష్మి, అప్పలకొండ తదితరులు పాల్గొని సావిత్రీబాయిపూలే జీవిత చరిత్ర గురించి మాట్లాడారు.

**కొత్తవలస :** మండల కేంద్రంలో జిల్లా సహాధ్యక్షులు జి.పార్వతి, మండల కమిటీ నాయకులు నిర్మల, విజయగౌరి, శ్రీదేవి, వెంకట నాయుడులు పాల్గొన్నారు. జిల్లా డిఇఓ పాల్గొన్నారు.

గుర్ల, గరివిడి, పూసపాటిరేగ, తెర్లాం, దత్తిరాజేరు, గజపతి నగరం, భోగాపురం, జామి, మక్కువ మండల కేంద్రాలలో, 87 హైస్కూల్సులో, 20 మండల కేంద్రాలలో, 2 డివిజన్ కేంద్రాలలో, జిల్లా కేంద్రంలో ఒక డైట్ కాలేజీలో నిర్వహించారు.

**తూర్పుగోదావరి జిల్లా**

## మహిళల హక్కులకై పోరాడాలి



తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే ఆశయాల సాధనకోసం మహిళా ఉపాధ్యాయులు పోరాడాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి ఎన్. అరుణకుమారి పిలుపునిచ్చారు. జనవరి 12న జిల్లా ప్రజాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, రావులపాలెంనందు యుటియఫ్ తూర్పు గోదావరి జిల్లా సహాధ్యక్షురాలు మరియు మహిళా సబ్ కమిటీ కన్వీనర్ యం.విజయగౌరి అధ్యక్షతన సావిత్రిబాయిపూలే జయంతో త్సవాలలో భాగంగా జరిగిన మహిళా చైతన్య సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. అధ్యక్షోపన్యాసంలో విజయగౌరి సావిత్రిబాయిపూలే చరిత్రను తెలియజేశారు. ప్రధాన వక్తగా హాజరైన యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి మాట్లాడుతూ ఆనాటి సమాజంలో ఉన్న దురాచారాలను పారదోలడానికి భర్తతో కలిసి అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. నేటి సమాజంలోని సమకాలీన పరిణామాలపై స్పందించడమే పూలేకి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు.

యుటియఫ్ పూర్వ అధ్యక్షులు ఐ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పూలే చరిత్ర తెలుసుకోవడం అంటే ఆనాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకోవడమే అన్నారు. సాంప్రదాయాల గోడలు బద్దలుకొట్టి ఆనాటి సమాజంలో మహిళల కోసం పాఠశాలలు నడపడమంటే సామాజిక మార్పుకోసం చేసిన విప్లవాత్మక చర్య అన్నారు. జిల్లా కార్యదర్శి ఇ.శ్రీమణి మాట్లాడుతూ 200 సం॥ల క్రితమే సమాన అవకాశాల కోసం, మహిళా హక్కుల కోసం పోరాడిన ధీర వనిత పూలే అన్నారు.

ఈ సదస్సులో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పి.సుబ్బరాజు, బిహెచ్.వి.యస్.సాయిరాం, యుటియఫ్ జిల్లా బాధ్యులు సిహెచ్.వి. రమణ, టి.కామేశ్వరరావు, వి.సోనీ, జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, వై.మురళీమోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.వి.రత్నకుమారి, రాష్ట్ర కౌన్సిలర్లు బి.సుమశ్రీ, పి.ఎస్.శిరోమణి, ఐడికెడి రాజేశ్వరి, జిల్లా కుటుంబ సంక్షేమ పథకం కార్యదర్శి కొప్పిశెట్టి శ్రీనివాస్, కె.అర్జునరావు, రావులపాలెం మండలశాఖ అసోసియేట్ అధ్యక్షు రాలు పి.నిర్మలకుమారి, ఎ.ఉమాకాంతం తదితరులు పాల్గొన్నారు.

## తొలి మహిళా ఉపాధ్యాయురాలు

**మామిడికుదురు :** సావిత్రీబాయిపూలే 188వ జయంతి వేడుకలు యుటియఫ్ మామిడికుదురు మండలశాఖ ఆధ్వర్యంలో ఎన్.నాగ దేవి అధ్యక్షతన మొగలికుదురులో నిర్వహించారు. ముందుగా సావిత్రీ బాయిపూలే చిత్రపటానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని ఎం.సుహాసిని పూలమాలవేసి నివాళులర్పించారు. ఎన్.నాగదేవి తన

అధ్యక్షోపన్యాసంలో సావిత్రీబాయిపూలే జీవిత ముఖ్య ఘట్టాలను గుర్తుచేస్తూ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రీభాయి బాలికా విద్యావ్యాప్తికి చేసిన కృషిని వివరించారు. ఎం.సుహాసిని మాట్లాడుతూ తన భర్త అయిన జ్యోతిరావుపూలే సహకారంతో సావిత్రీబాయిపూలే బాల్య వివాహాలు నిరోధించుటకు, బాలికా విద్యను ప్రోత్సహించుటకు 20 పాఠశాలలు స్థాపించి తొలి మానవతామూర్తిగా ఎన్నో సేవలందించారని సందేశమిచ్చారు. ఎ.ఆదిలక్ష్మి, బి.వెంకటరమణ, ఎం.కొండయ్య, జి.మురళీకృష్ణ, కె.సత్యనారాయణ తన ఉపన్యాసంలో ఆనాటి సామాజిక కట్టుబాట్లను, దురాచారాలను రూపుమాపటానికి తొలి చైతన్య దీపికగా సావిత్రీబాయి సేవలను గుర్తు చేశారు. కె.జయంతి, ఎన్.వరలక్ష్మి మహిళాభ్యుదయ గేయాలను ఆలాపించారు. ఎం.సరోజిని, కె.ఎస్.వి.లక్ష్మి తదితరులు సందేశాలిచ్చారు. ఎం.సుహాసినిని మహిళలు సన్మానించారు. కె.శ్రీనివాసు వందన సమర్పణ చేశారు.

## కృష్ణా జిల్లా

### మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు



**గుడ్లవల్లేరు :** భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీభాయిపూలే జయంతి ఉత్సవాలు యుటియఫ్ గుడ్లవల్లేరు మండల శాఖ ఆధ్వర్యంలో కవుతరం ఉర్దు యు.పి. స్కూల్‌నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యుటియఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జె.ఝాన్సీ మాట్లాడుతూ ఆనాటి సమాజపు కట్టుబాట్లు, సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించిన సంఘ సంస్కర్త సావిత్రీ బాయి అన్నారు. మండల కార్యదర్శి ఎ.వి.వరలక్ష్మి మాట్లాడుతూ ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.యల్.శ్రీనాథ్, మండల ప్రధాన కార్యదర్శి కె.రత్నం, మండల సహాధ్యక్షురాలు కె.టాని, ఏపియుటిఏ అసోసియేషన్ నాయకులు మహ్మద్ ఇర్ఫానుల్లా, మహిళా ఉపాధ్యాయినీలు ఎస్.గంగాభవాని, శైలజ, ఎం.మాధవరావు, రహమాన్ అధితక సంఖ్యలో మహిళలు పాల్గొని సావిత్రీబాయిపూలేకి నివాళులర్పించారు.

### భారత తొలి ఉపాధ్యాయిని



**కలిదిండి :** సావిత్రిబాయి పూలే జయంతిని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, కృష్ణాజిల్లా, కలిదిండి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆవిడ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. మండలంలోని 19 మంది ఉపా ధ్యాయినిలను గౌరవించుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ బి ప్రసన్న కుమారి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే సురేష్, మధు బాబు మరియు జిల్లా కార్యదర్శి పి వి సాగర్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, వై వెంకటేశ్వరరావు, ఏ రాజమోహన్, శంకరం, యేసు రాజు, రంగనాయకులు, లక్ష్మణస్వామి రామాంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### బాలికా విద్యకు కృషి చేసిన మహిళ



**గుడివాడ :** యుటియఫ్ గుడివాడ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌జిఓ హోంనందు జిల్లా ఉపాధ్యక్షులు టి.సీతారామయ్య అధ్యక్షతన సావిత్రీబాయిపూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యుటియఫ్ రాష్ట్ర పి.బాబురెడ్డి మాట్లాడుతూ బాలికా విద్య గురించి సావిత్రీబాయిపూలే చేసిన కృషి చాల గొప్పదని, ఆనాటి కుల, మత, లింగ వివక్షతలకు ఎదురొడ్డి, బాలికలు చదువుకోవడంతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని విశ్వసించి సుమారు 50కిపైగా బాలికా విద్యాలయాలను స్థాపించి సమాజానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

## గుంటూరు జిల్లా

### సావిత్రిబాయి జయంతి వేడుకలు

జనవరి 6న గుంటూరులో సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా సహాధ్యక్షులు మరియు మహిళా సబ్ కమిటీ కన్వీనర్ బి.ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ఇంగ్లీషు ప్రొఫెసర్ రత్న శీలామణి ముఖ్య అతిథిగా వచ్చారు. రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, డా॥ డి.నళినీదేవి, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అతిథులుగా వచ్చారు. ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఈనాడు సామాజిక పరిస్థితులకు సావిత్రీబాయిపూలే ఆశయాలను వర్తింపచేస్తూ వాటిని సాధించడానికి కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. జిల్లా మహిళా సబ్ కమిటీ కన్వీనర్ బి.ఆదిలక్ష్మి, కో–కన్వీనర్లు ఏ.ఎన్.కుసుమకుమారి, ఎం.డి. షకీలాబేగంతోపాటు మండల శాఖల సహాధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంతోపాటు 45 ప్రాంతాలలో సావిత్రిబాయి జయంతి కార్యక్రమాలు జరిగాయి.

## ఆదర్శ ఉపాధ్యాయిని సావిత్రిబాయి



**తెనాలి :** సావిత్రీబాయిపూలే భారత తొలి మహిళా ఉపాధ్యాయినిగా, మహిళా అభ్యదయవాదిగా, చేసిన సేవలు నేటి తరాలకు ఆదర్శం కావాలని యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి అన్నారు. తెనాలి ప్రాంతీయ కార్యాలయంలో జనవరి 6న జరిగిన సావిత్రిబాయి జయంతి వేడుకలలో ఆమె పాల్గొన్నారు. సమావేశానికి వి.సూర్యకుమారి అధ్యక్షత వహించారు. ఆదిలక్ష్మి మాట్లాడుతూ సావిత్రిబాయి జయంతిని యుటియఫ్ జరగడం ప్రారంభించిన తర్వాతే ప్రభుత్వంకూడా జరపడం ప్రారంభించిందన్నారు.

ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు మాట్లాడుతూ సావిత్రిబాయి సేవలే నేటి మహిళలకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు. జనవిజ్ఞానవేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.సాంబిరెడ్డి మాట్లాడుతూ మహిళలలో వచ్చే సాధారణ మార్పులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జి.విజయలక్ష్మి, రజని, సునీత, సుగుణకుమారి, లక్ష్మీదేవి, పుణ్యవతి, మాధవీలత, పి.సౌజన్య, టి.అరుంధతి, సిహెచ్.చంద్రిక, అనిత, జిల్లా కార్యదర్శులు గయాసుద్దౌలు, శాంతారావు, కె.సాంబశివరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.కేదార్‌నాద్, చాన్‌భాషా, నేతాజి, సూర్యప్రకాశరావు, కె.వి.ఎస్.ఎన్.కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, దేవదాసు, వీరాంజనేయులు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రకాశం జిల్లా

## భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు

సంఘ సంస్కర్త, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతిని జనవరి 3వ తేది రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకాశం జిల్లాలో యు.టి.యఫ్ మహిళా విభాగం నిర్వహించడం జరిగింది. జిల్లాలో 10 కేంద్రాలలో సావిత్రి బాయి పూలే జయంతి సభలను జనవరి 3,4,5 తేదీలలో నిర్వహించారు.



దర్శి కె.జి.బి.వి లలో జరిగిన సావిత్రీ బాయి పూలే జయంతి కార్యక్రమానికి కె.జి.బి.వి స్పెషల్ ఆఫీసర్ వై.రమాదేవి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉషా మాట్లాడతూ నేటిమహిళా టీచర్లు సావిత్రీబాయిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లాకార్యదర్శి యం.యలమందారెడ్డి, మండలశాఖ అధ్యక్షులు బి.బాస్కరరెడ్డి, ప్రధానకార్యదర్శి యు.పెంచలయ్య, కోశాధికారి పి.రామాంజనేయులు, జిల్లా కౌన్సిలర్ కె.శాంతికుమారి ఉపాధ్యాయినులు విద్యార్థినులు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా

## ప్రధాన సోపానం 'విద్యే'




**గూడూరు :** సావిత్రిబాయిపూలే 188వ జయంతిని నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం గూడూరు నందు ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా కార్యదర్శి జి.సుధీర్ అధ్యక్షతన జయంతి సభను నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ మానవాళి అభివృద్ధి సాధించాలంటే దానికి ప్రధాన సోపానం 'విద్యే' అని ఆనాటి పరిస్థితులలో కృషి చేసిన ధీరోదాత్తిణి "సావిత్రి బాయిపూలే అని కొనియాడారు. సామాజికంగా అణగద్రొక్కబడుచున్న అన్ని వర్గాలలో ఉన్న ఆడవారి విద్యకు ఎనలేని కృషి చేసినారని కొనియాడారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నెల్లూరు జిల్లా సహాధ్యక్షులు ఎ.విజయకుమారి మాట్లాడుతూ పార్లమెంట్‌లో మహిళా బిల్లును పాస్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.వాసుదేవరావు మాట్లాడుతూ యుటియఫ్ సంఘం మహిళా ఉపాధ్యాయినీలను చైతన్యపరచటంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలియజేశారు. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.అనిల్‌కుమార్, ప్రాంతీయ మహిళా కన్వీనర్ శివకళ, ప్రాంతీయ గూడూరు, గూడూరు (టౌన్), చిల్లకూరు, మనుబోలు మరియు సైదాపురం బాధ్యులు ఏ.రవి, రాధకృష్ణంరాజు, కె.బాలు, ఎస్.ప్రాణేష్, డి. శివాజి, దయాకర్, మోహన్ మరియు సురేంద్ర, 35మందిపైగా మహిళా ఉపాధ్యాయినీలు మొత్తంగా 60మంది పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయినీలకు ఆదర్శం



**కోట :** సావిత్రి బాయి పూలే జయంతి సభ ఘనంగా జరిగినది. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా మహిళా కన్వీనర్ వి.రమాదేవి మాట్లాడుతూ యుటియఫ్ సభ్యులు సామాజిక స్పృహ కలిగి, పాఠశాలలో బాలిక విద్య ప్రోత్సహించాలని, వారిలో ప్రశ్నించే తత్వం పెంపొందించాలని కోరారు. జిల్లా కార్యదర్శి యస్.కె.నుమాయిష్ మాట్లాడుతూ సావిత్రి పూలే జీవితం మహిళా ఉపాధ్యాయినులకు ఆదర్శమని ఆమె చూపిన బాటలో నడవడమే ఆమెకు ఘన నివాళి అని అన్నారు. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఐ.మస్తానయ్య మాట్లాడుతూ స్త్రీ విద్యపై నిషేధం ఉన్నకాలంలో స్త్రీలు చదవాలని క్రుషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయిపూలే అన్నారు.

ఈ సందర్భంగా మండలంలోని మహిళా ఉపాధ్యాయినులు బి.వాసంతి, యల్.రాజేశ్వరి, ఆర్.మరియమ్మ సన్మానించారు. అధ్యక్షులు రంతుల్లా, గౌరవాధ్యక్షులు రమణారెడ్డి, ప్రధానకార్యదర్శి మనోహర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోట మండల మహిళా కన్వీనర్ కె.ప్రమీల, జిల్లా కౌన్సిలర్ డి.వేళాంగణమ్మ, మండల కార్యదర్శి యన్.చంద్రలీల మరియు కోట మండలం ఉపాధ్యాయినులు, కోట,వాకాడు,చిట్టమూరు మండల కార్యకర్తలు 60మంది హాజరైనారు.

**కర్నూలు జిల్లా**

### మహిళల విద్యకు సావిత్రీబాయి కృషి



**కర్నూలు సిటీ:** సావిత్రీబాయిపూలే మహిళల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి అన్నారు. సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను స్థానిక ఇందిరా గాంధీ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్లో యుటియఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేడుకల్లో సంఘం మహిళ విభాగం అధ్యక్షురాలు శాంతి ప్రియ, మాధవీలత, ఏపిఎస్పి బెటాలియన్ డిఎస్పి మహబూబ్ బాషా, యుటియఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### సమాజాభివృద్ధికి కృషిన సావిత్రీబాయిపూలే



అనంతపురం జిల్లాలో సావిత్రీబాయిపూలే జయంతిని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాశాల, కె.జి.బి.వి. పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. భర్త జ్యోతిరావ్‌పూలేతో పాటు సమాజానికి ఆమె చేసిన సేవ, ఉపాధ్యాయురాలుగా ఆమె భరించిన కష్టాలు, అనుభవాలు, సత్యశోధక సమాజస్థాపన తదితర అంశాలను వివరించడమైనది. ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళ అభివృద్ధిపథంలో నడవాలని తెలపడమైనది.

శింగనమలలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, సనపలో నాగేంద్రబాబు, ఉరవకొండలో జిల్లా అధ్యక్షులు యం.సుధకర్, రామప్పచౌదరి, గార్లె దిన్నెలో సహాధ్యక్షులు సరళ, రోటరీపురం, రేగడి కొత్తూరు, అనంత పురంలో జిల్లా ప్రధానకార్యదర్శి రమణయ్య, కనగాలపల్లిఓ కోశాధికారి సాయినాధ్‌బాబు, బత్తలపల్లిలో నాగేంద్ర, రాయదుర్గంలో వెంకట్రామిరెడ్డి, పెద్దపపూర్, జూటూర్‌లో రఘురామయ్య, మడకశిర, గుడిబండలో నరసింపాప్ప, మాలింగప్ప, కాకుంట్లలలో దేవేంద్రమ్మ, ప్రమీల, బండమీదపల్లిలో అనిల్‌కుమార్, యర్రగుంట్ల, కృష్ణా పురం, మార్తాండాలలో కోటీశ్వరప్ప, ముదిరెడ్డిపల్లి, హిందుపూరంలో ఓబులేసు, అశ్వతప్ప, శెట్టూరు, బ్రహ్మి సముద్రములలో ఈశ్వరయ్యలు పాల్గొన్నారు.

### జిల్లా కాలెండర్ ఆవిష్కరణ

జాతీయ నాయకుల చిత్రాలతో ముద్రించిన యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా క్యాలెండర్‌ను జనవరి 23వ తేదీన కాకినాడ యుటియఫ్ హోమ్‌నందు సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు, పి.పుల్లయ్యలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర బాధ్యులు జి.ప్రభాకరవర్మ, కె.సత్తిరాజు, జిల్లా బాధ్యులు సిహెచ్.వి. రమణ, డి.వి.రాఘువులు, టి.కామేశ్వరరావు, టి.వి.జి.జి.ఆర్. చక్రవర్తి, పెంకే వెంకటేశ్వరరావు, యస్. జ్యోతిబసు, జోగా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయినీలకు ఆదర్శం సావిత్రీబాయిపూలే



**ధర్మవరం :** బడుగు బలహీన వర్గాల ఆడపిల్లలకు వేగుచుక్క భారత తొలి ఉపాధ్యాయినీ సావిత్రీబాయిపూలే నేటితరం ఉపాధ్యాయినులకు ఆదర్శం అని యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ధర్మవరం పట్టణం కొత్తపేట బాలికల ఉన్నత పాఠశాలనందు పట్టణ ఉపాధ్యక్షురాలు మేరి వరకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంనకు జిల్లా గౌరవాధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అని వర్గాల మహిళ విముక్తి కోసం, స్త్రీలకు విద్య మానవ హక్కులు వుండాలని గళం విప్పిన సావిత్రీ బాయిపూలే అందరికీ ఆదర్శమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక యుటియఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, లక్ష్మమయ్య, హరికృష్ణ, రాంప్రసాద్, హరిశంకర్, శంకర్ ఆదిరెడ్డి, నాగేంద్రకుమార్, శైలజ, దుర్గ, నాగేంద్రమ్మ, సాయిగణేష్, విశ్రాంత ఉపాధ్యాయుడు జయసింహా తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత సమ్మెకు మద్దతు

## శ్రీకాకుళం జిల్లా

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా సమ్మె



జనవరి 8,9తేదీలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వ్యతిరేకంగా జరిగిన అఖిలభారత సమ్మెకు మద్దతుగా శ్రీకాకుళం లో జరిగిన ర్యాలీలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు. రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొందూరు అప్పారావు, రెడ్డి మోహనరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్ కిషోర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, జిల్లా కార్యదర్శి యండ ఉమాశంకర్, రెండవ రోజు కలెక్టర్ కార్యాలయం వరకు వేలాది మందితో భారీర్యాలీ అనంతరం కలెక్టరేట్ ఎదుట సభను సిఐటియు అధ్యక్షులు కె.శ్రీనివాస్ నిర్వహించారు. యుటిఎఫ్ నుంచి రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ రెడ్డి మోహనరావు సందేశాలు ఇచ్చారు.

## కృష్ణా జిల్లా

**గుడ్లవల్లేరు :**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు మండల కేంద్రంలో యుటియఫ్ అంగన్‌వాడి ఆశ వర్కర్లు, గ్రామ సేవకులు వందల సంఖ్యలో జనవరి 8,9 తేదీలలో సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెకు మద్దతుగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.యల్. శ్రీనాథ్ మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీనివాస రావు, దేవసహాయం, సిఐటియు మండల అధ్యక్షులు పి. జయలక్ష్మి, యుటియఫ్ నాయకులు బి.శ్రీనివాస్, రత్నం, వివిధ ప్రజా సంఘ నాయకులు బి.వి.శ్రీనివాసరావు, కె.చందన, ఎం.జగన్, పి.రమాదేవి, ఎన్.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరశిస్తూ జనవరి 8,9 తేదీలలో దేశవ్యాప్తంగా జరుగుతున్న అఖిలభారత సమ్మెకు యుటియఫ్ మద్దతు తెలియజేస్తున్నదని కృష్ణి జిల్లా యుటియఫ్ ఉపాధ్యక్షులు టి.సీతారామయ్య, జిల్లా కార్యదర్శులు నీలం ప్రభాకర్, కె.ఎల్.శ్రీనాథ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

## నెల్లూరు జిల్లా

### అఖిలభారత సమ్మెకు సంఘీభావం



జనవరి 8వ తేదీన జరిగిన అఖిలభారత సమ్మెకు మద్దతుగా నెల్లూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో, ర్యాలీల్లో యూటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు. నెల్లూరులో జరిగిన ర్యాలీలో రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. మస్తానయ్య, ఎన్. నవకోటేశ్వరరావు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు యుటిఎఫ్ పక్షాన సందేశం ఇచ్చారు. కావలి లో జరిగిన ర్యాలీలో రాష్ట్ర సహాధ్యక్షులు శ్రీదేవి, గూడూరు, సూళ్లూరుపేట, ఆత్మకూరు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో చంద్రశేఖర్, రాజశేఖర్, సుధీర్, వాసుదేవరావు, శివ ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### సార్వత్రిక సమ్మెకు మద్దతు, సంఘీభావ ర్యాలీ



యుటియఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ చేయడమైనది. జనవరి 8,9 తేదీలలో చేస్తున్న సార్వత్రిక సమ్మెకు యుటియఫ్ మద్దతు, సంఘీభావం తెలియజేసింది. ఈ సందర్భంగా ర్యాలీనుద్దేశించి రాష్ట్ర కార్యదర్శి జిలాన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా మద్దతు ప్రకటించామన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి. రమణయ్యలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయడము లేదని అన్నారు.

ఈ ర్యాలీలో సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు, సహాధ్యక్షురాలు సరళ, కోశాధికారి సాయినాథ్, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, రామప్పచౌదరి, మాలింగప్ప, ఆడిట్ కన్వీనర్ అనిల్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్స్ కోటేశ్వరప్ప, దేవేంద్రమ్మ, గోపాల్, హెన్రీ, మహబూబ్ ఖాన్, శేషు, శీనా, కొండప్ప, సురేష్, రామకృష్ణ, లింగమయ్య, ఓబులేసు, వెంకట్రాముడు, అహోబులేసు, సుబ్బ రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి మోడల్ టెస్ట్ పేపర్స్ పంపిణీ



**గుడ్లవల్లేరు :** యుటియఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలం లోని వడ్లమన్నాడు, కవుతరం, విన్నకోలు, అంగలూరు, డొలిపర్రు, గుడ్లవల్లేరు ప్రభుత్వ పాఠశాలల్లోని ఎస్ఎస్సి విద్యార్థులకు దాతలు కొమ్మన బోయిన సత్యనారాయణ (గుడ్లవల్లేరు), తలశిల బాలకృష్ణ (నాగాయలంక) వారి సహకారంతో యుటియఫ్చే ప్రచురించిన ఎస్ఎస్సి మోడల్ టెస్ట్ పేపర్స్ ఉచితంగా అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యుటియఫ్ సామాజిక స్పృహలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 10వ తరగతి పేద విద్యార్థుల కోసం నిష్ణాతులైన అధ్యాపకులచే మోడల్ పేపర్లు తయారు చేసామన్నారు. ఈ మోడల్ టెస్ట్ పేపర్స్ విద్యార్థులు ఉప యోగించుకుని ఎస్ఎస్సి పరీక్షలలో ఎక్కువ మార్కులు పొందాలని, అలాగే పుస్తకాలు వితరణ చేసిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వడ్లమన్నారు, కవుతరం, విన్నకోట, అంగలూరు ప్రధానో పాధ్యాయులు సిహెచ్.నాగేశ్వరరావు, విజయకుమారి, బాలాజి, రత్నప్రభ, రాఘవేంద్రరావు, యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు టి.సీతారామయ్య, జిల్లా కార్యదర్శులు కె.యల్.శ్రీనాథ్, ఎన్.ప్రభాకర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.శ్రీనివాస్, కె.రత్నం, యుటియఫ్ నాయకులు జి.శ్రీనివాసరావు, యం.మాధవరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు యల్.నరేంద్ర మరియు దాతలు కొమ్మబోయిన సత్యనారాయణ పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### 10వ తరగతి పుస్తకాలు ఆవిష్కరణ

ప్రభుత్వ పాఠశాలలో 10వ తగరతి చదువుచున్న మైనార్టీ విద్యార్థులకు మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు ముద్రించిన మెటీరియల్ను యుటియఫ్ జిల్లాశాఖ కార్యాలయంలో నాయకులు విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య మాట్లాడుతూ జిల్లా కార్యవర్గ సభ్యులు మహబూబ్ఖాన్ ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్ర మైనార్టీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ సంప్రదించి, పుస్తకాలను తెప్పించినందుకు జిల్లాశాఖ ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేసిందన్నారు. సీనియర్ నాయకులు నాగేంద్ర బాబు, జిల్లాకార్యదర్శి నాగేంద్ర, జిల్లా కోశాధికారి సాయినాథ్ బాబు, ఆడిట్ కన్వీనర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్/ఎన్పిఎస్ రద్దుకై భారీ క్యాండిల్ ర్యాలీ




అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణమునందు జనవరి 24న సిపిఎస్ రద్దు కోరుతూ యుటియఫ్ మరియు ఎస్సిఆర్ మజ్దూర్ యూనియన్ల ఆధ్వర్యంలో భారీ 'క్యాండిల్ర్యాలీ' జరిగింది. ఈ క్యాండిల్ ర్యాలీకి వివిధ మండలాల నుండి యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయినులు పాల్గొనడమైనది. గుంతకల్లు పట్టణంలో భారీ ర్యాలీ జరిగింది. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహానికి, గుంతకల్లు ఎమ్మెల్యే జితేంద్రగౌడ్కి వినతి పత్రాలు ఇవ్వడమైనది.

ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి రమణయ్య మాట్లాడుతూ 653,654,655 ఉత్తర్వులు రద్దు, పిఎఫ్ఆర్డిఏ చట్టము నుంచి తక్షణమే బయటకు రావాలని, ఎన్ఎస్డిఎల్కు పంపు మొత్తాలను ఆపివేయాలని డిమాండ్ చేశారు.

ర్యాలీనుద్దేశించి గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి మోహన్బాబు, సిపిఎస్ నాయకుడు మారుతీప్రసాద్ మాట్లాడుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3,4,5 తేదీలలో పాదయాత్రలు చేస్తున్నామని, ఉపాధ్యాయరంగంలో పాదయాత్ర వినూత్న నిరసన అని పాదయాత్ర తర్వాత అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. క్యాండిల్ ర్యాలీకి జిల్లా కార్యదర్శి రామప్పచౌదరి, గుంతకల్లు అధ్యక్షులు రాజ్కుమార్, ప్రధానకార్యదర్శి ప్రతాప్, గుంతకల్లు రూరల్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చౌడప్ప, రవి, నాయకులు రామాంజనేయులు, శంకర్, మల్లికార్జున, గిరిబాబు మరియు ఎస్సిఆర్ఎంయు కార్యదర్శి విజయ్కుమార్ల ఆధ్వర్యంలో కాగడా, క్యాండిల్ ర్యాలీ జరిగింది.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండ టం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు.

**-సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

## ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

### కరువు భత్యం పట్టిక

**జిఓ ఎంఎస్ నం.14 ఆర్థిక; తేది.29.01.2019**

| వేతన స్కేళ్ళు | డిఏ 27.248% | నూతన డిఏ 25.676% | తేడా 1.572% | వేతన స్కేళ్ళు | డిఏ 27.248% | నూతన డిఏ 25.676% | తేడా 1.572% |
|---|---|---|---|---|---|---|---|
| 13000 | 3542 | 3338 | 204 | 41380 | 11275 | 10625 | 650 |
| 13390 | 3649 | 3438 | 210 | 42490 | 11578 | 10910 | 668 |
| 13780 | 3755 | 3538 | 217 | 43680 | 11902 | 11215 | 687 |
| 14170 | 3861 | 3638 | 223 | 44870 | 12226 | 11521 | 705 |
| 14600 | 3978 | 3749 | 230 | 46060 | 12550 | 11826 | 724 |
| 15030 | 4095 | 3859 | 236 | 47330 | 12896 | 12152 | 744 |
| 15460 | 4213 | 3970 | 243 | 48600 | 13243 | 12479 | 764 |
| 15930 | 4341 | 4090 | 250 | 49870 | 13589 | 12805 | 784 |
| 16400 | 4469 | 4211 | 258 | 51230 | 13959 | 13154 | 805 |
| 16870 | 4597 | 4332 | 265 | 52590 | 14330 | 13503 | 827 |
| 17380 | 4736 | 4462 | 273 | 53950 | 14700 | 13852 | 848 |
| 17890 | 4875 | 4593 | 281 | 55410 | 15098 | 14227 | 871 |
| 18400 | 5014 | 4724 | 289 | 56870 | 15496 | 14602 | 894 |
| 18950 | 5163 | 4866 | 298 | 58330 | 15894 | 14977 | 917 |
| 19500 | 5313 | 5007 | 307 | 59890 | 16319 | 15377 | 941 |
| 20050 | 5463 | 5148 | 315 | 61450 | 16744 | 15778 | 966 |
| 20640 | 5624 | 5300 | 324 | 63010 | 17169 | 16178 | 991 |
| 21230 | 5785 | 5451 | 334 | 64670 | 17621 | 16605 | 1017 |
| 21820 | 5946 | 5603 | 343 | 66330 | 18074 | 17031 | 1043 |
| 22460 | 6120 | 5767 | 353 | 67990 | 18526 | 17457 | 1069 |
| 23100 | 6294 | 5931 | 363 | 69750 | 19005 | 17909 | 1096 |
| 23740 | 6469 | 6095 | 373 | 71510 | 19485 | 18361 | 1124 |
| 24440 | 6659 | 6275 | 384 | 73270 | 19965 | 18813 | 1152 |
| 25140 | 6850 | 6455 | 395 | 75150 | 20477 | 19296 | 1181 |
| 25840 | 7041 | 6635 | 406 | 77030 | 20989 | 19778 | 1211 |
| 26600 | 7248 | 6830 | 418 | 78910 | 21501 | 20261 | 1240 |
| 27360 | 7455 | 7025 | 430 | 80930 | 22052 | 20780 | 1272 |
| 28120 | 7662 | 7220 | 442 | 82950 | 22602 | 21298 | 1304 |
| 28940 | 7886 | 7431 | 455 | 84970 | 23153 | 21817 | 1336 |
| 29760 | 8109 | 7641 | 468 | 87130 | 23741 | 22371 | 1370 |
| 30580 | 8332 | 7852 | 481 | 89290 | 24330 | 22926 | 1404 |
| 31460 | 8572 | 8078 | 495 | 91450 | 24918 | 23481 | 1438 |
| 32340 | 8812 | 8304 | 508 | 93780 | 25553 | 24079 | 1474 |
| 33220 | 9052 | 8530 | 522 | 96110 | 26188 | 24677 | 1511 |
| 34170 | 9311 | 8773 | 537 | 98440 | 26823 | 25275 | 1547 |
| 35120 | 9569 | 9017 | 552 | 100770 | 27458 | 25874 | 1584 |
| 36070 | 9828 | 9261 | 567 | 103290 | 28144 | 26521 | 1624 |
| 37100 | 10109 | 9526 | 583 | 105810 | 28831 | 27168 | 1663 |
| 38130 | 10390 | 9790 | 599 | 108330 | 29518 | 27815 | 1703 |
| 39160 | 10670 | 10055 | 616 | 110850 | 30204 | 28462 | 1743 |
| 40270 | 10973 | 10340 | 633 | | | | |

గమనిక : 01.01.2018 నుండి 31.03.2019 వరకు బకాయిలు పిఎఫ్‌కు జమ. నగదు చెల్లింపు 01.04.2019 నుండి

## ప్రభుత్వ ఉత్తర్వులు

1. ఎన్‌టిఆర్ వైద్య సేవలో ప్రసూతి సేవల చేర్పు
   **జిఓ ఆర్‌టి నం.663 హెల్త్ & మెడికల్; తేది.27.12.2018**
2. మున్సిపల్ టీచర్ల బదిలీలపై ఉత్తర్వులు
   **ఆర్‌సి నం.11021/31/2018/3396/2017/జె3 ఎంఏడి; తేది.10.01.2019**
3. 'బడికొస్తా' పథకంలో సైకిళ్ళు పంపిణీపై మార్గదర్శకాలు
   **ఆర్‌సి నం.ఇఎస్ఇ02-17030/3/2018 సిఎస్ఇ, తేది. 11.01.2019**
4. రీడర్ అలవెన్స్ పొందేవారి సహాయకులు పాఠశాల పని వేళలలోనే ఉండవలసిన అవసరం లేదు.
   **ఆర్‌సి నం.13/20/2018-ఇఎస్‌టి-3 సిఎస్ఇ; తేది.18. 01.2019**
5. మధ్యాహ్న భోజన పథకం రేట్ల పెంపుదల
   **జిఓ ఆర్‌టి నం.20 విద్య; తేది.18.01.2019**
6. సమైక్యాంధ్ర ఉద్యమంలో 33 రోజులు పాల్గొని సెలవు దినాల్లో పనిచేసిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవు
   **మెమో నం.3957/సర్వీసెస్-II/ఏ.1/2015 విద్య; తేది. 23.01.2019**
7. 01.01.2019 నుండి పిఎఫ్ వడ్డీ రేట్లు
   **జిఓ ఆర్‌టి నం.110 ఆర్థిక; తేది.24.01.2019**
8. ఉద్యోగులకు ఇళ్ళ స్థలాల కేటాయింపు ఉత్తర్వులు
   **జిఓ ఎంఎస్ నం. 43 రెవెన్యూ; తేది.24.01.2019**
9. అంతరజిల్లా బదిలీలపై ఉత్తర్వులు
   **జిఓ ఆర్‌టి నం.32 విద్య; తేది.24.01.2019**
10. జోన్ 1కు ఆర్‌జెడి పోస్టు మంజూరు
    **జిఓ ఎంఎస్ నం.9 విద్య; తేది.25.01.2019**
11. అంతరజిల్లా బదిలీలపై మార్గదర్శకాలు
    **ఆర్‌సి నం.686/Estt.III/2018 సిఎస్ఇ; తేది.27.01.2019**
12. కాంట్రాక్ట్ ఉద్యోగులకు పోస్టు వేతన స్కేలులోని కనిష్టం రెమ్యూనరేషన్‌గా వర్తింపు
    **జిఓ ఎంఎస్ నం.12 ఆర్థిక; తేది.28.01.2019**
13. 01.01.2018 నుండి ఉద్యోగులకు కరువుభత్యం పెంపుదల
    **జిఓ ఎంఎస్ నం.14 ఆర్థిక; తేది.29.01.2019**
14. పెన్షనర్లకు 01.01.2018 నుండి డిఆర్ పెంపుదల
    **జిఓ ఎంఎస్ నం.16 ఆర్థిక; తేది.30.01.2019**
15. అంతర్‌జిల్లా బదిలీలపై మార్గదర్శకాలు
    **ఆర్‌సి నం.686/Estt.III/2018 సిఎస్ఇ; తేది.30.01.2019**
16. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవు 180 రోజులు
    **జిఓ ఎంఎస్ నం.17 ఆర్థిక; తేది.31.01.2019**
17. హామీ పత్రాల టీచర్లకు ఆర్థిక లాభం
    **మెమో నం.350684...... విద్య; తేది.06.02.2019**
18. మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్స్ షెడ్యూల్
    **లె.ఆర్.ఓ.సి. నం.3276..... డిఎంఏ; తేది.07.02.2019**
19. మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులపై వివరణ ఉత్తర్వులు
    **మెమో నం.573468/డి1/2018-2 మున్సిపల్; తేది.05.02.2019**
20. మున్సిపల్ అప్‌గ్రేడెడ్ పండిట్, పిఇటి పోస్టులకు పదోన్నతుల షెడ్యూల్
    **లె. ఆర్‌ఓసి నం.3276.... డిఎంఏ; తేది.07.02.2019**